జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 08 డిసెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 274 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు ,సూర్యోదయం : 06:28 AM , సూర్యాస్తమయం : 05:53 PM.దిన ఆనందాది యోగము : ధ్వాంక్ష యోగము , ఫలితము:ధననష్టము కార్యహాని t

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## నేడు ఉభయ సభల్లో వందేమాతరంపై చర్చ

**పలు కీలక అంశాలపైనా చర్చించే చాన్స్**

పార్లమెంటు శీతాకాల సమావేశాల వేళ నేడు లోక్‌సభలో జాతీయ గేయం వందేమాతరంపై ప్రత్యేక చర్చ జరగనుంది. వందేమాతరం 150వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని ఈ చర్చను

మిగతా1 2లో..

## విమానాలు నడిపేందుకు చర్యలు

**ఇండియన్ ఎయిర్ లైన్స్ ప్రకటన దారికి వస్తున్న పరిస్థితులు**

దేశ వ్యాప్తంగా ఇండిగో విమానాల రద్దుతో పెనుదుమారం చెలరేగింది. గత నాలుగు, ఐదు రోజులుగా భారీగా విమానలు రద్దుఅయిన విషయం తెలిసిందే. దీంతో మనదేశంలోని వారు మాత్రమే కాకుండా.. ఇతర దేశాల టూరిస్టులు

మిగతా 2లో..

## సమ్మిట్ తర్వాత తెలంగాణలో
# కొత్త లెక్క

**దేశ గ్రోత్ ఇంజిన్‌గా తెలంగాణ**

- గొప్ప కలలు కనాలంటే ధైర్యం ఉండాలి
- సీఎం రేవంత్ రెడ్డి కీలక సందేశం



నేటి నుంచి రెండు రోజుల పాటు జరగనున్న ప్రతిష్ఠాత్మక 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు హైదరాబాద్ నగరం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. ఫ్యూచర్ సిటీ వేదికగా జరిగే ఈ సదస్సు కోసం దేశ, విదేశాల నుంచి ప్రతినిధులు తరలివస్తుండటంతో నగరం ఆధునిక హంగులను సంతరించుకుంది. ఈ కీలక తరుణంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఎక్స్' వేదికగా ప్రజలకు హృదయపూర్వక సందేశాన్ని అందించారు. తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని వివరిస్తూ, భవిష్యత్ కార్యాచరణపై స్పష్టతనిచ్చారు. "జాతి కోసం...

మిగతా 2లో..



# నేడు తెలంగాణ గ్లోబల్ సమ్మిట్

**గ్లోబల్ సమ్మిట్‌కు సర్వం సిద్ధం**

- ఫ్యూచర్ సిటీలో అద్భుతమైన ఏర్పాట్లు
- ప్రారంభించనున్న గవర్నర్ జిష్ణుదేవ్
- రెండు రోజులపాటు సాగనున్న సమ్మిట్
- 44కు పైగా దేశాల నుంచి ప్రతినిధులు రాక
- సదస్సును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సీఎం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ కొన్ని గంటల్లో ప్రారంభం కానుంది. రాష్ట్రంలోని అపార అవకాశాలను ప్రపంచానికి వివరించి, పెట్టుబడుల ఆకర్షణతో పాటు, యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా సర్కార్ సమిట్ నిర్వహిస్తోంది. 2 రోజుల పాటు జరిగే సదస్సులో 44కు పైగా దేశాల నుంచి 154 మంది అతిథులు రానున్న నేపథ్యంలో భారత్ ఫ్యూచర్ సిటీలో భారీ ఏర్పాట్లు చేసింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖ కంపెనీల నుంచి ప్రతినిధి బృందాలు సదస్సులో పాల్గొననున్నాయి. మధ్నాహ్నం ఒంటి గంటన్నరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ లాంఛనంగా గ్లోబల్ సమిట్‌ను ప్రారంభిస్తారు.

తెలంగాణలో ఉన్న అపారమైన పెట్టుబడి అవకాశాలను ప్రపంచానికి వివరించి, పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా రెండు రోజుల పాటు నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇందుకోసం ప్రభుత్వం భారత్ ఫ్యూచర్ సిటీలో అత్యంత అద్భుతమైన ఏర్పాట్లను పూర్తి చేసింది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు 44కు పైగా దేశాల నుంచి ఏకంగా 154 మంది అంతర్జాతీయ ప్రతినిధులు హాజరవుతున్నారు. విశ్వవ్యాప్తంగా పేరెన్నికగల కంపెనీల నుంచి యాజమాన్య ప్రతినిధుల బృందాలు ఈ సమ్మిట్‌లో పాల్గొంటుండగా, ఒక్క అమెరికా నుంచే 46 మంది వివిధ కంపెనీల ప్రతినిధులు తరలివస్తున్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈ సదస్సును ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం 1:30 గంటలకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ లాంఛనంగా ఈ సమ్మిట్‌ను ప్రారంభిస్తారు. సుమారు రెండు వేల మంది దేశ, విదేశీ అతిథులు

మిగతా 2లో..

## 25 మంది అగ్నికి ఆహుతి

- ఘటనకు నిర్లక్ష్యమే కారణం!
- కన్నీలు పెట్టిస్తున్న గోవా నైట్ క్లబ్ ఘటన
- అర్ధరాత్రి వరకు రెస్క్యూ ఆపరేషన్



గోవా నైట్ క్లబ్ లో భారీ అగ్ని ప్రమాదం ఘటన దేశంలో పెనువిషాదంగా మారింది. దీనిపై ప్రధాని మోదీ, రాష్ట్రపది ద్రౌపదిముర్ముతీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అంతేకాకుండా.. చనిపోయిన వారి కుటుంబాలకు కేంద్రం సాయం ప్రకటించింది. ఈ ఘటనలో మొత్తంగా 25 మంది అగ్నికి ఆహుతయ్యారు. శనివారం అర్ధరాత్రి ఈ సంఘటన చోటుచేసుకుంది.

మిగతా 12లో..

## హైదరాబాద్‌లో రోడ్డుకు ట్రంప్ పేరు..

- ఫ్యూచర్ సిటీ రోడ్డుకు రతన్ టాటా పేరు
- హైదరాబాద్ రహదారులకు ప్రముఖుల పేర్లు
- వినూత్న ప్రతిపాదనతో ముందుకు ప్రభుత్వం



తెలంగాణలో జరుగుతున్న గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా సీఎం ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్‌కు మరింత అంతర్జాతీయ గుర్తింపు తెచ్చేలా వినూత్న ప్రతిపాదనతో ముందుకొచ్చారు. ప్రపంచంలో ప్రముఖ వ్యక్తులు, అంతర్జాతీయ కంపెనీల పేర్లను హైదరాబాద్‌లోని ప్రధాన రహదారులకు పెట్టాలని రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఈ నిర్ణయాలలో భాగంగా, నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్ వద్ద రావిర్యాల నుంచి ప్రారంభమై, ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీని కలుపుతూ వెళ్లే 100 మీటర్ల గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు ప్రముఖ వ్యాపారవేత్త, పద్మభూషణ్ గ్రహీత రతన్ టాటా పేరు పెట్టాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇదివరకే రావిర్యాల ఇంటర్‌చేంజ్‌కు ఇప్పటికే "టాటా ఇంటర్‌చేంజ్" అని నామకరణం చేయడం తెలిసిందే. హైదరాబాద్‌కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడానికి

మిగతా 12లో..



## మెస్సీతో మ్యాచ్ ఏర్పాట్లపై
# మంత్రుల సమీక్ష

ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని జట్ల మధ్య జరగనున్న ఎగ్జిబిషన్ మ్యాచ్ ఏర్పాట్లపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి డి. శ్రీధర్ బాబు ఆదివారం సమీక్ష నిర్వహించారు. డిసెంబర్ 13న జరగనున్న ఈ మ్యాచ్ కోసం చేస్తున్న సన్నాహాలను తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తదితర ఉన్నతాధికారులు మంత్రులకు వివరించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, వేలాది మంది అభిమానులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, భద్రత, సౌకర్యం దృష్ట్యా అందరూ ముందుగానే వచ్చి తమ సీట్లలో కూర్చోవాలని సూచించారు. మెస్సీకి కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తామని, ఆయనతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర వీఐపీల రాకపోకల కోసం ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు భద్రతా ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షిస్తున్నారని అన్నారు.

మిగతా 12లో..

## రేపు 'విజయ్ దివస్'..

**రాష్ట్రవ్యాప్త సంబరాలకు కేటీఆర్ పిలుపు**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన వెలువడిన చారిత్రక దినమైన డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా 'విజయ్ దివస్' వేడుకలను ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ సాధన కోసం కేసీఆర్ చేసిన ఆమరణ నిరాహార దీక్ష ఫలించిన రోజును పండుగలా

మిగతా 12లో..

## రెండో విడతలలో 415 మంది సర్పంచ్ లు ఏకగ్రీవం

తెలంగాణలో కొనసాగుతున్న పంచాయతీ ఎన్నికల రెండో విడతలో ఏకగ్రీవాలు భారీగా నమోదయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 415 మంది సర్పంచ్ అభ్యర్థులు, 8,304 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) అధికారికంగా ప్రకటించింది. జిల్లాల వారీగా పరిశీలిస్తే, కామారెడ్డి జిల్లాలో అత్యధికంగా

మిగతా 2లో..

## రేవంత్ రెడ్డికి బండ కట్టి రంగనాయక సాగర్‌లో పడేస్తా

- నువ్వు మునుగుతావో.. తేలుతావో చూద్దాం
- నువ్వు మునిగితే కాళేశ్వరం ప్రాజెక్టు ఉన్నట్లు
- ఒకవేళ నువ్వు తేలితే కాళేశ్వరం కూలినట్టు
- సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు సంచలన సవాల్



కాళేశ్వరం ప్రాజెక్టుపై రేవంత్ రెడ్డి చేసిన విమర్శలను హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. సిద్దిపేటలో జరిగిన ఒక కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిపై అగ్గిమీద గుగ్గిలమయ్యారు. 'సీఎం రేవంత్ రెడ్డి "కాళేశ్వరం కూలిపోయింది... కేసీఆర్, హరీష్ రావులను బండకేసి కొట్టాలి" అంటూ చేసిన వ్యాఖ్యలపై హరీష్ రావు మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ బహిరంగ సవాల్ విసిరారు. "రేవంత్ రెడ్డి... మా సిద్దిపేటకు రా. రంగనాయక సాగర్‌లో బండ కట్టి నిన్ను ఎత్తేస్తా. నువ్వు మునుగుతావో.. తేలుతావో చూద్దాం. రంగనాయక సాగర్‌లో నీళ్లుండి నువ్వు మునిగితే కాళేశ్వరం ప్రాజెక్టు ఉన్నట్టు అనుకోవాలి.

మిగతా 12లో..

# సంపాదకీయం

## కుటీరపరిశ్రమగా గంజాయి రవాణా!

గంజాయి మాఫియా విజృంభిస్తోంది. తాజాగా నెల్లూరు జిల్లాలో గంజాయి మాఫియా గ్యాంగ్ ఘాతుకానికి కొట్టాచిట్టం పెంచలయ్య బలయ్యారు. ఇది ఆరంభం మాత్రమే. ఎందుకంటే ఇప్పటి వరకు గంజాయి మాఫియా పట్టుబడడం లేదా తప్పించుకోవడం మాత్రమే చూశాం. ఇక హత్యలకు సంకేతం అన్నట్లుగా పెంచలయ్య మర్డర్‌ను భావించాలి. పెంచలయ్యను చంపిన దుర్మార్గులను వారి వెనుకనున్న డాన్‌లపైన దృష్టి పెట్టాల్సి ఉంది. ఈ విషయంలో ఎపి ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి. ఎందుకంటే గంజాయి చాపకింద నీరులా ప్రవహిస్తోంది. కాసులు కురిపించడంతో పలువురు దీనికి ఆకర్శితులై కుటీరపరిశ్రమగా వాడుకుంటున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇది బాగా విస్తరించింది. అన్ని ప్రాంతాలలో విచ్చలవిడిగా గంజాయిని సరఫరా చేస్తున్నారు. దీనితో విద్యార్థులు యువత చెడుదారి పడుతున్నారు. డ్రగ్స్ మాఫియాల వెనక రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీల నాయకుల అండదండలు ఉన్నాయన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. వారిపై ఉక్కుపాదం మోపి, తక్షణం డ్రగ్స్, గంజాయి తదిర మాఫియాలను నిర్మూలించాల్సి ఉంది. ఎందుకంటే మద్యం, గంజాయి, డ్రగ్స్ మాఫియాలను అరికట్టకపోతే సమాజం దారి తప్పుతుంది. పాలకులు ఎంతసేపు పెన్షన్ల పంపిణీ, బియ్యం పంపిణీలపై దృష్టి పెట్టడం మానాలి. హెలికాప్టర్లు వేసుకుని ఊరేగడం మానాలి. హెలికాప్టర్, విమానాల్లో తిరగడానికి వందల కోట్లు తగలేస్తున్నారు. ఆ డబ్బులను మాఫియాలను అరికట్టేందుకు వినియోగించాలి. ప్రజా చైతన్య కార్యక్రమాలను చేపట్టాలి. విశాఖ,మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి విచ్చలవిడిగా సాగవుతోంది. అక్కడ నుంచి జిల్లాలోకి అక్రమంగా గంజాయి రవాణా అవుతోంది. ముఖ్యంగా ఒడిశా, అల్లూరి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల నుంచి ఎక్కువగా వస్తోంది. మారేడుమిల్లి, రంపచోడవరం మీదుగా జగ్గంపేటకు గంజాయి రావాణా సాగుతోంది. అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు గుట్టుచప్పుడు కాకుండా ఎగుమతి అవుతోంది. ఇటీవల తెలంగాణలో కూడా విచ్చల విడిగా గంజాయి ప ట్టుబడుతోంది. అయితే పట్టుబడుతున్న గంజాయి లేదా డ్రగ్స్ కొంత మాత్రమే. ఇప్పటికే అది గుట్టుచప్పుడు కాకుండా రవాణా అవుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వాలు తలచుకుని గట్టిగా చర్యలు తీసుకుంటే దీనిని అరికట్టవచ్చు. మొగ్గలోనే దీనిని తుంచివేయాలి. ఈగిల్ టీమ్‌లకు మరింత బలగాలను ఇచ్చి అదేపిగా తనిఖీలు చేపట్టాలి. ఎక్కడెక్కడ పండిస్తున్నారో గుర్తించి ధ్వంసం చేయాలి. అయితే పోలీసులు నిఘా పెట్టి అరెస్టులు చేస్తున్నా గంజాయి రవాణా మాత్రం ఆగట్లేదన్న ఆరోపణలే ఎక్కువగా ఉన్నాయి. ప్రధానంగా నగరాల్లో విద్యార్థులు, యువతను టార్గెట్ చేస్తున్నారు. అందుకే పట్టణ ప్రాంతాల్లో గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. యువత, విద్యార్థులనే గంజాయి మాఫియా టార్గెట్ చేసుకుంటోంది. ఒంటరిగా, జులాయిలా తిరిగే యువకులను రవాణాకు ఉపయోగించుకుంటోంది. గంజాయిని చిన్నచిన్న పొట్లాలు, లిక్విడ్, చాక్లెట్లుగా మార్చి యువతకు, విద్యార్థులకు అమ్ముతున్నారు. ఎక్కువగా ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలల యువతనే వీరు లక్ష్యంగా చేసుకుని అమ్మకాలు సాగిస్తున్నారు. ఇటీవల ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పలు సందర్భాల్లో ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు గంజాయి సేవిస్తూ పోలీసులకు చిక్కారు. కొన్నిచోట్ల రాజకీయ పలుకుబడితో కేసు నుంచి వారు తప్పించుకున్నారు. ఇలాంటి ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. గత జగన్ ప్రభుత్వ హయాంలో గంజాయి విక్రయాలు యథేచ్ఛగా సాగాయి. ప్రస్తుత ప్రభుత్వ హయాం లోనూ పరిస్థితిలో పెద్దగా మార్పు కానరావడంలేదు. మేము అధికారంలోకొస్తే గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపుతాం అని టిడిపి అధినేత చంద్రబాబు చెప్పుకొచ్చారు. అధికారంలోకొచ్చి ఏడాదిన్నర అయినా గంజాయికి అడ్డుకట్ట పడడంలేదు. గత ప్రభుత్వం లో మాదక ద్రవ్యాలు, గంజాయి రాష్ట్రమంతటా పాకాయి. వాటి మూలాలను గుర్తించి నివారించాలి. యువతను గంజాయి మత్తు నుంచి బయటకు తీసుకురావాలి. మాదకద్రవ్యరహిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించాలి. ఇప్పటికీ గంజాయి మాఫియా రెచ్చిపోతోందనే విమర్శలు ఉన్నాయి. ఇందుకు పాలకపక్షం లోని కొందరి అండదండలే కారణమని ప్రచారం జరుగుతోంది. తాజాగా నెల్లూరు ఘటన దీనికి పరాకాష్టగా చూడాలి. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్న పెంచలయ్యను దారుణంగా హత్య చేయడం దారుణంకాక మరోటి కాదు. ఈ ఘటనతో స్థానికుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ప్రధాన హంతకుడు జేమ్స్ ఇంటిని వారు దగ్ధం చేశారు. నెల్లూరు నగరంలోని అయ్యప్పగుడి ప్రాంతంలోని ఆర్‌డిటి కాలనీలో పెంచలయ్య ఉంటున్న వీధిలోనే జేమ్స్ కుటుంబం ఉంటోంది. జేమ్స్ అక్క అరవ కామాక్షి గంజాయి, మాదక ద్రవ్యాలు, దొంగతనాలకు యువకుల ను ప్రోత్సహిస్తోంది. ఈ నేపథ్యంలో పెంచలయ్య తన స్నేహితులతో కలిసి గంజాయి అమ్మకాలు, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. కామాక్షి తమ కాలనీకి రావద్దంటూ స్థానికులు నిర్ణయం చేశారు. దీంతో, కక్ష పెంచుకున్న జేమ్స్ మరికొందరితో కలిసి పెంచలయ్య ను హత్య చేశారని స్థానికులు చెబుతున్నారు. గంజాయిని అమ్మవద్దంటే చంపేస్తారా? అంటూ స్థానిక మహిళలు, యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల్లో చైతన్యం తీసుకుని వస్తే వారే దీనిపై పోరాడుతారు. వారే సమాచారం ఇస్తారు. ఇక తెలంగాణలోనూ ఇటీవల ఈగిల్ టీమ్ దాడులు పెంచింది. పెద్ద ఎత్తున దాడులు చేస్తూనే ఉంది. ఇటీవల ఢిల్లీలో కూడా దాడులు చేసింది. అయినా మత్తు మాఫియాదే పైచేయి అవుతోంది. దీనిని కఠినంగా అణచివేయాలి. అందకు చిత్తశుద్ధితో కృషి చేయాలి. రవాణా జరుగుతున్న తీరును గుర్తించి మాటువేయాలి. విశాఖ నుంచి గంజాయి సరఫరా అవుతోంది. భద్రాచలం ఏజెన్సీ నుంచి కూడా వస్తోంది. ఈ రెండు ప్రాంతాల్లో గజాయి తోటలను ధ్వంసం చేస్తూ పోవాలి. అప్పుడే కొంతలో కొంతయినా విజయం సాధించవచ్చు.




# నేడు తెలంగాణ గ్లోబల్ సమ్మిట్

మొదటిపేజీ తరువాయి..
ఈ ప్రారంభ వేడుకకు హాజరవుతున్నారు. ఈ సమ్మిట్‌లో వివిధ కీలక అంశాలపై నోబెల్ బహుమతి గ్రహీత అభిజిత్ బెనర్జీ, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి, ట్రంప్ మీడియా-టెక్నాలజీ గ్రూప్ సీఈఓ ఎరిక్ స్వైడర్, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సీఈఓ జెరెమీ జుర్గెన్స్, బయోకాన్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ కిరణ్ మజుందార్-షా వంటి ప్రముఖులు ప్రసంగించనున్నారు.మధ్యాహ్నం 2:30 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు. ఆయన తెలంగాణలో ప్రజాపాలన, పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వం అందించే సహకారం, విజన్ 2047 డాక్యుమెంట్ లక్ష్యాలు, భారత్ ఫ్యూచర్ సిటీ ప్రత్యేకతలను ఆహుతులకు వివరించనున్నారు. ఈ రెండు రోజుల్లో మొత్తం 27 అంశాలపై సెషన్లు జరుగుతాయి, ఇందుకు వీలుగా సెమినార్ హాళ్లను అధికారులు సిద్ధం చేశారు. సదస్సుకు వచ్చిన అంతర్జాతీయ, దేశీయ అతిథులు, పెట్టుబడిదారులకు తెలంగాణతో పాటు హైదరాబాద్ ప్రత్యేకతలు తెలిసేలా ప్రభుత్వం విస్తృత ప్రచార సామాగ్రిని సిద్ధం చేసింది. ఎయిర్‌పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీ వేదిక వరకు వివిధ రూపాల్లో ప్రదర్శనలు ఉంటాయి. అలాగే హైదరాబాద్ వ్యాప్తంగా అత్యాధునిక టెక్నాలజీతో ప్రత్యేకంగా ప్రచార ఏర్పాట్లు చేశారు. లైటింగ్ ప్రొజెక్షన్, 3%ఐ% ప్రొజెక్షన్ మ్యాపింగ్, ఎయిర్‌పోర్ట్ అప్రోచ్ రోడ్డులో ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా విభిన్న ప్రదర్శనలు ఉంటాయి. చర్చలు పూర్తయిన తర్వాత ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణి సంగీత కచేరి అతిథులను అలరించనుంది. అలాగే తెలంగాణ ప్రత్యేక నృత్య రూపాలైన కొమ్ము కోయ, బంజారా, కోలాటం, గుస్సాడీ, ఒగ్గు డొల్లు, పేరిణి నాట్యం, బోనాల ప్రదర్శనతో సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. మరోవైపు, దౌత్య బృందం నాగార్జున సాగర్ సమీపంలో ఉన్న ప్రపంచంలోనే అతిపెద్ద వారసత్వ బౌద్ధ థీమ్ పార్కు అయిన బుద్ధవనం పర్యటనకు వెళ్లేలా టూరిజం శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.సదస్సు జరిగే రెండు రోజులూ హాజరైన అందరికీ పసందైన హైదరాబాదీ బిర్యానీతో పాటు, తెలంగాణ ప్రసిద్ధ వంటకాలతో భోజనాలను అందించేందుకు వంటశాలలు సిద్ధమయ్యాయి. అంతేకాకుండా, అతిథులకు తెలంగాణ పర్యటన ఎప్పటికీ గుర్తుండిపోయేలా, ప్రభుత్వం తరపున గ్లోబల్ సమ్మిట్ డెలిగేట్‌లకు ప్రత్యేక సావనీర్లతో కూడిన బహుమతిని అందించనున్నారు. ఈ సావనీర్లలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లోగో, పోచంపల్లి ఇక్కత్ శాలువా, చేర్యాల కళాకృతులు, హైదరాబాదీ అత్తర్, మరియు ముత్యాలతో కూడిన నగలను పొందుపరుస్తారు. దీంతో పాటు, తెలంగాణకే ప్రత్యేకమైన వంటలైన ఇప్ప పువ్వు లడ్డు, సకినాలు, చెక్కలు, బాదం కీ జాలి, నువ్వుల ఉండలు, మక్క పేలాలతో కూడిన మరో ప్రత్యేక బాస్కెట్‌ను కూడా అతిథులకు మంచి ఆతిథ్యాన్ని

# సమ్మిట్ తర్వాత తెలంగాణలో కొత్త లెక్క

మొదటిపేజీ తరువాయి..
జనహితం కోసం... గొప్ప కలలు కనాలంటే ధైర్యం ఉండాలి... గొప్ప కార్యాలు చేయాలంటే మహా సంకల్పం కావాలి" అంటూ తన సందేశాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి, గత రెండేళ్లుగా అహర్నిశలు శ్రమించి తెలంగాణను ప్రగతి శిఖరాలపై నిలబెట్టేందుకు తపించానని పేర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో శిథిలమైన వ్యవస్థలను సరిదిద్ది, నిరుద్యోగ యువతకు కొలువుల జాతరతో కొత్త భరోసా కల్పించామని తెలిపారు. రుణభారంతో కుంగిపోయిన రైతులకు అండగా నిలిచి దేశానికే ఆదర్శంగా నిలిచామని గుర్తుచేశారు. ఆడబిడ్డల ఆకాంక్షలకు ఆర్థికంగా చేయూతనివ్వడంతో పాటు, కేవలం కొద్దిమందికే పరిమితమైన వ్యాపార రంగాన్ని బలోపేతం చేశామని వివరించారు. సామాజిక న్యాయం తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేస్తూ, బలహీన వర్గాల వందేళ్ల ఆకాంక్ష అయిన కులగణన చేపట్టామని, మాదిగ సోదరుల దశాబ్దాల ఉద్యమానికి ఎస్సీ వర్గీకరణ ద్వారా న్యాయం చేశామని తెలిపారు. విద్యను బతుకుదెరువుకు బ్రహ్మాస్త్రంగా భావించి, 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల' నిర్మాణానికి పునాదులు వేశామని, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీలకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వం అనే మూల సిద్ధాంతాలతో ముందుకు సాగుతూ, ప్రజాకవి అందెశ్రీ రచించిన 'జయ జయహే తెలంగాణ' గీతానికి రాష్ట్ర అధికారిక గీతంగా గుర్తింపునిచ్చామని చెప్పారు. ఈ రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రస్తావిస్తూ, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నధాన్యాలకు రూ.500 బోనస్, కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చే పథకాలు తమ పాలనకు నిదర్శనాలని అన్నారు. కేవలం నేటి అవసరాలు తీర్చడమే కాకుండా, 2047 నాటికి స్వతంత్ర భారతావని వందేళ్ల


మైలురాయికి చేరేనాటికి తెలంగాణ ఎలా ఉండాలనే దానిపై లోతైన అధ్యయనంతో ఒక మార్గదర్శక పత్రాన్ని సిద్ధం చేశామని వెల్లడించారు.

## నేడు ఉభయ సభల్లో వందేమాతరంపై చర్చ

మొదటిపేజీ తరువాయి..
మధ్యాహ్నం 12 గంటలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించనున్నారు. ఈ అంశంపై సభను ఉద్దేశించి ఆయన సుదీర్ఘ ప్రసంగం చేయనున్నారు. ఈ ప్రత్యేక చర్చను ముగించే ప్రసంగాన్ని రక్షణమంత్రి రాజ్‌నాథ్



సింగ్ చేస్తారు. వందేమాతరంపై లోక్‌సభలో చర్చ కోసం మొత్తం 10 గంటల సమయాన్ని కేటాయించారు. ఇందులో 3 గంటల సమయాన్ని అధికార ఎన్‌డీఏ కూటమికి కేటాయించడం గమనార్హం. లోక్‌సభలో ప్రత్యేక చర్చ సందర్భంగా వందేమాతరంతో ముడిపడిన కీలకమైన చారిత్రక విశేషాలు ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది. వందేమాతరంపై లోక్‌సభలో జరిగే ప్రత్యేక చర్చలో కాంగ్రెస్ తరఫున 8 మంది ఎంపీలు ప్రసంగించనున్నారు. ఈ జాబితాలో గౌరవ్ గొగోయ్ (విపక్ష ఉపనేత), ప్రియాంకాగాంధీ, దీపేందర్ హుడా, బిమల్ అకోయిజం, ప్రణితి షిండే, ప్రశాంత్ పదోల్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, జ్యోత్స్న మహంత్ ఉన్నారు. వందేమాతరంపై మంగళవారం రోజు (డిసెంబరు 9న) రాజ్యసభలోనూ ప్రత్యేక చర్చ జరగనుంది. ఈ చర్చను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. ఆయన తర్వాత కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి, రాజ్యసభ అధికార పక్షం నేత జేపీ నడ్డా ప్రసంగిస్తారు. డిసెంబరు 1న మొదలైన పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబరు 19 వరకు కొనసాగుతాయి. వందేమాతరం 150 వసంతాలను పూర్తి చేసుకున్న సందర్భంగా, ఆ జాతీయ గేయం స్మారకోత్సవాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ నవంబరు 7న ఢిల్లీలో ప్రారంభించారు. బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించిన వందేమాతర గేయం తొలిసారిగా 1875 సంవత్సరం నవంబరు 7న 'బంగ దర్శన్' అనే సాహిత్య పత్రికలో ప్రచురితమైంది. అనంతరం ఆ గేయాన్ని తన నవల 'ఆనంద్ మఠ్'లో బంకిమ్ చంద్ర ఛటర్జీ చేర్చారు. ఈ నవల 1882లో ప్రచురితమైంది. వందేమాతరం గేయాన్ని సంగీతపరంగా స్వరపర్చిన వ్యక్తి జాదూనాథ్ భట్టాచార్య. 1896లో కోల్‌కతాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశం వేదికగా తొలిసారిగా వందేమాతర గేయాన్ని రవీంద్రనాథ్ ఠాగూర్ ఆలపించారు. దీంతో ఆ గేయానికి ప్రజల్లో క్రేజ్ పెరిగింది. తదుపరిగా భారత స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం కీలక భాగంగా మారింది. దేశ ప్రజల్లో దేశభక్తిని రగిల్చే మహత్తర అస్త్రంగా అవతరించింది.మంగళ, బుధవారాల్లో లోక్‌సభలో పలు కీలక అంశాలపై చర్చ జరగనుంది. ఈ జాబితాలో ఎన్నికల సంస్కరణలు, ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ వంటి టాపిక్స్ ఉన్నాయి. ఎన్నికల సంస్కరణలపై బుధ, గురువారాల్లో రాజ్యసభలో చర్చ జరగనుంది. బిహార్‌లో సర్వత్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు నిర్వహించిన ఎస్ఐఆర్‌పై విపక్ష ఇండియా కూటమిలోని పార్టీలు ప్రధానంగా మాట్లాడే అవకాశాలు ఉన్నాయి. ఆ ప్రక్రియలో తాము గుర్తించిన లోపాలను లోక్‌సభలో ప్రస్తావించే ఛాన్స్ ఉంది."బిల్లులు, తీర్మానాలపై పార్లమెంటులో ఓటింగ్ జరిగే సమయంలో స్వేచ్ఛగా, ఇష్టానుసారంగా ఓట్లు వేసుకునే అవకాశం ఎంపీలకు ఉండాలి. కాంగ్రెస్ పార్టీ ఇదే కోరుకుంటోంది. ఈ పార్లమెంటు సమావేశాల్లో నేను ప్రతిపాదించిన ప్రైవేట్ మెంబర్ బిల్లులో ఇదే అంశం ఉంది. ప్రస్తుతం పార్టీలు ఎంపీలకు విప్ జారీ చేసి, తమకే ఓట్లు వేయించుకుంటున్నాయి. ఒకవేళ ఎవరైనా ఎంపీ మరోపార్టీకి ఓటు వేస్తే పార్టీ ఫిరాయింపునకు పాల్పడినట్లు పరిగణిస్తున్నారు. ఇలా జరగకుండా, ఎంపీలపై చర్యలు తీసుకోకుండా పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలో సవరణలు చేయాలి" అని కాంగ్రెస్ లోక్‌సభ ఎంపీ మనీశ్ తివారీ పేర్కొన్నారు.

## రెండో విడతలలో 415 మంది సర్పంచ్ లు ఏకగ్రీవం

మొదటిపేజీ తరువాయి..



44 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం కాగా, నల్గొండ, నిజామాబాద్ జిల్లాల్లో చెరో 38 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. రెండో విడతలో భాగంగా 4,332 గ్రామ పంచాయతీలకు, 38,322 వార్డులకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే, ఐదు గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ పదవికి, 107 వార్డుల్లో సభ్యుల పదవులకు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసే సమయానికి సర్పంచ్ బరి నుంచి 7,584 మంది, వార్డు సభ్యుల బరి నుంచి 10,427 మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఇప్పటి వరకు జరిగిన రెండు విడతలను కలిపి చూస్తే, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 810 మంది సర్పంచ్‌లు, 17,635 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల సంఘం ప్రకటనలో స్పష్టం చేసింది. మిగిలిన స్థానాలకు త్వరలోనే పోలింగ్ జరగనుంది.

## విమానాలు నడిపేందుకు చర్యలు

మొదటిపేజీ తరువాయి..
కూడా తీవ్ర ఇబ్బందుల్ని ఎదుర్కొన్నారు. మొత్తంగా ఇండిగో ఎయిర్ లైన్స్ ప్రస్తుతం దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించింది. అదే విధంగా తమ కార్యకలాపాలను సాధారణ స్థాయికి తీసుకొని వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని ఒక ప్రకటనలో ప్రకటించింది.శనివారం సుమారు 1,500 విమానాలు నడపగా, ఆదివారం ఆ సంఖ్యను 1,650కి పైగా పెంచినట్లు ఇండిగో అధికారికంగా వెల్లడించింది. కేవలం 30 శాతంగా ఉన్న విమానాల సమయపాలనను ఒక్కరోజులోనే 75 శాతానికి మెరుగుపరిచామని తెలిపింది. అదే విధంగా ఎక్కడ కూడా టెక్నికల్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పింది. అదే విధంగా ప్రయాణికుల చార్జీల



రిఫండ్ ను కూడా వేగంగా చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పింది. మరోవైపు.. రిఫండ్‌లు, బ్యాగేజీ సంబంధిత ప్రక్రియలు కూడా పూర్తి సామర్థ్యంతో సజావుగా సాగుతున్నాయని చెప్పింది. డిసెంబర్ 10 నాటికి ఇండిగో కార్యకలాపాలు మునుపటి స్థితికి చేరుకుంటాయని ఇండిగో సంస్థ ప్రకటించింది. గత కొన్ని రోజులుగా కలిగిన అసౌకర్యానికి మరోసారి క్షమాపణలు చెబుతూ.. ప్రయాణికుల సహనానికి, ఉద్యోగుల కృషికి కృతజ్ఞతలు తెలిపింది. పూర్తి సాధారణ స్థితికి వేగంగా చేరుకునేందుకు ఇండిగో సిబ్బంది నిరంతరం పనిచేస్తున్నారని తెలిపింది.

## ఓటుతో ఆశీర్వదించండి.. పోటీతో అభివృద్ధి చేస్తా




**మామల డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి) :** పొన్కల్ గ్రామంలో గల 7 వ వార్డు అభ్యర్థి " పసుపుల నరసయ్య" + గౌనుణ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఏడవ వార్డు మహాశయులను కోరారు. 7వ వార్డులో ప్రచారంలో భాగంగా ప్రజలతో మాట్లాడుతూ ఏడవ వార్డులో డ్రైనేజీ నిర్మాణం, త్రాగునీటి సమస్యలకు సత్వర పరిష్కారం, పచ్చదనం పరిశుభ్రతకు ఎల్లవేళల కృషి చేస్తానని, వీధి దీపాల ఏర్పాటు, కాలనీలో మౌలిక వసతులు కల్పించడం వంటి అభివృద్ధి పనులు చేపట్టడానికి ఏడవ వాడు మెంబర్ అభ్యర్థిగా ప్రచారం సాగుతోంది. ఏడవ వార్డు మెంబర్గా భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

## రైతాంగ పోరాటం నుండి ఎదిగివచ్చిన ఉపాధ్యాయ నాయకుడు





**నిర్మల్, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి) :** నిర్మల్‌లోని టీఎన్జీవో భవన్‌లో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆరెపల్లి విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో టీపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు రెడ్డిమల్ల ప్రకాశం మాట్లాడుతూ కామ్రేడ్ కె.నారాయణ ఎల్లప్పుడూ అలసట లేకుండా తాము ఎంచుకున్న రాజకీయాల కొరకు, ఉపాధ్యాయ సమస్యల కొరకు సమాజంలో అందరికీ సమాన అవకాశాలు అందాలని చివరి వరకు పనిచేశారు. పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల హక్కుల కొరకు పిఆర్టియు సంఘం స్థాపనలో క్రియాశీలక భూమికను పోషించిడమే కాకుండా ఆ సంఘానికి రాష్ట్ర కార్యదర్శిగా పని చేశారని, తదుపరి సమాజంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా సమాజ మార్పు కొరకు కృషి చేయాలనే ఆలోచనతో ఏపీటీఎఫ్ తెలంగాణ ప్రాంతానికి విస్తరింప జేయడంలో కూడా క్రియాశీలక పాత్ర పోషించారని తెలిపారు. ఉపాధ్యాయులను అభ్యుదయ భావాలు గల వారిగా నిబద్ధతతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించే వారుగా మార్చడంలో కె.నారాయణ ముందున్నారని, ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసి ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్ రూపకల్పనలో క్రియాశీలకంగా పనిచేశారని, విద్యా రంగంలో ఏర్పడిన అనేక సమస్యల పరిష్కారానికి ముందున్నారని అభిప్రాయపడ్డారు. విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ కు వ్యతిరేకంగా పోరాడిన వారిలో నారాయణ ఒకరని విద్యా పరిరక్షణ కమిటీ ఉపాధ్యక్షుడుగా పనిచేస్తూ అందరికీ సమానమైన నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో ముందు వరుసలో కృషి చేశారన్నారు. నారాయణ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఫెడరేషన్ కు సహాయం అందించేవారని, అడ్వకేట్ గా ఉపాధ్యాయుల సమస్యలను న్యాయస్థానంలో పరిష్కరించటంలో ఎంతో చేయూత ఇచ్చారని నారాయణ లేని లోటు ఫెడరేషన్ తో పాటు ఉపాధ్యాయ లోకానికి సమాజానికి తీరని నష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ నాయకులు ఆకుల సుదర్శన్ .బొడ్డు లక్ష్మణ్. పరమేశ్వర్.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నందిరామయ్య, జిల్లా కార్యదర్శి కే రాజన్న .న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి జే రాజు. పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కే.లక్ష్మి. ఎం.హరిత.బక్కన్న. రామ్ లక్ష్మణ్. ఎస్ గంగన్న. ఎస్ఎన్ రెడ్డి. రగోతంత్తమ్ రెడ్డి. రఘు. కిరణ్. తదితరులు పాల్గొన్నారు.

## మిత్రునిఅంత్యక్రియలకు ఆర్థిక సహాయంఅందజేత

- మిత్రుడు అనారోగ్యంతో అకాల మరణం
- పాడేమోసి మానవత్వాన్ని చాటుకున్న మిత్రులు
- 1997-98 పదవ తరగతి బ్యాచ్ 20వేల ఆర్థిక సహాయం



**బోథ్, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి) :** స్నేహాని కన్న మిన్న లోకాన లేదురా. రక్త సంబంధాలు బంధుత్వం కంటే స్నేహానికి మించినది ఏది లేదు అని అంటారు. స్నేహితుని కుటుంబం ఎప్పుడూ బాగుండాలని కోరుకునేది స్నేహితులే. ఈ క్రమంలోనే తమ స్నేహితుడు అనారోగ్యంతో అకాల మరణం చెందడంతో తమతో పదో తరగతి వరకు కలిసి చదువుకున్న మిత్రుని కుటుంబానికి ఆర్థిక దన్నుగా నిలిచారు. ఒకసారి వివరాలులోకి వెళ్తే బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామానికి చెందిన భుక శేఖర్ ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించారు. 1997- 98 పదవ తరగతి విద్యార్థులు తమతో పాటుగా కలిసి చదువుకున్న మిత్రుడు అకాల మరణం చెందడంతో కలత చెందారు. దీంతో తమ మిత్రుని కుటుంబ పరిస్థితి తెలుసుకొని, మిత్రుని అంత్యక్రియలకు 20వేల ఆర్థిక సహాయం చేసి తమ పెద్దమనుషును చాటుకున్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని సోఫినగరంలో ఆయన అంతక్రియలలో మిత్రులు పాల్గొని పాడేమోసి మిత్రునిపై తమ ప్రేమను చాటుకున్నారు. భవిష్యత్తులో తమ మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం చేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని ఆ కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 97-98 సంవత్సరం పదవ తరగతి విద్యార్థుల మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

## జోరందుకున్న పంచాయతీ ప్రచారం

ఓటర్ల అంతరంగంపై అంతర్మథనం






**నిర్మల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 7, (ప్రజాజ్యోతి) :** గ్రామపంచాయతీ ఎన్ని కల ప్రచారం జోరందుకుంది జిల్లా లోని అన్ని గ్రామ పంచాయతీలలో బరిలో దిగిన అభ్యర్థులు అలుపెరగక ప్రచారం నిర్వహిస్తున్నారు. మొదటి విడత ఎన్నిక లకు ఇక మూడు రోజులే మిగలడంతో ఓటర్లను ప్రసన్నం చేసు కోవడానికి శ్రమిస్తున్నారు. ఎలాగైతే ఓటరు తమ ఖాతాలోకి వస్తా రని ఎత్తులు వేస్తున్నారు. ఓటర్ల అంతరం గాన్ని తెలుసు కోవడానికి తమ మద్దతు దారులతో అంతర్మథనం చేస్తు న్నారు. వ్యతిరేకతను సైతం అనుకూలంగా మార్చుకోవా లని తెలిసిన దారులన్నిం టిని అన్వేషిస్తున్నారు. కుల సంఘాలను సంప్రదించి వారికి కావాల్సిన తాయిలాలను సమర్పించడానికి సన్నద్ధమవుతున్నారు. ప్రధానంగా మహిళా ఓటర్ల, యువత మద్దతు కూడగట్టు కోవడానికి కృషి చేస్తున్నారు.ఆచి తూచి మాట్లాడుతూ ఏ ఒక్క ఓటును నిర్లక్ష్యం చేయకుండా జాగ్రతలు తీసుకుంటున్నారు. ఊరి బయట ఓట్లపై దృష్టి: ఆయా గ్రామాల నుండి ఉన్నత చదువులు ఉద్యోగరీత్య ఊరి బయట వున్న ఓటర్ల పై అభ్యర్థులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఎవరెవరు ఎక్కడ వున్నారు అని ఆరా తీస్తు వారి సమాచారం సేకరిస్తున్నారు .హైదరాబాద్ లో ఎక్కువగా స్థిరపడడంతో వారి వివరాలు సేకరించి ఒక రోజు అక్కడే అందరిని కలిగేలా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు.

## ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- ఎన్నికల రాష్ట్ర పరిశీలకురాలు
- అయేషా మస్రాత్ ఖానం







**ఖానాపూర్ డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి) :** ఈనెల 11న జరగనున్న గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలింగ్ బూతుల వద్ద ఏర్పాట్ల వెంటనే పూర్తి చేయాలని గ్రామపంచాయతీ ఎన్నికల రాష్ట్ర పరిశీలకులు ఐయేషా మస్రత్ ఖానం ఆదేశించారు. ఆదివారం నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయన్ని సందర్శించి పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ చేసిన తీరును ఆరా తీశారు పోస్టల్ బ్యాలెట్ తీరును పరిశీలించి పోలింగ్కు ఉపయోగపడే బాక్సులను పరిశీలించారు అనంతరం సుర్జాపూర్ లోని పోలింగ్ బూతులను పరిశీలించి బూతుల వద్ద విద్యుత్ సౌకర్యం తో పాటు ర్యాంపు సౌకర్యం ఉందా లేదాఅని అలాగె వికలాంగుల కోసం వీచర్లు ఏర్పాటు చేయాలని, పోలింగ్ సిబ్బందికి ఉపయోగపడే మరుగుదొడ్లు, త్రాగునీటి సౌకర్యం తదితర సౌకర్యాలపై ఎంపీడీవో రమాకాంతును అడిగి తెలుసుకున్నారు పోలింగ్ నిర్వహణకు సిబ్బందికి గాని వినియోగించుకునే ఓటర్లకు గాని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ రత్నాకర్ రావు ఎన్నికల రిటర్నింగ్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీరాంపూర్ కాలనీలో అయ్యప్ప స్వాముల నగర సంకీర్తన



### నేడు 8న జిల్లా స్థాయి అయ్యప్ప స్వాముల మహా సంగమం



**మంచిర్యాల, 7, డిసెంబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ కాలనీలో ప్రగతీ స్టేడియంలో ఈ నెల 8న సోమవారం జిల్లా స్థాయిలో జరగనున్న అయ్యప్ప స్వాముల మహా సంగమం, మండల మహా పడి పూజను పురస్కరించుకొని ఆదివారం శ్రీరాంపూర్ లో పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు నరగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ(ఏబీఏపీ) శ్రీరాంపూర్ శాఖ అధ్యక్షుడు బొడ్డు లక్ష్మణ్, గౌరవ సలహాదారు సాదు వీరబద్రస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ వంగ శివకుమార్, ఉపాధ్యక్షుడు చకిలం శ్రావణ్, ప్రధాన కార్యదర్శి బాస్కరి రాజేశం ఆద్వర్యంలో శ్రీరాంపూర్ కాలనీ భక్తాంజనేయాలయం నుండికాలనీ నుంచి అయ్యప్ప స్వాములు అయ్యప్ప, గణపతి, కుమారస్వామిల చిత్రపటాలతో కాలనీ పుర వీదుల్లో అయ్యప్పస్వామి నామస్మరణ కీర్తనలు, భక్తి గీతాలతో నగర సంకీర్తన చేశారు. ఈ సందర్భంగా గురుస్వామి బొడ్డు లక్ష్మణ్ మాట్లాడుతు, ఈ నెల 8న సోమవారం శ్రీరాంపూర కాలనీ కాలనీప్రగతీ స్టేడియంలో కేరళకు చెందిన సంజీవ సంభూద్రి గురుస్వామిచే జిల్లా స్థాయిలో అయ్యప్ప స్వాముల మహా సంగమం, మహా మండల పడిపూజా జరుగుతుందన్నారు. అలాగే పాప ప్రక్షాలనకు అయ్యప్ప స్వాములచే అగ్ని గుండాల్లో నడిపించడం (ప్రవేశం) జరుగుతుందని తెలిపారు . నగర సంకీర్తనలతో ప్రజల్లో ఆద్యాత్మికత భక్తి భావం పెంపొందించి సన్మార్గంలో నడిచేలా కృషి చేస్తున్నామన్నారు. లోక కళ్యాణార్ధం, శ్రీరాంపూర్ ఏరియా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, సింగరేణి మరింత అభివృద్ధి చెంది అందరికీ ఉపాది కల్పించాలని కోరుతు సామూహికంగా పడి పూజ నిర్వహించడం జరుగుతుందని వివరించారు. వాడ వాడల అయ్యప్ప స్వామి దీక్షా ప్రాముఖ్యతను వివరించుతున్నామన్నారు. పడి పూజకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు. ఈ పూజకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ శ్రీరాంపూర్ ఏరియా కార్యదర్శి పడాల లింగయ్య, ఉపాధ్యక్షులు అప్పయ్య, సుంకెనపెల్లి రాజేందర్, పొదిల్ల ప్రసాద్, కేతిరెడ్డి భరత్రెడ్డి, కార్యదర్శి ముల్లల్ల రవికృష్ణ, హరీష్, మెడవేణ చందర్, మహేష్ కిరణ్, గుగ్లోత్ రవి, సురేందర్, దాసరి నవీన్, కళ్యాణ్, తల శివ, కుమారస్వామి, ఆర్ మధు, వనమాల సత్యనారాయణ, రావి శ్రీనివాస్, దాసరి, సీహెచ్ సదానందం, వేణు, ఆన్కారి హరీష్, సందినేని సతీష్, జక్కెన రమేశ్, ఆడేటి అశోక్, మాటూరి వంశీ, పాములపర్తి సత్యనారాయణ, రంజిత్, ఎగ్గడి వినోద్కుమార్, స్వాత్మిక్, పాల్గొన్నారు.

## తపస్ మంచిర్యాల జిల్లా కమిటీ ఏకగ్రీవం




**మంచిర్యాల, 7, డిసెంబర్ (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం "తపస్ " రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం మంచిర్యాల తపస్ జిల్లా కార్యాలయం శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో ఆదివారం జరిగింది. ఇటీవల నూతనంగా ఎన్నికైన 15 మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కలసి ఎన్నికల అధికారి కటకం శ్రీనివాస్, పరిశీలకులుగా యశ్వంతుల వెంకటేశ్, వీరమల్ల వెంకటరమణ రావు ల సమక్షంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బగ్గని రవికుమార్ మరియు భారతీ అశోక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ఎన్నికల అనంతరం జిల్లా పూర్తిస్థాయి కమిటీ ఏర్పాటు జరుగుతుందని ఎన్నికల పరిశీలకులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బండి రమేశ్, రాష్ట్ర అకడమిక్ కో కన్వీనర్ విద్యాసాగర్, జిల్లా మాజీ అధ్యక్షులు సయింపు శ్రీనివాసరావు తపస్ జిల్లా నాయకులు చీర సమ్మయ్య, రమాదేవి, నీలేశ్ కుమార్ అయిందాల నాగేందర్, మోకెనపల్లి శ్రీనివాస్ మండల నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణికి అనుబంధ సంస్థలుగా సింగరేణి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్, సింగరేణి గ్లోబల్ లిమిటెడ్



- రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌లో పేర్ల రిజర్వు
- అనుబంధ కంపెనీలను లాభదాయకంగా నిర్వహించాలని సూచించిన కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ

**మంచిర్యాల, 7, డిసెంబర్ (ప్రజాజ్యోతి) :** సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా గ్రీన్ ఎనర్జీ మరియు క్రిటికల్ మినరల్స్ రంగంలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో రెండు కొత్త అనుబంధ సంస్థల ఏర్పాటుకు పేర్లను రిజర్వు చేయించింది. దేశ విదేశాల్లో చేపట్టనున్న సోలార్ విద్యుత్తు తదితర పునరుత్పాదక విద్యుత్తు ప్లాంట్ల నిర్వహణ కోసం సింగరేణి గ్రీన్ ఎనర్జీ కంపెనీ లిమిటెడ్ అనే పేరుతో ఒక అనుబంధ సంస్థ పేరును, అలాగే విదేశాలలో ఖనిజాల తవ్వకం ముఖ్యంగా కీలక ఖనిజాలు,రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ తదితర వ్యాపారాల నిర్వహణ కోసం సింగరేణి గ్లోబల్ లిమిటెడ్ అనే పేరుతో మరొక అనుబంధ సంస్థ రిజర్వు చేయించడం జరిగింది. గత నెలలో ఈ రెండు అనుబంధ కంపెనీల పేర్ల కోసం మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ కు అనుబంధంగా ఉన్న రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌లో దరఖాస్తు చేయగా ఇటీవల ఈ రెండు పేర్ల రిజర్వేషన్‌కు అనుమతిని మంజూరు చేస్తున్నట్లు సంబంధిత శాఖ అధికారులు ఒక లేఖ ద్వారా తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు దిశా నిర్దేశంలో సంస్థ ఛైర్మన్ ఎన్. బలరామ్ ప్రత్యేక చొరవ, కృషితో ఈ రెండు అనుబంధ కంపెనీలను ఏర్పాటు దిశగా పేర్లను రిజర్వు చేసుకునే ప్రక్రియ పూర్తయింది.కాగా ఈ రెండు కొత్త అనుబంధ సంస్థల ఏర్పాటుపై కేంద్ర బొగ్గు శాఖ కూడా సానుకూలంగా స్పందించింది. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అండర్ సెక్రెటరీ ప్రదీప్ రాజ్ నయన్ సింగరేణి సంస్థకు లేఖ రాశారు. సింగరేణి సంస్థ రెండు అనుబంధ సంస్థలను ఏర్పాటు చేసుకుంటున్న విషయాన్ని గుర్తిస్తున్నామని, ఆ సంస్థలు లాభదాయకంగా వ్యాపారాలు కొనసాగించాలని సూచిస్తున్నట్లు తెలిపారు. మొత్తం మీద చూస్తే గత 13 దశాబ్దాలుగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పేరుతో మాత్రమే నడుస్తున్న కంపెనీ ఇప్పుడు మరో రెండు అనుబంధ సంస్థలతో అంతర్జాతీయ స్థాయికి ఎదగడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని పలువురు భావిస్తున్నారు.

## వాంకిడి గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేసే నాయకుడిగా దుర్గం దుర్గాజీ



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 7 ప్రజాజ్యోతి :** వాంకిడి గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి దుర్గం దుర్గాజీ బరిలోకి దిగడంతో గ్రామ రాజకీయాలు మరింత కదిలాయి. ప్రజా సేవకుడిగా, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడానికి సిద్ధమని దుర్గాజీ ప్రకటించారు. "ప్రగతికి తొలి అడుగు – దుర్గం దుర్గజీకి మీ ఓటు!" అనే నినాదంతో ఆయన ప్రచారం సాగుతోంది. గ్రామ అభివృద్ధి, శుద్ధి నీటి సరఫరా, రహదారుల మెరుగుదల, పేదల సంక్షేమం వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటానని దుర్గాజీ స్పష్టం చశారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. యువత, మహిళలు, పెద్దలు భాగస్వామ్యమవుతున్న ప్రచారంతో దుర్గాజీ పోటీలో మరింత బలం సంతరించుకుంటున్నట్లు స్థానిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ, దుర్గం దుర్గాజీ ప్రచారం గ్రామంలో చర్చనీయాంశమైంది.

## బీసీల ప్రాణ త్యాగాలు, పోరాటాలు ప్రభుత్వాలకు కనబడడం లేదా?

- సాయి చారి మృతికి తీవ్ర సంతాపం - సాయి చారి మృతి వృధా కానివ్వం, గ్రామ గ్రామాన పోరాడి బీసీల హక్కులను సాధిస్తాం
- బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ ఒడ్డేపల్లి మనోహర్ - స్వర్ణకారుల సంఘము పట్టణ అధ్యక్షులు ముత్తూజు రమేష్






**మంచిర్యాల, 7, డిసెంబర్ (ప్రజాజ్యోతి) :** బీసీల హక్కుల కోసం, ప్రభుత్వలు హామీ ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, రాజకీయ పార్టీల మోసాలకు నిరస నగా పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న సాయి చారి మృతి పట్ల మంచిర్యాల జిల్లా బీసీ జేఏసీ, స్వర్ణకారుల సంఘం తీవ్ర సంతాపం ప్రకటించింది, మంచిర్యాల జిల్లా పట్టణంలో బీసీ జేఏసీ, స్వర్ణకా రుల సంఘము ఆధ్వ ర్యంలో సాయి చారి మృతికి సంతాపంగా కొవ్వొత్తుల ర్యాలీని జగదాంబ కాంప్లెక్స్ చౌరస్తా నుంచి అర్చన టెక్సటైల్స్ గుండా ఐబీ చౌరస్తా వరకు నిర్వహించి ఐబీ చౌరస్తాలో కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. ఈ సంద ర్భంగా బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ ఒడ్డేపల్లి మనోహర్, స్వర్ణకారుల సంఘం పట్టణ అధ్యక్షులు రమేష్‌లు మాట్లా డుతూ, బీసీల హక్కుల కోసం, బీసీలకు ఇచ్చిన హామీలు అమలు కోసం గత రెండు సంవత్స రాలుగా పోరాటాలు చేస్తున్న, వందలాది నిరసనలు, ధర్నాలు, రాస్తా రోకోలు,, రాష్ట్ర బందులు, అనేక సభలు నిర్వహిస్తూ బీసీలంతా తమ గోడును చెప్పుకుంటున్న ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు పట్టించుకోవడంలేదని, రాష్ట్రవ్యాప్తంగా ఎంత ఉద్యమం చేసిన చివరికి బీసీలకు నిరాశ మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు, బీసీల కోసం గతంలో ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా పోరాటం చేసిన చివరికి చేదు అనుభవమే ఎదురైందని అన్నారు, ఎంతో ఆవేదనకు గురైన సాయి చారి పెట్రోలు పోసుకొని తాగల బెట్టుకొని, శరీరమంతా ఆహుతి అయితుండగా మరణించాడని అతని మరణం వృధా కాకుండా బీసీల హక్కుల సాధన కోసం పోరాటం చేస్తామని ప్రకటించారు. తెలంగాణ ఉద్యమం కోసం ప్రాణాలర్పించింది పోరాటాలు చేసింది బీసీలేనని ఆనాడు శ్రీకాంతాచారి మరణం తెలంగాణ ఉద్యమాన్ని తట్టి లేపిందని నేటి సాయి చారి ఉద్యమం కూడా బీసీల పోరాటాన్ని రగిలిస్తుందన్నారు. గ్రామ గ్రామాన పోరాటాన్ని ముమ్మరం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా నాయకులు నీలి శ్రీనివాస్, నరెడ్ల శ్రీనివాస్, కొండిళ్ల శ్రీనివాస్ అడిచర్ల సాగర్, లింగన్న పేట విజయ్,స్వర్ణకారుల సంఘము జిల్లా అధ్యక్షులు మట్టెల రమేష్ అంబేద్కర్ సంఘం మహిళా నాయకురాలు మద్దెల భవాని ,మంచిర్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి బాణాల క్రాంతి గౌరవ అధ్యక్షుడు కొండరన్నయ్య, సింగరేణి బీసీ అసోసియేషన్ నాయకులు బద్రి భూచ్చయ్య, జైపూర్ బీసీ జేఏసీ వేముల మల్లేష్, శ్రీరాంపూర్ బీసీ జేఏసీ నాయకులు నాగరాజు, వేముల కిరణ్, మందమర్రి బీసీ జేఏసీ నాయకులు తడిగొప్పుల రవి రాజా, ఎండి కలీం, స్వర్ణ కారుల సంఘము నాయకులు రాచర్ల గడ్డం బ్రహ్మాచారి కోశాధికారి రెండోది రాజేష్ బొజ్జ తిరుపతి శోభన్, ప్రవీణ్, రమేష్ సుబ్రహ్మణ్యం.హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి రద్దు



గద్వాల డిసెంబర్ 07(ప్రజా జ్యోతి ప్రతినిధి):2వ,సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు-2025 దృష్ట్యా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని,ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి సహకరించాలని, కార్యాలయానికి వచ్చి అసౌకర్యానికి గురి కాకూడదని కోరారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయంం ఉద్యోగులు తప్పక వినియోగించుకోవాలి

**- డిసెంబర్ 8న ఎంపీడీవో కార్యాలయాల్లో ఓటు సదుపాయం**

మహబూబ్ నగర్ డిసెంబర్ 07 ( ప్రజా జ్యోతి బ్యూరో )

జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే సౌకర్యం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీలో ఓటరుగా ఉన్నప్పటికీ విధుల్లో ఉండటం వల్ల సాధారణ ఓటు వేయలేని ఉద్యోగులు తమ ఫారం%-%14 తీసుకొని నేరుగా తమ ఓటు హక్కు ఉన్న మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద ఓటు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.



ఈ సదుపాయం డిసెంబర్ 8వ తేదీ ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుంది. మొదటి దశ ఎన్నికలు జరుగు మండలాలు : గండీడు, మహమ్మదాబాద్, నవాబుపేట, రాజాపూర్, మహబూబ్ నగర్ కాగా ఇతర జిల్లాల్లో ఎన్నికల విధులు నిర్వహిస్తున్నప్పటికీ మహబూబ్ నగర్ జిల్లాలో ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే, మహబూబ్ నగర్ జిల్లా ఇతర మండలాల్లో విధులు నిర్వహిస్తూ తమ స్వంత మండలంలో ఓటరు అయిన ఉద్యోగులు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. జిల్లాలో నిష్పక్షపాతంగా, ప్రజాస్వామ్య విధానాలకు అనుగుణంగా ఎన్నికలు జరగాలనే లక్ష్యంతో ఈ సదుపాయం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

## పండుగ సాయన్న త్యాగాలకు ప్రజానివాళి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్మరణ

**- బీఆర్ఎస్ నేతలతో కలిసి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ శ్రద్ధాంజలి**

మహబూబ్ నగర్ డిసెంబర్ 07 ( ప్రజా జ్యోతి బ్యూరో )

పండుగ సాయన్న వర్ధంతి సందర్భంగా పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ వద్ద



మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సహా బీఆర్ఎస్ నాయకులు ఆయనకు నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు పోరాడిన వ్యక్తి పండుగ సాయన్న అని ఆయన స్మరించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలోనే పండుగ సాయన్నకు తగిన గౌరవం దక్కిందని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. 2014 ఎన్నికల ప్రచారంలో తొలిసారి వీరన్నపేటలోని సాయన్న సమాధిని సందర్శించానని, ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత ఆ స్థలాన్ని అభివృద్ధి చేయడంలో విస్తృత చర్యలు తీసుకున్నామని గుర్తుచేశారు. సాయన్న వారసులను గుర్తించి డబుల్ బెడ్రూం ఇండ్లను కేటాయించడం తమ ప్రభుత్వ సామాజిక న్యాయ భావజాలానికి నిదర్శనమని అన్నారు. భవిష్యత్ తరాలకు పండుగ సాయన్న యొక్క త్యాగం, ఉద్యమ చరిత్ర చేరాలని మహబూబ్‌నగర్ పట్టణంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశామని వివరించారు. భూస్వాములు, రజాకార్ల దౌర్జన్యానికి ఎదురు నిలబడి పేదల పక్షాన నిలిచిన ధైర్యవంతుడు పండుగ సాయన్న అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, బెక్కం జనార్దన్, పట్టణ అధ్యక్షులు శివరాజ్, అనంత రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్, అహ్మదుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## బాపన్ పల్లి ఉపసర్పంచ్‌గా ఊరబాయి అంజప్ప ఏకగ్రీవ ఎన్నిక

దామరగిద్ద డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి):



దామరగిద్ద మండల పరిధిలోని బాపన్ పల్లి గ్రామానికి చెందిన ఊరబాయి అంజప్ప అతి తక్కువ సమయంలోనే గ్రామ ప్రజలలో మంచి గుర్తింపును సంపాదించుకున్నారు. స్థానిక పంచాయతీ ఎన్నికలలో ఆయన ఏకగ్రీవంగా ఉపసర్పంచ్‌గా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన ఆయనకు మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి ఆశీస్సులు మద్దతు లభించాయి. ప్రజల విశ్వాసాన్ని పొందిన అంజప్ప విజయం గ్రామంలో ఉత్సాహాన్ని నింపిందని స్థానికులు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రాధాన్యంగా చేపడతానని ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఊరబాయి అంజప్ప తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు యువకులు ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్నికల సిద్ధతతో పాటు సేవా రంగంపై దృష్టి : అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పర్యటన

### గురుకులం, ధాన్య కొనుగోలు కేంద్రం, బాలసదనం, ఓటర్ స్లిప్ పంపిణీపై సమగ్ర సమీక్ష

మహబూబ్ నగర్ డిసెంబర్ 07 ( ప్రజా జ్యోతి బ్యూరో )

జడ్చర్ల మండలంలోని కొడగల్ గ్రామంలో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పలు అధికారిక కార్యక్రమాల్లో భాగంగా పర్యటన నిర్వహించారు.

విద్యా, వ్యవసాయ, సంక్షేమ మరియు ఎన్నికల నిర్వహణ రంగాల్లో పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. మొదటగా గిరిజన గురుకుల పాఠశాలను సందర్శించిన ఆయన, వంటగది, గిడ్డంగి, భోజనశాల, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థినీలతో మాట్లాడి, పదవ తరగతి చదువుతున్న వారికి సమయపాలన పాటించడం, ప్రతి విషయంలో మంచి మార్కులు సాధించాలని సూచించారు. వారికి తోడుగా అల్పాహారం చేయడం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపింది. తరువాత కొడగల్ వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆయన, రైతుల నుంచి సేకరించిన ధాన్యం తూకం, తేమశాతం రికార్డుల నిర్వహణను పరిశీలించారు. రైతులకు ఆలస్యం కాకుండా ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేందుకు అవసరమైన వాహనాలు సిద్ధంగా ఉండాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అదనంగా మహబూబ్ నగర్ పట్టణంలోని మెట్టుగడ్డలో గల బాలసదనం మరియు శిశు గృహాన్ని సందర్శించి,



అక్కడి పిల్లల ఆరోగ్యం, వసతి, భోజనం మరియు సంరక్షణపై సమాచారం సేకరించారు. శిశు గృహంలో ఉండే చిన్నారులను చూసుకుంటున్న సిబ్బందితో మాట్లాడి అందించే సేవల నాణ్యతపై సూచనలు చేశారు. గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికలు జరుగుతున్న ఐదు మండలాల్లో ఓటర్ స్లిప్ పంపిణీపై కూడా పరిశీలన చేశారు. ధర్మాపూర్ గ్రామంలో బూత్ లెవెల్ ఆఫీసర్ ద్వారా సాగుతున్న పంపిణీ విధానాన్ని తనిఖీ చేశారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా తహసిల్దార్లు, బి.ఎల్.ఓలు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పర్యటన మొత్తం ప్రజా సంక్షేమం, ఎన్నికల బాధ్యతలపై ప్రభుత్వం తీసుకున్న కట్టుదిట్టమైన చర్యలకు ప్రతిరూపంగా నిలిచింది.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ చేతిలోనే : డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్

### పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ప్రజలు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి

మహబూబ్ నగర్ డిసెంబర్ 07 ( ప్రజా జ్యోతి బ్యూరో )

గ్రామాల సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యమని




డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండేళ్లలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలలో ప్రభుత్వం కీలక అడుగులు వేసిందని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, అనేక పథకాలు అమలు చేస్తున్నామని సూచించారు. బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ల తీర్మానాన్ని అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపినా అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, పార్టీ స్థాయిలో జనరల్ సీట్లలో రిజర్వేషన్లను అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో మంచి నమ్మకం, ఆదరణ ఉందని పేర్కొన్నారు. రానున్న ఎలక్షన్లలో పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ప్రతి గ్రామాన్ని మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్దటం ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మూడు ఏళ్లలో ప్రజల అభ్యున్నతికి మరిన్ని పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. బూత్, గ్రామ, మండల, పట్టణ స్థాయిలో పార్టీ కమిటీలను బలపరిచే దిశగా చర్యలు జరుగుతున్నాయని చెప్పారు. సర్పంచ్ ఎన్నికల్లో వేలం పాట జరుగుతుందన్న వార్తలు కేవలం ఊహాజనితమని, ప్రజాస్వామ్యపద్ధతిలోనే ఎన్నికలు జరుగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రతినిధి జహీర్ అఖ్తర్, చంద్రకుమార్ గౌడ్, సీజే బెనహర్, వసంత, లింగం నాయక్, బెక్కరి మధుసూదన్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, ఫయాజ్, అజ్మత్ అలీ, ఆవేజ్, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మద్దతు దారుల ఏకగ్రీవం

**-అయిజ మండలంలో గుడిదొడ్డి,రాజాపురం, కుర్వపల్లి,జడదొడ్డి ,కిష్ట పురం,గ్రామాల్లో సర్పంచులు టిటి దొడ్డి ఉప సర్పంచి ఏకగ్రీవ ఎన్నిక**

**-శాలువాతో సత్కరించి అభినందించిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్**

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 07:

గద్వాల జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలుగా జరుగునై ఉండగా మొదటి విడత ఈనెల 11 వ తారీకు రెండవ విడత 14 వ తారీకు మూడవ విడత 17వ తారీకున ఉండగా ఈ ఎన్నికల సందర్భంగా గ్రామాలలో ప్రజలు గ్రామాన్ని అభివృద్ధి చేసే నాయకుడిని గ్రామమంత ఏకమై ఒక వ్యక్తిని ఎన్నుకొని ఏకగ్రీవం చేయడం జరిగింది.మాకు గ్రామాన్ని అభివృద్ధి ఏ





నాయకుడైతే చేస్తాడో ముందుగానే గ్రామాలలో సర్పంచ్లకు గ్రామమంతా ఒకటై ఒక మంచి వ్యక్తిని ఎన్నుకొని గ్రామాలలో ఏకగ్రీవం చేయడం జరిగింది. ఐజ మండలంలో గ్రామ సర్పంచులుగా ఏకగ్రీవమైన గ్రామాలు గుడి దొడ్డి,జాడదొడ్డి, రాజాపురం,వెంకటాపురం, కిష్టాపురం,కురువపల్లి, టీటీ దొడ్డి ఉపసర్పంచ్ గా,ఏకగ్రీవం కావడంతో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ. సంపత్ కుమార్ పూలమాలతో సత్కరించడం జరిగింది. అనంతరం సంపత్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గత రెండు సంవత్సరంలో చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అయినటువంటి ఇందిరమ్మ ఇండ్లు ఉచిత కరెంటు,గ్యాస్,సబ్సిడీ, రైతు బీమా,రైతు భరోసా ఉచిత బస్సు రేషన్ కార్డులు లాంటి మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు



ప్రజలకు అందుతున్నాయి అని తెలిపారు.అలంపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి కోసం వేణు సోంపురం చిన్న తాండ్రపాడు వరకు బిటి రోడ్డు నిర్మాణం కొరకు ప్రత్యేక జీవో తీసుకొచ్చామని దానితోపాటు ఉండవల్లి మండలం కంచిపాడు గ్రామంలో ఒక ప్రభుత్వ పాఠశాలకు కోటి రూపాయలు మంజూరు చేయించడం తన స్వగ్రామమైన చిన్నతండ్రపాడు గ్రామంలో ఉన్న పాఠశాలకి కోటి రూపాయలు మంజూరు చేయించడం అంతేకాకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలు నియోజకవర్గంలో ఇంకా అనేక చోట్ల బీటీ రోడ్లు సిసి రోడ్లు అంగన్వాడీ బిల్డింగులు గ్రామపంచాయతీ భవనాలు లాంటి వివిధ రకాల అభివృద్ధి పనులు జరుగుతూ ఉన్నాయని దురదృష్టవశాత్తు నేను ఓడిపోయినప్పటికీ నా అలంపూర్ ప్రజలను ఏనాడు ఓడిపోనివ్వనని సంపత్ కుమార్ మాట్లాడారు.గ్రామాలకు అభివృద్ధిని దూరం చేసుకోకూడదని చెప్పారు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపిన అభ్యర్థులు గెలుపొందితే ఆ గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి మరిన్ని నిధులు తీసుకొస్తానని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం తాను కృషి చేసి విద్య వ్యవస్థను అట్టడుగు స్థాయి వాళ్లకు కూడా అందాలని ఆనాడు డిగ్రీ కళాశాలను ఏడు రెసిడెన్షియల్ స్కూళ్లను బీసీ హాస్టల్ ని తీసుకురావడం జరిగిందని విద్యావ్యవస్థను పటిష్టం చేయడానికి చదువుకున్నవాడిగా నేను చాలా కృషి చేశానని ఇంకా చేస్తాను అని సంపత్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప ఐజా మండల అధ్యక్షుడు కురువ జయన్న,మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి,కాంగ్రెస్ పార్టీ నాయకుడు సంకపురం రాముడు,మద్దిలేటి, దేవేంద్ర ,తదితరులు ఉన్నారు.

## రంగాపూర్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా ఎం సుజాత బాల్య

**ఒక్క మారు సర్పంచ్ గా అవకాశం కల్పించండి**

**రంగాపూర్ సర్పంచ్ అభ్యర్థి ఎం సుజాత పాల్య నాయక్**

నాగర్ కర్నూల్ డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

రంగాపూర్ గ్రామ సర్పంచ్ గా ఒక్క మారు ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే, గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని సర్పంచ్ అభ్యర్థి ఏం సుజాత బాలయ్య నాయక్ పేర్కొన్నారు ఈ సందర్భంగా అభ్యర్థి ఎం సుజాత బాలయ్య నాయక్



మాట్లాడుతూ రంగాపూర్ గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఆమె వివరించారు. గ్రామంలో పారిశుద్ధ్యపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రంగాపూర్ గ్రామ ప్రజలు ఆశీర్వదించే గెలిపిస్తే ప్రభుత్వ పరంగా అందే సంక్షేమ ఫలాలను అర్హులైన పేద ప్రజలకు అందించే విధంగా తమ ప్రయత్నాలు కొనసాగిస్తామన్నారు. అదేవిధంగా అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ సహాయ సహకారాలతో రంగాపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని సర్పంచ్ అభ్యర్థి ఎం సుజాత బాల్య నాయక్ స్పష్టం చేశారు. అభ్యర్థి వెంట తండావాసులు నాయకులు తదితరులు ఉన్నారు,

## ఓటర్ల కోసం మొదలైన రాజకీయ వేట

దామరగిద్ద డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి):

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండటంతో ఆదివారం దామరగిద్ద మండల వ్యాప్తంగా రాజకీయ సందడి ఒక్కసారిగా పెరిగింది. ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు వివిధ పార్టీల అభ్యర్థులు నాయకులు వ్యూహాత్మకంగా ముందడుగు వేస్తున్నారు. ఇంటింటా ప్రచారం సమావేశాలు విందులు హామీలతో పోలింగ్‌బూత్‌ల చుట్టూ రాజకీయ వేట మొదలైంది. గ్రామాలన్నింటిలోనూ అభ్యర్థుల మధ్య పోటీ తారస్థాయికి చేరింది. మిత్రబృందాలు యువజన నేతల సహాయంతో సోషల్ మీడియా ప్రచారం వీడియో సందేశాలు విస్తృతంగా




సాగుతున్నాయి. ప్రతి ఓటు కీలకం కానున్న నేపథ్యంలో ఓటర్లను ఆకట్టుకునేలా కొత్త కొత్త పద్ధతులు అనుసరిస్తున్నారు. కొన్ని చోట్ల కుటుంబాలు కూడళ్ల వద్ద తీవ్ర చర్చలు సాగుతుండగా మరికొన్ని గ్రామాల్లో అభివృద్ధి పనుల హామీలతో ప్రజలను మెప్పించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. రాజకీయ హామీల వర్షం కురుస్తున్న ఈ సమయంలో గ్రామాభివృద్ధికి నిజంగా ఉపయోగపడే నిర్ణయం తీసుకోవాలని అవగాహన కలిగిన ఓటర్లు భావిస్తున్నారు. మరొకవైపు ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో ఎన్నికల అధికారులు కూడా అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఎక్కడైనా నియమావళి ఉల్లంఘన జరిగితే తక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. మొత్తంగా మండలంలో ఎన్నికల వేడి రోజు రోజుకి పెరుగుతుండగా ఓటర్ల తీర్పు కోసం రాజకీయ వేట కొనసాగుతోంది.

# కత్తెర గుర్తుకు మద్దతే గ్రామ అభివృద్ధికి బాట: మంగమ్మ

– ఇంటింటికి స్వతంత్ర అభ్యర్థి మంగమ్మ ప్రచారం

మహబూబ్ నగర్, డిసెంబర్ 8 ( ప్రజా జ్యోతి ):

రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల వాతావరణం గ్రామాల్లో వేడెక్కుతోంది. ఇదే క్రమంలో ఇప్పలపల్లి గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి కే. మంగమ్మ ప్రచారాన్ని మరింత వేగవంతం చేశారు. ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబ సభ్యుడిని కలుసుకుంటూ ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులతో మాట్లాడిన మంగమ్మ, వారి సమస్యలు, అవసరాలు, అభ్యర్థనలు నేరుగా తెలుసుకుంటున్నట్లు తెలిపారు. “గ్రామ అభివృద్ధి కోసం పారదర్శకతతో పనిచేస్తాను. ప్రజల నమ్మకం నా బలం” అని ఆమె అన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని గ్రామ ప్రజలను కోరిన ఆమె, అభివృద్ధి పనులకు ఎవరి అండ, మద్దతు అవసరమైనా తీసుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువతతో ప్రత్యేకంగా మాట్లాడి అభివృద్ధి దిశగా కలిసి ప్రయాణిద్దామని పిలుపునిచ్చారు. గ్రామంలో ఎన్నికల వేడి కొనసాగుతున్న నేపథ్యంలో మంగమ్మ ప్రచారం గ్రామ ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.



## యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా నేతవత్ రాజు



**రాయపర్తి, డిసెంబర్ 7 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జితురాం తండ యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా గుగులోత్ సతీష్, వినీత్ కుమార్, గణేష్, రాజేందర్, శ్రీకాంత్, వికాస్, దేవేందర్, మహేష్, ప్రవీణ్, సతీష్, సాయి, శ్రీకాంత్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుగులోత్ స్వప్న విజయ్,గుగులోత్ రవి,నేతావత్ వీరు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్థ ప్రజా సేవకై కర్రే లక్ష్మి బిక్షపతి కత్తెర గుర్తుపై ఓటు వేయండి

### భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నద్దునూరి జ్యోతి



**ఎల్కతుర్తి డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి) :** పరిపాలనలో నిస్వార్థంగా నిజాయితీగా నిష్ప క్షపాతంగా గ్రామ పరిపాలనను అందించే వారిని గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోవాలని నద్దునూరి జ్యోతి భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పిలుపునిచ్చారు. ఆదివారం ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి కర్రే లక్ష్మి బిక్షపతి కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరినారు యువ మహిళ దళిత బహుజన ముద్దుబిడ్డ రైతు కార్మిక కర్షక విద్యార్థి యువజన మహిళల హక్కుల కొరకు నిలిచి పోరాడుతున్న కుటుంబం నుండి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న లక్ష్మి బిక్షపతి కత్తెర గుర్తుపై ఓటు వేసి నిస్వార్థ ప్రజాసేవకురాలని గెలిపించాలని గోపాల్పూర్ గ్రామంలో ప్రతి ఓటర్ ను కలిసి మహిళా సభ్యులతో పాటు ఇంటింటికి తిరిగి అభ్యర్థించడం జరిగినది. పెట్టుబడిదారీ వ్యవస్థలో ప్రజాస్వామ్యం కూని చేయబడి ధనస్వామ్యంగా ఎన్నికలు కొనసాగుతున్నాయని డబ్బుతో ఓట్లను కొనే సంస్కృతికి వ్యతిరేకంగా ప్రజాసేవకు అంకితమై పనిచేస్తున్న కర్రె లక్ష్మి బిక్షపతి కత్తెర గుర్తుపై అధిక సంఖ్యలో ఓట్లు వేసి గెలిపించాలని నద్దు నూరి జ్యోతి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోపాల్పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కర్రే లక్ష్మి ఎల్కతుర్తి మండల కార్యదర్శి రాజుకుమార్, సంధ్య, ధన, సౌందర్య, సారమ్మ, శిరీష, లక్ష్మి, స్వీటీ, బుచ్చమ్మ, ఉష, ఉమా, వాణి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై పీవోలకు శిక్షణ కార్యక్రమం





**హనుమకొండ డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లాలోని మొదటి విడతలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించే భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో ప్రొసీడింగ్ అధికారులకు రెండో విడత శిక్షణ కార్యక్రమాన్ని ఆదివారం ఆయా మండలాల్లో నిర్వహించారు. భీమదేవరపల్లి మండలం గట్ల నర్సిం గాపూర్‌లోని రైతు వేదికలో, ఎల్కతుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో, కమలాపూర్ మండలంలోని రైతు వేదికలో ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో హనుమకొండ జిల్లాలోని మూడు మండలాల్లోఈ నెల 11వ తేదీన జరగనున్న మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై ప్రిసైడింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు.ప్రిసైడింగ్ అధికారులు చేయాల్సిన బ్యాలెట్ బాక్స్‌లను ఓపెన్ సీల్ చేసే విధానం, ఓటింగ్ ప్రారంభానికి ముందు, కౌంటింగ్ పూర్తయ్యాక సీల్ చేసే విధానం, కౌంటింగ్ సమయంలో వ్యాలీడ్, ఇన్ వ్యాలీడ్ ఓట్లను ఎలా గుర్తించాలనే అనే అంశాలపై మాస్టర్ ట్రైనర్లు ప్రిసైడింగ్ అధికారులకు అవగాహన కల్పించారు. ఎన్నికల నిర్వహ ణకు సంబంధించిన అంశాలతో రూపొందించిన కరదీపికను ప్రిసైడింగ్ అధికారులకు అందజేశారు. ఆయా మండలాలల్లో శిక్షణ పూర్తి చేసుకున్న ప్రిసైడింగ్ అధికారులకు అదే మండలంలోని గ్రామపంచాయతీలకు పదో తేదీన కేటాయించబడతారని, అదే రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఎన్నికల సామగ్రితో సంబంధిత గ్రామపంచాయతీలకు వెళ్తారని శిక్షణ కార్యక్రమంలో తెలియ జేశారు. 11వ తేదీన ఉదయం 7 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్, మధ్యాహ్నం రెండు గంటల నుండి ప్రారంభమయ్యే కౌంటింగ్ నిర్వహణ, సర్పంచ్, వార్డు సభ్యులు, ఉప సర్పంచ్ ఫలితాలు, రిసెప్షన్ సెంటర్లో ఎన్నికల సామగ్రి అందజేసే వరకూ విధులు, బాధ్యతలను ప్రిసైడింగ్ అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ ఎంపీడీవోలు వీరేశం, విజయ్ కుమార్, బాబు, మాస్టర్ ట్రైనర్లు భాస్కర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రామన్న, పృద్వి, శివకోటి, శ్రీధర్ రెడ్డి, రాజేశ్వరరావు,నవీన్, బ్రహ్మాచారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సర్పంచ్ వార్డు మెంబర్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత మీది, అభివృద్ధి చేసే బాధ్యత నాది

- ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు రాష్ట్రంలో అందించిన ఘనత కాంగ్రెస్ ది - ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టింది ఆనాడు కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేసుకోవాలి
- తెలంగాణ రాష్ట్రంలో మహిళల అభివృద్ధికి పెద్దపీట - మహిళలకు పది లక్షల ప్రమాధ బీమా - నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**రాయపర్తి డిసెంబర్ 7 ప్రజాజ్యోతి :** స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ వార్డు సభ్యులను గెలిపించడం ప్రజల బాధ్యత, ఆయా గ్రామాలను అభివృద్ధి చేయడం తన బాధ్యతగా చేయడం జరుగుతుందని తెలిసిన గ్రామాలలో అభివృద్ధి చేయడం తన వంతు బాధ్యత అని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కొలను పెళ్లి, ఆరెగూడెం, కేశవాపురం ఎర్రకుంట తండా, జింకురామ్ తండా, కొండూరు గన్నారం తిరుమలాయ పెళ్లి పెళ్లి, తేటై కుంట తండా, జతురంతండ, రాగన్న గూడెం, గణేష్ కుంట తండా, మహబూబ్నగర్ గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ వార్డు సభ్యుల విజయం కోసం ఆమె ఎన్నికల ప్రచారం ఓనిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో చేసినా అభివృద్ధి శూన్యమన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న కాలంలోనే అరులకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు ఆరోగ్యశ్రీ సేవలు లభించయాని తిరిగి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఇందిరమ్మ ఇల్లు నియోజకవర్గానికి 3,500 చొప్పున పట్టిస్తున్నామన్నారు అలాగే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందచేయడం జరుగుతుందని తెలిపారు నియోజకవర్గంలో ఇప్పటివరకు రెండు వేల కోట్ల రూపాయలకు అభివృద్ధి పనులను చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి సమాన ప్రాతినిధ్యం కల్పిస్తూ సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. సంక్షేమ పథకాల అమలే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం. నియోజకవర్గంలో ఇప్పటివరకు 2000 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. మహిళల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఒకప్పుడు దండుగా అన్న వ్యవసాయాన్ని పండుగ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ వార్డు సభ్యులుగా ఎన్నికలలో నిలిచిన నిలిచిన అభ్యర్థుల వివరాలు వంగాల ఎల్లమ్మ, రాజేశ్వర్ రావు, జి.సుధాకర్, గూగులోత్ సునీత, రాయిని యాకన్న, రఘు, మహేందర్ రెడ్డి, తదితరులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్, వివిధ గ్రామాల ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దొరకు బీసీ బిడ్డ మధ్య జరుగుతున్న యుద్ధంలో గుడ్ల శ్రీలత & దేవేందర్‌ని ఆశీర్వదించాలి

- కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజారిటీ తో గెలిపించాలి
- ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి



**ఏటూర్ నాగారం డిసెంబర్ 07 ప్రజాజ్యోతి :** కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలిని ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి అన్నారు. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి %ఇ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోకన్న సూచనల మేరకు, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ అభ్యర్థి గుడ్ల శ్రీలత దేవేందర్ కత్తెర గుర్తుకు 4వ వార్డ్ మెంబర్ చెన్నం లాలక్క గ్యాస్పొయ్యి గుర్తులకు ఓటేసి అధిక మెజారిటీ తో గెలిపించాలి అని 4 వ వార్డ్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ అదేవిధంగా గ్రామం లో అభివృద్ధి జరగాలంటే అధికారం లో వున్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిలను గెలిపించుకొవాల్సిన బాధ్యత మనందరిది అని తెలియజేస్తూ, గ్రామం లో గత పది సంవత్సరాలలో అధికారం లో ఉండి వార్డ్ నెంబర్ లనుండి మొదలుకొని సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, ఎంపీపీ లు, జడ్పీటీసీ లు, జడ్పీ చైర్మన్ లు, ఎమ్మెల్యే లు, ఎంపీ లు, జిల్లా కు ఇద్దరు ఇంచార్జి మినిస్టర్ లు ఉండి మన జిల్లా కు మన ఏటూరునాగారం గ్రామ ప్రజలు ఎం చేశారో చెప్పు ఓటు ను పార్టీ నాయకులు అభ్యర్థించాలి అదేవిధంగా స్థానిక నాయకులు అన్నా అంటే వెంట ఉండే నాయకులు బీసీ బిడ్డ శ్రీమతి గుడ్ల శ్రీలత & దేవేందర్ కి ఒక్క అవకాశం ఇచ్చి ఏటూరునాగారం అభివృద్ధిలో భాగం అవ్వాలి అని పిలుపు నిచ్చిన మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి ఈ కార్యక్రమం లో.జిల్లా, నియోజకవర్గం, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ, వార్డ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



**రాయపర్తి డిసెంబర్ 7 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో కాంగ్రెస్ పార్టీ కి బిగ్ షాకు తగిలింది. ఆదివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం రాగన్నగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయిన బలగని పెద్ద బిక్షపతి, బలగని సంపత్ ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరగా గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుల పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అయిన మాజీ ఎంపీటీసీ కంది ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ బాలగొని రాజమ్మ కుమార స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు సరికొండ రాజి రెడ్డిముఖ్య నాయకులు, సూధం రజిత మహేందర్, రెంటాల రాజురెడ్డి, సుదం కిషన్ సరికొండ యకూబ్ రెడ్డి, బాలగాని రాంబాబు, కోల యాకయ్య, పూలుగు మధుకర్ రెడ్డి, బాలగోని బిక్షపతి, బొల్లెపల్లి యాదగిరి, బాలగాని శ్రీను, పోగులకొండ మల్లయ్య, కొండ యాకయ్య, గోపు ఆగయ్య పాల్గొన్నారు.

## ఏకగ్రీవాలే కాంగ్రెస్ బలం.. విజయానికి నాంది

– ఎమ్మెల్యే నాగరాజు





**హసన్‌పర్తి, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండలంలోని అర్వపల్లి, కొత్తపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం కావడం కాంగ్రెస్ పార్టీ విజయయాత్రకు తొలి సంకేతమని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.హన్మకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నికైన అంబాల ప్రభాకర్, దండ్రి సాంబయ్యలు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిసి ఆశీర్వాదాలు అందుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఃగ్రామాల అభివృద్ధి లక్ష్యంగా అందరూ ఒక్కటై ముందుకు సాగాలని, కాంగ్రెస్ కార్యకర్తలు ఇదే ఉత్సాహంతో కృషి చేస్తే మండలం మొత్తం కాంగ్రెస్ అభ్యర్థులకే విజయతీరాలు కనబడతాయని అన్నారు.అలాగే హసన్‌పర్తి మండలంలోని అర్వపల్లి, కొత్తపల్లి గ్రామాలకు చెందిన బిఆర్ఎస్, బిజెపి కార్యకర్తలు ఎమ్మెల్యే నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఏంసీ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, హసన్‌పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎలక్షన్ కోడ్‌లోనూ బెల్ట్ షాపుల హవా

– ధర్మసాగర్ మండలంలో కొనసాగుతున్న అక్రమ మద్యం విక్రయాలు

**ధర్మసాగర్, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నప్పటికీ బెల్ట్ షాపుల హవా ఆగడంలేదు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మద్యం అమ్మకాలు, రవాణాపై కఠిన ఆంక్షలు అమలులో ఉన్నా, వైన్స్ యజమానులు నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కుతూ అక్రమంగా మద్యం సరఫరా చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతిరోజూ వైన్స్ నుంచి బెల్ట్ షాపులకు బీర్లు, మద్యం బాటిళ్లు సరఫరా అవుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. కొన్ని ప్రాంతాల్లో రహస్యంగా దుకాణాలు ఏర్పాటు చేసి అర్ధరాత్రి వరకు విక్రయాలు కొనసాగిస్తున్నారని సమాచారం. ఎలక్షన్ కోడ్ సమయంలో మద్యం పంపిణీ పూర్తిగా నిషేధమని స్పష్టమైన నిబంధనలు ఉన్నా, వాటిని అమలు చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మద్యం దుర్వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతోందని, ప్రశాంతంగా జరగాల్సిన ఎన్నికల ప్రక్రియకు ఇది తీవ్ర భంగం కలిగిస్తోందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వెంటనే అక్రమ బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ మద్యం సరఫరాకు పాల్పడుతున్న వైన్స్ లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసి అక్రమ విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని స్థానికులు కోరుతున్నారు. లేదంటే ఎన్నికల కోడ్ కాగితాలకే పరిమితం అవుతోందన్న విమర్శలు మరింత తీవ్రం కావడం ఖాయమని విమర్శిస్తున్నారు.

## ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

– సూదన్ పల్లి సర్పంచ్ అభ్యర్థి కోడెపాక పద్మ బాబు



**హసన్ పర్తి, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండల పరిధిలోని సూదన్ పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే. అభివృద్ధి చేసి చూపిస్తానని కోడేపాక పద్మ బాబు హామీ ఇచ్చారు.ఎన్నికల రిజర్వేషన్ ప్రక్రియలలో భాగంగా సుదనపల్లి గ్రామంకు ఎస్సీ మహిళకు రిజర్వుడు కావడంతో సర్పంచ్ అభ్యర్థిగా తాను ఎన్నికల బరిలో ఉన్నాని అన్నారు. గ్రామ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా, అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పనిచేస్తానని వివరించారు. గ్రామానికి అవసరమైన మంచి పనులు చేసేందుకు కృషి చేస్తానని, నిరంతరంగా అందుబాటులో ఉంటానని తెలిపారు.గ్రామంలో మంచి నీటి సమస్యతో పాటు అన్ని మౌలిక వసతులు కల్పిస్తానని పేర్కొన్నారు.గత పది ఏళ్ళగా తన భర్త బాబు పంచాయతీ వార్డు సభ్యులుగా పని చేసి, గ్రామాభివృద్ధికి కృషి చేశారని అన్నారు. తన భర్త అందించిన స్ఫూర్తితో ప్రస్తుతం సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని తెలిపారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేసే,తనను గ్రామ ప్రజలు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

## దుర్గంపేటలో కాంగ్రెస్‌కు షాక్

– బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ యువ నాయకులు డా. పురాణం వివేక్
– గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చల్లా ధర్మారెడ్డి



**పరకాల, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా దామెర మండలం దుర్గంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది.ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు డా.పురాణం వివేక్ ఆ పార్టీకి రాజీనామా చేస్తూ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరడం జరిగింది. పార్టీపై నమ్మకంతో చేరిన వారికి కంటికి రెప్పలా కాపాడుకుంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అత్యధిక స్థానాలు గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గండు రాము, బిఆర్ఎస్ నాయకులు మోతే శ్రీనివాస్, ఆత్మకూరు మండల యువ నాయకులు నత్తి లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీలో చేరిక

– కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన – గండ్ర సత్తన్న



**పలమెల డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి పుష్పలతలు శనివారం రోజున భూపాలపల్లి జిల్లా శాసనసభ్యులు గండ్ర సత్తన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా శాసనసభ్యులు గండ్ర సత్తన్న మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కర్ణాకర్ ఆధ్వర్యంలో పలిమెల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి మరియు బిఆర్ఎస్ పార్టీ పలిమెల మాజీ సర్పంచ్ జవ్వాజి పుష్పలత లను పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, మహదేవ్పూర్ మండల సీనియర్ నాయకులు కటకం అశోక్, పలిమెల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దందెర రాజేందర్ మరియు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య

తుంగతుర్తి, డిసెంబర్ 7,(ప్రజా జ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో తుంగతుర్తి మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా



అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని వెలుగు పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే గ్రామాలు అన్నీ విధాలుగా అభివృద్ధి చెందుతాయన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. పేదలకు రేషన్ కార్డులు ఇండ్లు ఇవ్వలేదని మహిళలకు నాసిరకం చీరలు ఇచ్చి వారి మనోభావాలను దెబ్బతీశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు నాణ్యమైన చీరలు అందజేస్తుందన్నారు.




తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కోట్ల రూపాయలతో గ్రామాల్లో రోడ్లన్నీ అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నది, గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుంటే వెనకబడిన ఈ ప్రాంత గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని వెల్లడించారు.

# ఆడపిల్ల పుడితే 5వేలు.. పెళ్లికి 6వేలు ఇస్తా..!

**వాగ్దానాలు అమలు చేయకుంటే పదవి వద్దు**

**మేనిఫెస్టో తో ముందుకు వచ్చిన సర్పంచ్ అభ్యర్థి గుగులోతు నాగు**

తుంగతుర్తి, డిసెంబర్ 7,(ప్రజా జ్యోతి): గ్రామాభివృద్ధి పట్ల స్పష్టమైన దృక్కోణం, పారదర్శకత, ప్రజా సంకల్పంతో సర్పంచ్ అభ్యర్థిగా ముందుకు వస్తున్నాననీ సింగారం తండా గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుగులోతు నాగు అన్నారు. ఆదివారం అయన ప్రచారం అనంతరం మాట్లాడుతూ.. ఆడపిల్ల పుడితే రూ.5 వేలు, ఆడబిడ్డ పెళ్లికి రూ .6 వేలు ఇస్తానని,ప్రజాక్షేత్రంలో చేసిన మాటకు కట్టుబడి అభివృద్ధి చెయ్యలేకపోతే పదవిని వదిలి వెళ్ళడానికి కూడా సిద్ధమన్న ధైర్యస్ఫూర్తి తో మేనిఫెస్టోను ప్రజల ముందుకు ఉంచుతున్నానన్నారు.



గ్రామంలో నీటి సదుపాయాలు, రహదారులు, వెలుగుల సదుపాయం, ఆరోగ్య సేవలు, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళా సాధికారత, రైతుల అభివృద్ధి పరంగా ప్రత్యేక కార్యాచరణ పథకం రూపొందించినట్లు అభ్యర్థి తెలిపారు. అదేవిధంగా పేద విద్యార్థులకు చదువులు నిమిత్తం ఆర్థిక సహాయం, పేదలు మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే నిరుపేదలకు రూ.20 వేలు ఆర్థిక సహాయం వంటి సేవలతో ముందు ఉంటానని తెలిపారు.నన్ను ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపించండి. మాట ఇచ్చి నిలబెట్టుకోలేకపోతే రాజీనామా చేసి మీ ముందే ఉంటానని స్పష్టం చేశారు.పదవి కాదు %–% ప్రజల సేవే నా లక్ష్యం" అని అభ్యర్థి హామీ ఇచ్చారు.గ్రామ అభివృద్ధికి బాధ్యత, నిబద్ధత, పారదర్శకతతో పని చేస్తానని మీరు ఓటు వేసి ఆశీర్వదించండనీ తెలిపారు.

# లిమార్పు దిశగా గుండాల- రేవంత్ పాలన లాంటి గ్రామ పాలనకు కాంగ్రెస్ హామీలి

**ఒక్క అవకాశం ఇవ్వండి%ా% గ్రామం మారుస్తాం**

**ఇంటింటి ప్రచారంతో దూసుకెళ్తున్న సర్పంచ్, వార్డు అభ్యర్థులు**

**కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి దేవనబోయిన ఐలయ్య నాయకత్వంలో ప్రచారం జోరు**

గుండాల, డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం వేగం పుంజుకుంది. ముఖ్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పారదర్శక పాలనతో ప్రజల్లో విశ్వాసం పెంచుతుండగా, అదే విధానం గ్రామాల్లోకి తీసుకురావాలని గుండాల కాంగ్రెస్ శ్రేణులు ఉ



త్సాహంగా ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థి దేవనబోయిన ఐలయ్య నాయకత్వంలో వార్డు మెంబర్లు ఓటర్లను కలుసుకుంటూ గ్రామాభివృద్ధి, న్యాయపాలన, పారదర్శక పాలనకు కాంగ్రెస్‌కే అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలన ఎలా ఉంటుందో సీఎం రేవంత్ రెడ్డి చూపిస్తున్నారని, గ్రామ స్థాయిలో కూడా అదే పద్ధతి తీసుకురావడమే తమ లక్ష్యమని అభ్యర్థులు చెబుతున్నారు. "గతంలో చూసిన లాభం కోసం కాదు%ా% రాబోయే అభివృద్ధి కోసం ఓటు వేయండి. ప్రతి కుటుంబ అభివృద్ధి, యువతకు అవకాశాలు, రైతులకు తోడు, మహిళా భద్రత, వృద్ధులకు ఆదరణ ు ఇవే నా గ్రామ పాలనా లక్ష్యాలు" అని సర్పంచ్ అభ్యర్థి ఐలయ్య హామీ ఇచ్చారు. గ్రామంలో ప్రచారానికి ప్రజలు మంచి స్వాగతం పలుకుతుండగా, కాంగ్రెస్ శ్రేణుల్లో నమ్మకం, ఉత్సాహం మరింత పెరిగింది.

# అభివృద్ధి అడుగుజాడల్లో మళ్లీ ముందుకు

**బిఆర్ఎస్ పాలన గుర్తు చేస్తూ ఓటు అడుగుతున్న సర్పంచ్ అభ్యర్థులు**

తుంగతుర్తి, డిసెంబర్ 7,(ప్రజా జ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో రాజకీయ వేడి పెరిగిన నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ప్రజలతోపాటు ఇంటింటికీ ప్రచారం కొనసాగిస్తున్నారు. అందరికీ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో నాటి





బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తూ ప్రజల ఆశీర్వాదం కోరుతున్నారు. ప్రజల కోసం పనిచేసిన పార్టీ ఒక్కటే ఉంటే అది బిఆర్ఎస్ అని అన్నారు. ఆ కాలంలో గ్రామాల్లో మిషన్ భగీరథ, విద్య, వైద్య రంగాల్లో పెద్ద మార్పులు వచ్చాయంన్నారం. మార్పులం రహదారులు, కాల్వలు, సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికీ మంచి జరిగింది అని అభ్యర్థులు చెప్పారు.ఆ అభివృద్ధి రుజువు, మా మాట మాటే. మళ్లీ గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లే అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి... గెలిపించండి" అని సర్పంచ్ అభ్యర్థులు ప్రజలను కోరుతున్నారు.గ్రామ స్థాయిలో అభివృద్ధి కొనసాగుదామని అభ్యర్థులు తెలిపారు.

# తుంగతుర్తిలో 30 ఏళ్ల దొరల పాలలను అంతమొందించాలి

### సర్పంచ్ అభ్యర్థి తడకమళ్ళ రవికుమార్

తుంగతుర్తి, డిసెంబర్ 7,(ప్రజా జ్యోతి): బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన తుంగతుర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థి తడకమళ్ళ రవికుమార్ నాలుగో నెంబర్ ఫుట్ బాల్ గుర్తుకు ఓటు



వేసి గెలిపించాలని ఆదివారం మండల కేంద్రంలోని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థి తడకమళ్ళ రవికుమార్ మాట్లాడుతూ... గత 30 సంవత్సరాలుగా తుంగతుర్తి గ్రామం దొరల పరిపాలనలు అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మేము ఎన్నికల ప్రచారంలో ప్రజలను కలుస్తుంటే ఏ వాడలో కూడా సరిగా నీటి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కనీసం మురికి కాలువలు తీసే దుస్థితి లేదని ఏ స్తంభానికి కూడా వీధిలైట్లు లేవని మురికి కాలువలు తీయక దుర్వాసన వస్తుందని ప్రజలు తమ గోడును చెప్పుకుంటున్నారని తెలిపారు.బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా గ్రామన్ని అభివృద్ధి చేయడానికి మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి ఆదరించండి ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్ గౌడ్, గోపగాని రమేష్ , గునిగంటి సంతోష్, బొంకూరి శ్యాంసుందర్, తడకమళ్ళ రాజు, బొజ్జ సాయికిరణ్ ,బొంకూరి మల్లేష్, వెంకన్న, రమేష్, అనిల్ , వెంకటేష్, మధు, సాయి, గోపి, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తోటి ఎలక్ట్రిషన్ మిత్రుడికి ఆర్థిక సహాయం


నార్కట్ పల్లి, డిసెంబర్ 7 ( ప్రజా జ్యోతి ): తోటి ఎలక్ట్రిషన్ మిత్రుడు కొండ్ర రవి ప్రమాదవశాత్తు వాహనం ఢీకొని కాలు కు గాయాలు కావడంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనకు తోటి మిత్రులు ఖర్చుల నిమిత్తం గా



6,800 రూపాయలు. వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బోడ వెంకన్న గౌడ్, అధ్యక్షులు మర్రి యాదగిరి, ఉపాధ్యక్షులు బత్తిని రవి, కోశాధికారి కొప్పు అంజన్ కుమార్ గౌడ్, సహాయ కార్యదర్శి పాపిట్ల సత్తిరెడ్డి, ఆర్గనైజర్ పోగుల వీరబాబు, చంద్రశేఖర్ రెడ్డి, సభ్యులు ఉండ్రాతి శ్రవణ్ , పిచ్చిరెడ్డి, జగదీష్, మహేష్ పాల్గొన్నారు.

# లిబీఆర్ఎస్ ఇంటి ఇంటి ప్రచారంలి

గుండాల, డిసెంబర్07 బి(ప్రజా జ్యోతి): గుండాల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ వార్డ్ మెంబర్లు ఇంటి%–%ఇంటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ



ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇనస్తున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, ఆరోగ్య సేవలు, గ్రామాల అభివృద్ధి వంటి సంక్షేమ పథకాలు ప్రజల జీవితంలో మార్పు తెచ్చాయని పేర్కొన్నారు. ఆ అభివృద్ధి కొనసాగాలంటే సర్పంచ్ అభ్యర్థి యండి ఖలీల్ ను గెలిపించాలని కోరారు వార్డ్ మెంబర్లు అభ్యర్థులు మాట్లాడుతూ వార్డ్‌లో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, తాగునీటి సౌకర్యం, పరిశుభ్రత వంటి పౌర అవసరాల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పల్లె పోరులో ' యువ' కెరటం

### సర్పంచ్‌గా ఆశీర్వదించండి.. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

### బండ రామారం గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ రేగటి వెంకటేష్

తుంగతుర్తి, డిసెంబర్ 8,(ప్రజా జ్యోతి): పల్లె రాజకీయాల్లో కొత్త శకం మొదలైంది! ఒకప్పుడు పెద్దలు అనుభవజ్ఞులకే పరిమితమైన సర్పంచ్ కుర్చీపై ఇప్పుడు యువతరం కన్నేసింది. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న వేల మండలంలోని ప్రతి గ్రామం నుండి యువకులు సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో దిగి పాత తరం నాయకులను చూశారు, ఒక్కసారి మాకు అవకాశం ఇవ్వండి పల్లె తల రాతలను మారుస్తామంటూ వారు ప్రచారం నిర్వహిస్తున్నారు. మండల పరిధిలోని బండ రామారం గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ గా గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యువ నాయకుడు రేగటి వెంకటేష్ అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా నాయకులు రేగటి రవి తో పాటు స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఓటు వేసి గెలిపించండి అని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ... స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ ఆశీస్సులతో జిల్లా నాయకులు రేగటి రవి ఆధ్వర్యంలో నేడు మీ ముందుకు యువ నాయకునిగా సర్పంచ్ అభ్యర్థిగా వచ్చానని తెలిపారు.ఈ గ్రామం అభివృద్ధి, ప్రజల సంక్షేమం, యువత భవిష్యత్తు, ఇవన్నీ నాకు అత్యంత ప్రాధాన్యమైనవని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను దగ్గరగా చూసి, గ్రామ ప్రజల అవసరాలను అర్థం చేసుకుని, వాటికి శాశ్వతమైన పరిష్కారాలు చూపడానికి నేను, రేగటి రవి పూర్తిగా సిద్ధంగా ఉన్నామన్నారు.రహదారులు సక్రమంగా ఉండాలి, ప్రతి ఇంటికి తాగునీరు నిరంతరాయంగా అందాలి, డ్రైనేజీ వ్యవస్థ శుభ్రంగా, సమర్థవంతంగా పనిచేయాలి, వీధులు వెలుగులతో నిండాలి,ఇవన్నీ గ్రామ అభివృద్ధికి పునాది ఆయన పేర్కొన్నారు.యువతకు నైపుణ్యాలు, అవకాశాలు అవసరం.



మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ముందుకు సాగాలి. వృద్ధులకు ఆరోగ్య పరిరక్షణ, ఆదరణ తప్పనిసరి. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం నేరుగా అర్హులైన ప్రతి ఇంటికి చేరేలా పారదర్శక పాలన కొనసాగిస్తానని తెలిపారు. గత పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో గ్రామం అన్ని విధాలుగా వెనుక బడిపోయిందని, నేను సర్పంచ్ గా ఎన్నికైతే ఎమ్మెల్యే సామెల్, పిసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, జిల్లా నాయకులు రేగటి రవి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు.గ్రామం అభివృద్ధి పంథాలో ముందడుగు వేయాలంటే ప్రజల సహకారం, విశ్వాసం, ఆశీర్వాదం చాలా అవసరం అని నా సేవను అంగీకరించి నాకు మద్దతు ఇస్తే, ఈ గ్రామాన్ని ప్రతి ఒక్కరు గర్వపడే ఆదర్శ గ్రామంగా రేగటి రవి ఆధ్వర్యంలో తీర్చిదిద్దడానికి నా శక్తి, సమయం, కృషి అంతా వెచ్చిస్తానన్నారు.మన గ్రామ భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందనీ, మనందరం కలిసి గ్రామ అభివృద్ధి కొత్త దిశను ఇవ్వగలం అన్నారు. మార్పు కాదు, శాశ్వత అభివృద్ధి అవసరం అదే నా సంకల్పం అని అన్నారు. బ్యాటు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వెంకటేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# వాగ్దానం కాదు వ్రాతబద్ధమైన హామీ!

**బాండ్ పేపర్ మేనిఫెస్టోతో ముందుకు వచ్చిన**

**స్వతంత్ర అభ్యర్థి గుగులోతు జయపాల్ నాయక్**

తుంగతుర్తి, డిసెంబర్ 7,(ప్రజా జ్యోతి): గ్రామస్థాయిలో రాజకీయాల్లో కొత్త మార్పులకు నాంది పలుకుతూ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి వినూత్న నిర్ణయం తీసుకున్నారు. మండల పరిధిలోని గుడి తండా గ్రామ స్వతంత్ర అభ్యర్థిగా గుగులోతు జయ పాల్ నాయక్



వినూత్నంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు.మాటలు కాదు, రాతపూర్వక హామీలతో ప్రజల ముందు నిలబడి బాండ్ పేపర్‌పై మేనిఫెస్టో ప్రకటించి అందరి దృష్టిని ఆకర్షించారు. మండల పరిధిలోని గుడి తండ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా గుగులోతు జయపాల్ నాయక్ వినూత్న ప్రచార నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామాభివృద్ధి, పారదర్శక పరిపాలన,ప్రతి ఆడబిడ్డ పెళ్లికి చీర సారే కానుక, గ్రామపంచాయతీకి వచ్చే ప్రతి రూపాయి దుర్వినియం కాకుండా చూసుకోవడం, గ్రామంలో ఉన్న నిరుపేద కుటుంబాలకు చెందిన యువకులను విద్యారంగంలో ప్రోత్సహించడం వంటి అంశాలతో 16 పాయింట్ల మేనిఫెస్టోను ప్రజలకు అందించినట్లు తెలిపారు. నేను గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఉన్న నన్ను విస్మరించి వేరే వ్యక్తికి సర్పంచ్ అభ్యర్థిగా టికెట్ ఇవ్వడంతో నేను స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నట్టు తెలిపారు.కాగితంపై వ్రాస్తే జవాబు చెప్పాల్సి ఉంటుందన్నారు. మాటతో కాదు, హామీతో సేవ చేస్తాను. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చలేకపోతే పదవికి రాజీనామా చేస్తాను" అని అభ్యర్థి ప్రజలకు స్పష్టం చేశారు.గ్రామంలో ప్రజాస్వామ్యం బలోపేతానికి ఇదొక కొత్త దారిగా చూస్తూ గ్రామ పెద్దలు, యువత అభినందిస్తున్నారన్నారు. మీ ఆశీర్వాదమే నా శక్తి ు మీ విశ్వాసమే నా బాధ్యత" అని అభ్యర్థి ప్రజలను కోరారు.

# గ్రామాల్లో ఊపందుకున్న పంచాయతీ ఎన్నికల ప్రచారం

**గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల పరుగులు**

చింతపల్లి డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి) గామాల్లో స్థానిక పంచాయతీ ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రచారాలు ఊపందుకున్నాయి.ఓటర్లును పోటాపోటీగా అభ్యర్థులు ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ ఓటర్లకు దగ్గరవుతున్నారు.చింతపల్లి మండలంలో ఉన్న 36 గ్రామపంచాయతీలో ఎక్కడ చూసిన ఎన్నికల సందడి నెలకొంది.ఇంటింటికీ తిరుగు తమకే ఓటు వేయాలంటూ వేడుకుంటున్నారు.తమను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ సమస్యలు పరిష్కారం చేస్తామని అసెంబ్లీ ఎన్నికల తరహాల్లో ఓటర్లకు హామీల





వరాలు కురిపిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులు అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరిస్తూన్నారు.ఇక ప్రతిపక్ష పార్టీలు అయిన బీజేపీ,బిఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు కాంగ్రెస్ వైఫల్యం గురించి వివరిస్తున్నారు.గతంలో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులు అయితే ఓటర్ల ఇంటిచుట్టు తిరుగుతూ కన్నీరు పెడుతూ ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఓటర్ల కాళ్ళు మొక్కుతూ ఓటర్ల అభ్యర్థిస్తున్నారు.ఏదిఏమైనా పోటీలో ఉన్న అభ్యర్థులకు మాత్రం గెలువు కోసం చేయని ప్రయత్నం లేదు.

# జిపిఓ ల సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా పల్లా ప్రవీణ్ కుమార్

మిర్యాలగూడ, డిసెంబర్ 07,( ప్రజాజ్యోతి ): గ్రామ పాలన అధికారుల సంఘం నల్గొండ జిల్లా ఉపాధ్యక్షునిగా పల్లా ప్రవీణ్ కుమార్ ఎన్నికైనట్లు ఆ సంఘం రాష్ట్ర నాయకులు లక్ష్మల నరసింహారావు, దాసరి వీరన్న లు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా పల్లా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతు తన ఎన్నికకు సహకరించిన జిపివో లకు కృతజ్ఞతలు తెలిపారు. జీపీవోల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఆర్ఎస్ఏ నాయకులు రామకృష్ణ ,కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సంతాప సభ నిర్వహించిన దళిత నాయకులు




**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్) డిసెంబర్.7** ఇందల్వాయి గ్రామంలో దళిత నాయకుడు కమ్మరి గంగాధర్ సామాజిక సేవలు అమోఘం జిల్లా దళిత నాయకుడు కమ్మరి గంగాధర్ చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు అమోఘమని దళిత సంఘం జిల్లా నాయకులు గైక్వాడ్ భీమ్ రావు, ఎడ్ల రాము, కేప్పల్లి రవి అన్నారు. ఆదివారం ఇందల్ వాయ్ గ్రామంలో ఘనంగా నిర్వహించిన కమ్మరి గంగాధర్ సంతాపసభ లో వారు మాట్లాడినారు. గంగాధర్ మరణం దళితజాతికి తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రేలా రేలా రే రేలా గోదావరి కళాబ ృందం సభ్యులు గోదావరి, సంగీత, నరేష్, గౌతం, గంగాధర్, రాజేందర్ లు ఆలపించిన గేయాలు సభికులను ఉత్తేజ పరిచాయి. కార్యక్రమంలో ఇందల్ వాయ్ మాజీ సర్పంచ్ పాశం నర్సింలు, బీ ఎస్ పీ నాయకులు ఎడ్ల రాము, ముత్తెన్న, గంగాధర్ సతీమణి సఫాయి కర్మచారి ఆందోళన్ స్వఛరేద సంస్థ రాష్ట్ర ప్రతినిధి కమ్మరి సరస్వతి, దళిత నాయకులు గాదె సురేష్, శంకర్ , గంగరాజం తదితరులు పాల్గొన్నారు.

# కేతావత్ శోభను సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సర్పంచ్ తండా ప్రజలు





**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 8 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలంలోని సర్పంచ్ తండా గతంలో కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇది రెండవసారి సర్పంచిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచ్, వార్డు మెంబర్లకి ఒక్కొక్క నామినేషన్ పడడంతో వీరిని ఎలక్షన్ అధికారి ఏకగ్రీవంగా సర్పంచ్ అభ్యర్థిగా కేతావత్ శోభ (జీవన్) నాయక్ ని ఎలక్షన్ ఆఫీసర్ వేజెందర్ రెడ్డి ప్రొసీడింగ్ కాపీ అందించి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శోభ జీవన్ నాయక్ మాట్లాడుతూ.. "నా మీద నమ్మకం ఉంచి, ఇంత గౌరవమైన బాధ్యతను గ్రామ ప్రథమ పౌరురాలిగా అప్పగించినందుకు మా గ్రామ పంచాయతీ ప్రజలకు, తండా నాయకులకు, కారోబార్లకు, పెద్దమనుషులకు, వార్డ్ మెంబర్లకు హ ృదయపూర్వక ధన్యవాదాలు. మన సర్పంచ్ గ్రామ పంచాయతీని జిల్లాలో ఒక ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతానని, ఏ విధమైన కల్మషం లేకుండా స్వఛరేగా, నిబద్ధతతో పరిపాలన అందిస్తానని భరోసా ఇస్తున్నాను. ఆదివారం ప్రమాణ స్వీకారం చేయడం నాకు ఎంతో అద ృష్టంగా భావిస్తున్నాను." అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌గా భాదవత్ గెని (రాంచందర్) పాలకవర్గ సభ్యులుగా మలవత్ మోహన్, భూక్యా కవిత, మేగావత్ రావుజీ, సభవత్ భోజ్యా, మాలవత్ సుశీల ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ఽరార్యక్రమంలో తండా నాయకులులింభా నాయక్, బదావత్ రాజేందర్ నాయక్, మేగావత్ దావుజీ తదితరులు పాల్గొని అభినందనల తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అధికారాలు, విధులేంటో తెలుసా.?




**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 8 (ప్రజా జ్యోతి)** స్థానిక సంస్థల ఎన్నికల గ్రామాల్లో ఎన్నికల హడావుడి నెలకొంది అయితే.. సర్పంచ్ అధికారాలేంటి? నిర్వహించాల్సిన విధులు ఏంటని విషయాన్ని సర్పంచిగా బరిలో ఉన్న అభ్యర్థులకు తెలుసా? గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల సందడి నెలకొంది. రెండో విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఉదయం సాయంత్రం అనే తేడా లేకుండా పోటీలో ఉన్న అభ్యర్థులు వారి అనుచరులు వీధుల్లో ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. పంచాయతీరాజ్ చట్టం సర్పంచుల అధికారాలతో పాటు వారు నిర్వహించాల్సిన బాధ్యతలను స్పష్టంగా నిర్వచించింది. విధి నిర్వహణలో సర్పంచులకు విశేష అధికారాలు కట్టబెట్టింది. ఆ కారణంగా కోర్టులో కేసులు వేసేందుకు వీలు లేకుండా రక్షణ సైతం కల్పించింది.

**సర్పంచులు ఇవి చేయాల్సిందే**

సామూహిక మరుగుదొడ్ల ఏర్పాటు, బావుల మరమ్మతులు, పూడికతీత, జనన మరణాల నమోదు. వ్యాధుల నివారణకు చర్యలు, స్మశాన వాటికల నిర్వహణ, అనాథ శవాల దహన సంస్కారాలు. పశువుల దొడ్ల ఏర్పాటు, ధర్మశాలలు, అతిథి గ ృహాల నిర్మాణం, నిర్వహణ. పంచాయతీ భవనాల నిర్మాణం, మరమ్మతులు, పంచాయతీ రోడ్లు, కలవాట్లు నిర్వహణ. మురుగు కాల్వల నిర్మాణం, మరమ్మతులు, వీధులు శుభ్రం చేయించడం, వీధి దీపాలు ఏర్పాటు, వాటి నిర్వహణ. గ్రామస్థాయి గ్రంథాలయాల ఏర్పాటు, వ్యవసాయ విధానాల మెరుగుపై ప్రచార కార్యక్రమాల నిర్వహణ. సహకార వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, జాతరలు నిర్వహణ. పక ృతి వైపరీత్యాల్లో సహాయం కుల, మత విశ్వక్షణ లేకుండా జీవనం గడిపేలా గ్రామస్తులను ప్రోత్సహించడం.

**సర్పంచుల అధికారాలు ఇవే**

ప్రజా ప్రయోజనాల ద ృశ్య గ్రామాల్లో ఏ పనైనా వెంటనే చేపట్టే అధికారం సర్పంచ్ లకూ ఉ ంటుంది. పంచాయతీల నిర్వహణ అధికారితో చర్చించి నిర యాలు తీసుకోవాలి. పంచాయతీ దస్త్రాల పరిశీలన, తనిఖీ అధికారం, గ్రామ పరిధికి సంబంధించిన ఏ సమాచారైన తెప్పించుకోవచ్చు. ఈవో పంచాయతీ కార్యదర్శి తదితర సిబ్బంది కార్యకలాపాలపై సర్పంచ్ ఆజమాయిషి ఖాళీ అయిన ఉపసర్పంచ్ ఎన్నికలను నిర్వహించే బాధ్యత కూడా సర్పంచ్ కే ఉంటుంది. పంచాయతీ నిధుల ద్రా పారిశుద్ధ పనులు కేటాయింపు. మైనర్ పంచాయతీలో రూ 1 లక్ష మేజర్ పంచాయతీలో రు 2 లక్షలు విలువైన పనులకు పాలనపరమైన అనుమతులు మంజూరు చేయవచ్చు. ఇవే సర్పంచుల విధివిధానాలు కొందరి వాగ్దానాలు సర్పంచులు చేయలేని కూడా వాగ్దానాలు ఇస్తున్నారు. ఇచ్చిన వాగ్దానాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా: అభ్యర్థి కోలకాని ప్రసాద్



**రామారెడ్డి డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం రెడ్డి పేట గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మీ కోలకాని ప్రసాద్ లేడీస్ పర్స్ గుర్తు కేటాయించడం జరిగింది. మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కోరుతూ గ్రామ అభివ ృద్ధికి క ృషి చేయడానికి ఒక్క అవకాశం కల్పించండి. గ్రామంలో చేయబోయే ముఖ్యమైన పనులు అందరికీ అన్ని విధాలుగా కులమత బేధాలు లేకుండా స్వఛరేదంగా సేవ చేయడానికి మీ ముందుకు వచ్చిన మీ అభ్యర్థి ని ఆశీర్వదించండి. పారదర్శక పాలన గ్రామం ముందుకు వెళ్లడానికి క ృషి చేస్తాను, గ్రామ సభలను ప్రతి నెలా నిర్వహించడం. కాల్వలు, చిన్న చిన్న మరమ్మత్తు, విద్య యువత కు ఉపాధి కల్పన, ప్రభుత్వ జూనియర్ కాలేజీ మంజూరుకు నిరంతర క ృషి, పాఠశాలల్లో బెంచ్‌లు, ఫ్యాన్‌లు, డిజిటల్ క్లాస్‌రూమ్ ఏర్పాటు, పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు ఫ్రీ స్టడీ మెటీరియల్, మహిళల అభివ ృద్ధి, స్వయం సహాయక సంఘాలు బలోపేతం చేయడం, మహిళల కోసం నైపుణ్యాభివ ృద్ధి కార్యక్రమాలు, స్వయం సహాయక సమూహాలకు వడ్డీలేని రుణాలు పొందడానికి సహకారం, ఆడపిల్లల కోసం భద్రతా చర్యలు, రైతుల సంక్షేమం, గ్రామంలో రైతు వెదిక నిర్మాణానికి క ృషి, రైతులకు రైతు భరోసా, పీఎం కిసాన్ లాంటి సంక్షేమ పథకాలను రైతులకు అందించే దిశలో రుణాలపై పూర్తి సహాయం కాల్వలు, చెరువుల మరమ్మత్తు సాగునీరు లభ్యత పెంపు, ఎరువులు, విత్తనాల సరఫరా సహకార సంఘాల బలోపేతానికి క ృషి చేస్తూ, రైతుల కొరకు సహకార సంఘం నుండి గోదాం ఏర్పాటు చేసి నిరంతరం ఎరువులు లభ్యమయ్యే విధంగా సులభతరం చేయడం, ఆరోగ్యం, శు భ్రత ప్రతి వారానికి ఆరోగ్య శిబిరాలు, చెత్త సేకరణ వ్యవస్థను బలోపేతం గ్రామంలో డిజిటల్ హెల్త్ ఐడి కార్డ్‌లకు సహాయంయువతకు ఉద్యోగ అవకాశాలు జాబ్ మేళాలు ఏర్పాటు కంప్యూటర్ ట్రైనింగ్, టెక్నికల్ కోర్సులకు ఉచిత గైడెన్స్‌క్రీడా సామగ్రి, ప్లేగ్రౌండ్ విస్తరణ, పెద్దల సంక్షేమంవ ృద్ధులకు నెల నెలా ఆరోగ్య పరీక్ష వ ృద్ధులకు గ్రామంలో అక్కడక్కడ విశ్రాంతి భవనాలను నిర్మించడం, పెన్షన్లకు పూర్తి సహకారం, సమస్యలు మీ సమస్యలే నా సమస్యలుగా భావించి తక్షణమే సమస్యను పరిష్కరిస్తాను, సామాజిక సేవ, 1 రూపాయికే దహన సంస్కారాలు, పేద కుటుంబాలకు అత్యవసర సహాయం, గ్రామంలోని పండుగలు, సాంస్క ృతిక కార్యక్రమాలకు విలువనిచ్చి అన్నివర్గాల పండగలకు, గ్రామ దేవతలకు పూర్తిత బాధ్యత వహిస్తా, మీ ఆశీర్వాదం తో మీలో ఒకడిగా ప్రజాసేవ చేయడానికి మీ ముందుకు వచ్చిన మీ యొక్క అభ్యర్థి కోలకాని ప్రసాద్ కు మీ అమూల్యమైన ఓటు లేడీ పర్సు గుర్తుకు వేసి ఆశీర్వదించి గ్రామాభివ ృద్ధికి క ృషి చేయడానికి ముందుంటానని కోరుతున్నా. ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివ ృద్ధి అంటే గ్రామ ప్రగతి చక్రం చూపిస్తాను.

# విజయం కోసం ఎవరి వ్యూహాలు వారివే

## - అంతు చిక్కని ఓటరు నాడి

**మోర్తాడ్ డిసెంబర్ 7(ప్రజా జ్యోతి)** గ్రామ సర్పంచ్ గా విజయం సాధించేందుకు అభ్యర్థులు ఎవరి వ్యూహాలలో వారే ప్రణాళికలు వేసుకుంటున్నారు. సమయం తక్కువే ఉ ండటంతో ఉదయం నుండి రాత్రి వరకు ప్రచారం చేసుకుంటూ ముందుకు కదులుతున్నారు. మండలాల్లోని ఆయా గ్రామాలలో ఈ సారి ఎక్కువగా బహుముఖ పోటీ యే వుంది వార్డు స్థానాలకు కూడ ఈ సారి ఎక్కువ మంది పోటీ పడుతున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇంకా ఉన్నప్పటికీని ప్రస్తుత ప్రచార పరిస్థితి బట్టి చూస్తే ఎవరు కూడ వెనుకడుగు వేసేట్టు కనిపించడం లేదని తెలుస్తుంది. ఏ అభ్యర్థులు ఎక్కడికి వెళ్లిన ప్రజలు వారికే మద్దతూ ఇస్తున్నట్లు కనిపిస్తున్నా అందరికి ఇదే పరిస్థితి ఎదురు అవుతుంది. గ్రామంలో వున్న ఓట్లు ఎన్ని ఎంత మంది పోటీలో వున్నారు, ఏ మేర పోలింగ్ జరుగవచ్చు, ఎన్ని ఓట్లు వస్తే గెలుపు వస్తుందనె అంశంలో అభ్యర్థులు అంచనాలు విశ్లేషకులకు కూడా ఆశ్చర్యం కలిగిస్తోంది. స్థానిక ఎన్నికలు కాబట్టి కనీసం 70 నుండి 80 శాతం వరకు పోలింగ్ జరిగితే ఆ లెక్కన ముప్పై శాతం ఓటు బ్యాంకును సమకూర్చుకుంటే మిగతా ఓట్లతో గెలుపు తమదేనన్న దీమా కనిపిస్తుంది. ముఖ్యంగా మండల కేంద్రాలలో మేజర్ గ్రామ పంచాయతీలలో ఈ ప్రచార పరిస్థితి కనిపిస్తుంది. మోర్తాడ్ లో నలుగురు అభ్యర్థులు పోటీలో వున్నప్పటికిని ప్రధాన పోటీ ముగ్గురు మధ్యలోనె ఉంటుందని పరిస్థితిని గమనిస్తున్న విశ్లేషకులు అంటున్నారు. 9000 పై చిలుకు ఓట్లున్న ఈ గ్రామంలో 75 శాతం పోలింగ్ జరిగిన 3000 ఓట్లు సంపాదించిన వాళ్లు గెలుపు వాకిట్లో అడుగుపెడతారని వారు అంచనా వేస్తున్నారు. అయితే ఈ ఓట్ల కోసమే సదరు అభ్యర్థులు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఇదే పరిస్థితి చాలా గ్రామాల్లోనూ కనిపిస్తున్నప్పటికిని అభ్యర్థుల వ్యూహాలకు అందనిస్థాయిలో ఓటర్లు ఉన్నట్లు కనిపిస్తుంది. ఏ అభ్యర్థి వచ్చినా వారి పక్షాన్నే ఉంటూ ఉ ంటున్నట్టు వారి వెంటే తిరుగుతూ ప్రచారం లో పాల్గొంటున్నారు. ఎవరు వెళ్లిన తమ మద్దతు మీకేనంటూ చెబుతున్న ఓటరు వారి మనసు లో ఏముందో అంతు పట్టని పరిస్థితి. ఈ సారి ఎన్నికలకు గతంలో లాగ కాకుండా సమయం తక్కువగా ఉండటంతో అభ్యర్థులు ఎప్పటికప్పుడు ప్రచార వ్యూహాలను మార్చుకుంటున్నారు. ఏ గ్రామంలోను అభ్యర్థుల వెంట ఏ అధినేత లు వున్నారో ఎవరికీ ప్రచారం చేస్తారో తెలియని పరిస్థితి. కొన్ని గ్రామాల్లో ఒకే పార్టీ నుండి ఇద్దరేసి అభ్యర్థులు పోటీ లో ఉండటం తో ఆయా పార్టీ ల కార్యకర్తలు ఎటు తేల్చుకోలేకపోతున్నారు. ఉపసంహరణలు అయితే గాని అయితే ప్రస్తుత ఎన్నికల పరిస్థితి ఈ నెల 9 న జరిగే నామినేషన్ ల ఉపసంహరణ పూర్తి అయితే గాని ఒక స్పష్టత వచ్చే అవకాశం కనిపించడం లేదు. దీనికి సంబందించి చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఎవరు పోటీ లో ఉంటారన్నది తొమ్మిది తరువాతే స్పష్టం అవుతుంది. గతం లో జరిగిన ఎన్నికలకు ఈ సారి జరిగే ఎన్నికలకు తేడా స్పష్టంగా కనిపిస్తుందని, ప్రచారమంతా చాప కింద నీరులా సాగుతుందని స్పష్టమవుతుంది. నామినేషన్ లు అట్టహాసంగా వేసిన అభ్యర్థులు ప్రస్తుతం కుల సంఘాల వారిగా మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. విందుల పర్వం ఇంకా ప్రారంభం కాకున్నప్పటికిని తొమ్మిది తరువాత జోరు అందుతుందని తెలుస్తుంది. పార్టీ లు కూడ తమ సత్తా చాటుకునేందుకు ప్రయత్నం చేస్తున్నపటికీని ఓటరు ఎవరికీ పట్టం కడుతారన్నది ఇంకా అంతు చిక్కని పరిస్థితి. ఏది ఏమైనా గ్రామాలల్లో మాత్రం ఎన్నికల వేడి రోజు రోజుకి రాజుకుంటోంది.

# సిరికొండలో చలి బోనాల సందడి





**నిజాంబాద్ రూరల్: డిసెంబర్, 8 (ప్రజా జ్యోతి)** పోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు బోయ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ సిరికొండ మండల కేంద్రంలోని పోచమ్మ ఆలయం ఆదివారం అత్యంత భక్తిరసమయం గా మారింది. చలి బోనాల సందర్భంగా మహిళలు, పురుషులు, పిల్లలుతేడా లేకుండా భక్తులు చేరుకుని ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణం నిండా జానపద వాద్యాల న ృత్య నాదాలు మార్మోగాయి. రంగురంగుల బోనాలతో భక్తులు పోచమ్మ తల్లి వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. బోయ వారి ఆధ్వర్యంలో సంప్రదాయ ఘనతస్థానిక బోయ వర్గ పెద్దలు చలి బోనాల కార్యక్రమాన్ని సంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. ఉ త్సవం ప్రారంభమయ్యే ముందు ప్రత్యేక పూజలు, గ్రామ పరిరక్షక దేవత అయిన పోచమ్మకు నైవేద్యాలు అందించారు. కార్యక్రమాన్ని పర్యవేక్షించిన బోయ పెద్దలు మాట్లాడుతూ.. "సట్టి కి సలీ బోనాలు తేస్తే ఊరు%--%వాడ పిల్లా%--%జెల్లా గొడ్డు గోదా అందరూ బాగుండాలి. గ్రామం ఆరోగ్యంగా ఉండాలి, ఇళ్లలో ఆనందం వెల్లివిరియాలి" అని తెలియజేశారు. వారి మాటలు వినగానే భక్తులు "పోచమ్మ తల్లి తల్లీ" అంటూ జైకొట్టారు.

**అందాల అల్లికగా బోనాలు**

వేకువజామునే మహిళలు బొట్ల బొట్లతో పసుపు నిండిన బోనాలను అలంకరించి పోచమ్మ తల్లి దర్శనానికి వచ్చారు. సంప్రదాయ డప్పుల శబ్దంతో, బోనాల ఊరేగింపుతో ఆలయ ప్రాంగణం అట్టహాసంగా మారింది. గ్రామం మొత్తం ఉత్సవ వాతావరణంతో కదిలిపోయింది. గ్రామ సమగ్ర శ్రేయస్సు కోరి మొక్కులుసిరికొండలో చలి బోనాలు గ్రామ సమగ్ర శ్రేయస్సు కోసం చేసే ప్రత్యేక సంప్రదాయం. ఈ ఏడాది కూడా భక్తులు కుటుంబ సుఖశాంతి, పిల్లల క్షేమం, పంటలు బాగా పండాలని తల్లిని కోరుతూ బోనాలు సమర్పించారు.

# నేడు ధర్పల్లిలో అయ్యప్ప మహా పడిపూజ

## గాన కోకిల రమణ గురుస్వామి ఆధ్వర్యంలో





**ధర్పల్లి డిసెంబర్, 8 (ప్రజా జ్యోతి)** ఈ కార్యక్రమం ఈరోజు (7 డిసెంబర్ 2025) ఉదయం 10 గంటలకు ధర్పల్లి అయ్యప్ప గుడి నిర్మాణ స్థలంలో అంగరంగ వైభవంగా ప్రారంభించి ప్రధాన ఆకరణ అయ్యప్ప స్వామికి 108 పడులతో "మహా పడిపూజ" జరిగింది, శ్లోకాలు, భజనలు పాడారు. గణపతి, కుమారస్వామి అయ్యప్ప విగ్రహాలకు అభిషేకాలతో ప్రారంభించి శోభయమానంగా అలంకరించి పడి మెట్లు మెట్టుకో దేవుడిగా నిలబెట్టి పడిపూజ నిర్వహించారు. గాన కోకిల రమణ గురుస్వామి పాత్ర గురుస్వామి ఆధ్వర్యంలో పూజా నిర్వహించబడింది, ఆయన ఆశీర్వచనాలు మరియు ప్రవచనాలు భక్తులకు అందించారు. పూజలు రమణ గురుస్వామి భక్తులను ఈ స్థలం అయ్యప్ప గుడి నిర్మాణ స్థలమే ఎప్పుడు నిర్మిస్తారు ఎంత డబ్బు ఉంది అని అడిగిన నిమిషంలో దాతలు ముందుకు వచ్చి గడ్డం తిరుపతి గురు స్వామి ఐదు లక్షలు నల్ల హనుమంతు రెడ్డి 5 లక్షలు ఇస్తామని సభాముఖంగా ప్రకటించడంతో ఇంకా లక్షా రెండు లక్షలు ఇలా ఇచ్చేవారిచ్చే సుమారు 20 లక్షల వరకు జమ కావచ్చని అంటున్నారు ఇంతకుముందు డబ్బులు ఉన్నాయి జమ ఉ న్నాయని పుప్పాల సుభాష్ స్వామి తెలిపారు ఈ సంవత్సరంలోనే గుడి నిర్మించాలని రమణ గురుస్వామి అయ్యప్ప భక్తులను ఆదేశించారు - అన్నదాన సత్రం %--% పూజా తరువాత భక్తులందరికీ అన్నదాన సత్రం ఏర్పాటు చేయబడింది. సుమారు 2,000 మందికి ప్రసాదం వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పాల్గొన్నారు. పడిపూజకు సంబంధించిన "కోకిల రమణ గురుస్వామి" రచించిన భజనలు వాయించబడ్డాయి.

**- పిల్లల కోసం "అయ్యప్ప కథ"**

గురుస్వాములు రాంరెడ్డి గురుస్వామి మనోహర్ రెడ్డి గురుస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ విధంగా, ధర్పల్లిలో జరిగిన అయ్యప్ప మహా పడిపూజ మరియు అన్నదాన సత్రం భక్తులకు ఆధ్యాత్మిక సంత ృప్తిని అందించి, సామూహిక భక్తిని పెంపొందించింది. పూజ జరుగుతున్న సమయంలోనే. ఆ స్థలంలో గుడి నిర్మాణం కొరకు సుమారు 20 లక్షల రూపాయలు ఇస్తామని భక్తులు ప్రకటించారు.

# ఎన్నికలలో ఖర్చు ఎలా చేయాలి?

## అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎంపీడీవో లక్ష్మారెడ్డి



**ధర్పల్లి డిసెంబర్, 8 (ప్రజా జ్యోతి)** ధర్పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు వార్డ్ సభ్యులు గా పోటీ చేస్తున్న అభ్యర్థులు అందరికీ ఎన్నికల ఖర్చుల నిర్వహణ మరియు ప్రచార ప్రక్రియ పైన రైతు వేదిక వద్ద మధ్యాహ్నం 3:00 గంటలకు అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి ఎంపీడీవో లక్ష్మారెడ్డి తో ఎం పీ ఓ రాజేష్, ఎస్సై కళ్యాణి పాల్గొని అభ్యర్థులకు ప్రచారం ఇతరత్రా విషయాలు ఏవి ఉన్న పోలీస్ స్టేషన్లో పర్మిషన్ లేకుండా నిర్వహిస్తే కేసులు తప్పవు అని ఎస్ఐ కళ్యాణి తెలిపారు

# సర్పంచిగా ఒక అవకాశం ఇవ్వండి

**కామారెడ్డి రూరల్ డిసెంబర్ 7 ప్రజా జ్యోతి** కామరెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి బారిలో నిలుస్తున్న కొత్త నరసింహులు గ్రామ యువత మహిళలు నుండి విశేషమైన మద్దతు లభిస్తుంది గ్రామంలోని నివాసం ఉండి ప్రతి సమస్య పైన నిరంతరం పోరాడుతూ ప్రజలకు వెళ్లే నాయకుడిగా గుర్తింపు పొందిన కొత్త నరసింహులు గారిని భారీ మెజారిటీతో గెలిపించి గ్రామ అభివ ృద్ధి సాధిద్దామని ప్రజలు సంకల్పం వ్యక్తం చేస్తున్నారు ప్రచారంలో పాల్గొన్న నాయకులు మహిళలు మాట్లాడుతూ అవినీతి రహిత పాలన పారదర్శక నిధుల వినియోగం ప్రతి కార్యక్రమాన్ని గ్రామసభ ద్వారా అమలు చేయాలని నరసింహులు నిబద్ధత గ్రామానికి కొత్త చూపుతోందని తెలిపారు మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## బ్లూమింగ్ మైండ్స్ నవోదయ

# సైనిక్ కోచింగ్ సెంటర్‌లో అవగాహన కార్యక్రమం



**బాన్సువాడ ఆర్.సి., డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి)** బాన్సువాడ పట్టణంలో 2026%--%27 విద్యాసంవత్సరానికి సంబంధించి ఈ నెల 13న జరగనున్న నవోదయ ప్రవేశ పరీక్ష సందర్భంగా విద్యార్థుల్లో పరీక్షలపై అవగాహన పెంపుదల కోసం బ్లూమింగ్ మైండ్స్ నవోదయ %ఌ% సైనిక్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక మాక్ టెస్ట్ నిర్వహించారు. పరీక్షలంటే భయం లేకుండా, ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ప్రశ్నాపత్రాన్ని ఎదుర్కొనేలా విద్యార్థులకు మార్గదర్శకత్వం అందిస్తూ, నవోదయ ప్రవేశ పరీక్షలో మెరుగైన ఫలితాలు సాధించే పద్ధతులను ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నరు. మాక్ టెస్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కోచింగ్ సెంటర్ వారు ప్రత్యేక బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు బ్లూమింగ్ మైండ్స్ నవోదయ %ఌ% సైనిక్ కోచింగ్ సెంటర్ నిర్వహించిన అవగాహన కార్యక్రమం, మాక్ టెస్ట్ నిర్వహణపై హర్షం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# 10వ వార్డులో అశోక్‌కు పెరుగుతున్న మద్దతు



**రామారెడ్డి డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి)** ప్రజా స్పందనతో దూసుకుపోతున్న తోట అశోక్ ప్రత్యర్థులకు సవాల్‌గా మారుతున్న ప్రచారం వార్డు అభివ ృద్ధికి హామీలు తోట అశోక్ ప్రచారానికి అనూహ్య స్పందన మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో 10వ వార్డు అభ్యర్థి తోట అశోక్ ప్రచారం ప్రదర్శిస్తున్నారు. రోజురోజుకు ప్రజల నుండి లభిస్తున్న ప్రజాదరణ, ప్రచారానికి వస్తున్న స్పందన చూసి తోట అశోక్ గెలుపు ఖాయమని మద్దతుదారులు, కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. తోట అశోక్ ఇంటింటికీ తిరిగి చేస్తున్న ప్రచారంలో ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుంటున్నారు. ఇచ్చిన హామీలకు ప్రజల నుంచి సానుకూల స్పందన లభిస్తోంది. ప్రధానంగా వార్డులోని ప్రధాన సమస్య, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుత ప్రచార సరళి, వివిధ వర్గాల నుంచి వస్తున్న మద్దతును బట్టి తోట అశోక్ స్పష్టమైన ఆధిక్యంతో గెలుపొందే అవకాశాలు కనిపిస్తున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రత్యర్థి అభ్యర్థులు కూడా ప్రచారం చేస్తున్నప్పటికీ, తోట అశోక్ గెలుపు వార్డు అభివ ృద్ధికి కొత్త దిశానిర్దేశం చేస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అనంతరం 10 వ వార్డు అభ్యర్థి తోట అశోక్ వార్డు ప్రజలకు మీ యొక్క అమూల్యమైన ఓటర్ నమోదు పత్రంలో మొదటి స్థానంలో ఉన్న గౌను గుర్తుకు ఓటు వేసి 10 వ వార్డు మెంబెర్ గా గెలిపించాలని ప్రతి ఒక్కరికి పేరుపేరునా శిరస్సు వంచి వేడుకుంటున్నారని పేర్కొన్నారు.

# బోనస్ రావాలంటే కాంగ్రెస్ పోవాలే

- కాళేశ్వరంపై చిల్లర మాటలు మానుకోవాలి
- రైతులకు బకాయి డబ్బులు చెల్లించాలి
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



చిన్నకోడూరు, డిసెంబర్07,(ప్రజా జ్యోతి):- పండించిన పంటలకు బోనస్ రావాలంటే పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. మండల కేంద్రంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ రంగనాయక సాగర్ కూలిందని అబద్ధాలు ఆడుతున్న సీఎం రేవంత్ రెడ్డి చిల్లర మాటలు మానుకోవాలన్నారు. మహిళలకు బకాయిపడ్డ డబ్బులను అందించి సీఎం రేవంత్ రెడ్డి ఓటు అడగాలన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రెండు రోజుల్లో డబ్బులు వేస్తున్నామంటూ చెప్తున్నాడు కానీ రెండు నెలలైనా డబ్బులు రావటం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు బకాయిపడ్డ 450 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చిన్నకోడూరు లో 450 మంది రైతులకు 59 రోజుల నుండి 45 కోట్లు రావాలని అంటున్నారని తెలిపారు. మాది రైతు ప్రభుత్వం అని సీఎం చెప్తున్నారని కానీ యాసంగి పంట పెట్టుబడి కొరకు రైతులు పంటను తక్కువ ధరకు అమ్ముకుంటున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కామిని శ్రీనివాస్, సొసైటీ చైర్మన్లు సదానందం, కనకరాజు, మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, మాజీ సర్పంచ్ ఉమేష్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# రామకోటి సంస్థ ఆధ్వర్యంలో శ్రీరామరక్ష స్తోత్ర పుస్తకాల పంపిణి

## - రామకోటి రామరాజు సేవలు అమోఘం

## - రామకోటి సన్మానించిన దుబ్బాక బాలాజీ దేవాలయ కమిటీ







దుబ్బాక ప్రతినిధి డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి) భద్రాచల దేవస్థాన సీతారాముల కళ్యాణానికి 2 సార్లు గోటి తలంబ్రాలు అందించిన ఘనత దుబ్బాక భక్తుల ఘనత అని, రామకోటి సంస్థ కొనియాడి వారికీ తిరిగి భద్రాచల దేవస్థాన శ్రీరామరక్ష స్తోత్రం పుస్తకాలు, ముత్యాల తలంబ్రాలు ఆదివారం నాడు బాలాజీ దేవాలయంలో అందజేశారు. శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... లోక కల్యాణర్థం శ్రీరామరక్ష స్తోత్రం పారాయణం చేయాలన్నారు. శాశ్వతమైన రామనామం ప్రతి ఒక్కరు లిఖించి తరించాలన్నారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజును బాలాజీ దేవాలయ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. గత 30సంవత్సరాల నుండి రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక సేవలు అమోగం అన్నారు. మా చేతులతో గోటి తలంబ్రాలు భద్రాచలం అందించి తిరిగి ముత్యాల తలంబ్రాలు తీసుకొచ్చి ఇవ్వడం రామకోటి రామరాజు నిశ్వార్థ రామభక్తి అభినందనీయం అన్నారు. ఏమి ఆశించకుండా భక్తుల సేవే భగవంతుని సేవగా భావించి చేస్తున్న సేవలు అందరికీ సాధ్యం కాదని రామకోటి రామరాజుకే సాధ్యం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అచ్చి లక్ష్మీ నర్సింహా చార్యులు, చింత నాగేందర్, ఇంగు శివకుమార్ ఆలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న హైదరాబాద్ ఉమెన్స్ రంజీ కెప్టెన్ మమత

## - ఆలయ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో సన్మానం



దుబ్బాక ప్రతినిధి డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి) అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అని హైదరాబాద్ ఉమెన్స్ రంజి కెప్టెన్ మమత అన్నారు. ఆదివారం రోజున దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి గ్రామంలో శ్రీ రేణుక మాత అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... చాముండేశ్వరి నాథ్ ప్రోత్బలంతో హైదరాబాద్ ఉమెన్స్ రంజి టీంకు కెప్టెన్ గా వ్యవహరిస్తున్నానని మా బంధువుల మార్గంగా అమ్మవారిని దర్శించుకోవడానికి కుటుంబ సభ్యులతో రావడం జరిగిందని, రాబోయే రోజుల్లో ఇండియా మెయిన్ టీం కి సెలెక్ట్ అయిన తర్వాత మళ్లీ అమ్మవారి దర్శనానికి వచ్చి మొక్కులు చెల్లించుకుంటానని సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఢిల్లీ తరపున ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ లో కీపర్ గా బ్యాట్స్మెన్ గా ఆడడానికి సిద్ధమైన మమత, రాబోయే రోజుల్లో ఇండియా టీంకు సెలెక్ట్ అయిన తర్వాత మరింత పేరు తెచ్చే విధంగా రాణిస్తానని కీపర్ మమత ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీ రేణుకా మాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి చిత్రపటాన్ని బహుమానంగా అందజేసి సన్మానం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుక మాత ఆలయ కమిటీ చైర్మన్ ఏల్పుల మహేష్, దొడ్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాయపోల్ సర్పంచ్‌గా జర్నలిస్టు పుట్ట రాజుకు డిబిఎఫ్ మద్దతు







రాయపోల్ ,డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి):- రాయపోల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జర్నలిస్ట్ పుట్ట రాజును గెలిపిద్దామని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పెద్ద లింగన్న గారి శంకర్ అన్నారు. ఆదివారం సర్పంచ్ అభ్యర్థి పుట్ట రాజుతో కలిసి దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ ,రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు లు గ్రామంలో ప్రచారం నిర్వహించి ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ జర్నలిస్టుగా ,సామాజిక కార్యకర్తగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలికి తీసిన పుట్ట రాజు సర్పంచ్ గా పోటీ చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. పుట్ట రాజు సర్పంచ్ గా గెలిస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం క ృషి చేస్తాడని తెలిపారు. అభివ ృద్ధి, సంక్షేమ పథకాలు గ్రామ ప్రజలకు నేరుగా అందించడానికి నిస్వార్ధంగా, నిజాయితీగా, ఆత్మగౌరవంతో పనిచేస్తాడన్నారు. ఉన్నత చదువులు చదివి జర్నలిస్టుగా సేవలందించిన పుట్ట రాజుకు గ్రామ పరిపాలన మీద విధులు నిధుల పైన పూర్తి అవగాహన ఉంటుందన్నారు. కాబట్టి రాయపోల్ గ్రామ ప్రజలు ఆలోచించి పుట్ట రాజు ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. గ్రామ యువకులు లక్ష్మణ్, పర్శరాములు, విజ్ఞాన్, కరుణాకర్, కనకయ్య ,కార్తీక్, దేవరాజ్ ,సాయికుమార్, స్వామి, బాలక ృష , సాయిబాబా, అక్బర్, ఇసాక్, భరత్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలో వాహన తనిఖీలు






వెల్దుర్తి ప్రజాజ్యోతి డిసెంబర్ 07 వెల్దుర్తి మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం వేగంగా సాగుతున్న నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణ ద ృష్ట్యా అరేయ్ అరేయ్ నర్సింగ్ యాదవ్ మరియు పోలీస్ సిబ్బంది సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. మండలంలోని ప్రధాన రహదారులు, గ్రామ ప్రవేశ ద్వారాలు, జంక్షన్ల వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. తనిఖీల సమయంలో అభ్యర్థుల ఖర్చు మితిమీరకుండా చూసేందుకు నగదు, మద్యం, విలువైన వస్తువులు, అనుమానాస్పద రవాణాపై అధికారులు ద ృష్టిని కేంద్రీకరించారు. అక్రమంగా మద్యం, డబ్బు లేదా ఓటర్లను ప్రభావితం చేసే వస్తువులు తరలించడాన్ని అరికట్టేందుకు ప్రత్యేక బ ృందాలు ఏర్పాటు చేశారు.

# మల్లన్న ఆలయంలో భక్తుల సందడి

## - నేటితో మూలవిరాట్ దర్శనం నిలిపివేత - డిసెంబర్ 14న కల్యాణం, రథోత్సవం







కొమురవెల్లి, డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి):- ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆదివారం భక్తుల సందడి ఉధ ృతంగా కనిపించింది. శనివారం సాయంత్రం నుంచే ప్రాంతం నలుమూలల నుండి భక్తులు కొమురవెల్లికి చేరుకుని అక్కడే బస చేశారు. ఆదివారం తెల్లవారుజామున కోనేటిలో పవిత్ర స్నానాలు ఆచరించిన అనంతరం మల్లన్న స్వామీ మమ్మేలు స్వామీ నామస్మరణతో దీర క్యూలైన్లలో నిలబడి స్వామివారి దర్శనం పొందారు. పిల్లాపాపలతో కలిసి స్వామివారి సన్నిధి చేరుకున్న భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. స్వామివారి ముఖ మండపంలో గంగరాని చెట్టు కింద, చిలకపట్నం వేసే సంప్రదాయాన్ని పాటిస్తూ భక్తులు తమ కోరికలు నెరవేరాలని వేడుకున్నారు. నేటితో ముగియనున్న మూలవిరాట్ దర్శనం కారణంగా ఆదివారం దర్శనార్థుల సంఖ్య మరింత అధికమైంది. స్వామివారి వార్షికోత్సవం సందర్భంగా డిసెంబర్ 14న జరిగే కళ్యాణోత్సవానికి స్వామివారి మూలవిరాట్‌ను ప్రత్యేక అలంకరణల కోసం ముస్తాబు చేయనున్నారు. అందువల్ల ఈ రోజు నుండి 14వ తేదీ ఉదయం 6 గంటల వరకు మూలవిరాట్ దర్శనం నిలిపివేయబడుతుంది. 4వ తేదీ ఆదివారం మల్లన్న దిష్టికుంభం, కళ్యాణోత్సవం, రథోత్సవం, ఇంద్రకీలాద్రి గుట్ట చుట్టూ బండ్లు తిరిగే కార్యక్రమాలు ఘనంగా జరగనున్నాయి. భక్తుల రద్దీ ద ృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఆలయ వర్గాలు పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.

# ఓటర్లను ప్రలోభపెట్టే ప్రయత్నాలు సహించం

## - నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



తూప్రాన్ ప్రజాజ్యోతి డిసెంబర్ 07 స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తూప్రాన్ సీఐ రంగా క ృష స్పష్టం చేశారు. ఏ రూపంలోనైనా డబ్బులు, మద్యం పంచి ఓటర్లను ప్రలోభపెట్టే ప్రయత్నాలు జరుగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా, ప్రజలు 50,000 కంటే ఎక్కువ నగదును తీసుకుని ప్రయాణించరాదు అని అన్నారు. అధిక మొత్తంలో నగదు పట్టుబడితే, చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. అభ్యర్థులు, ఏజెంట్లు, కార్యకర్తలు ప్రజలను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు చేయకూడదని, ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని సీఐ సూచించారు. చట్టం అందరికీ సమానం కాబట్టి, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరిక జారీ చేశారు. అల్లర్లు, అక్రమాలు, బెదిరింపులు, ఓటర్ల కొనుగోలు వంటి చట్టవిరుద్ధ చర్యలపై పోలీసులు 24 గంటలు నిఘా పెట్టి పర్యవేక్షిస్తున్నట్లు సీఐ రంగా క ృష తెలిపారు. ప్రజలు కూడా అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారాన్ని అందించాలని కోరారు.

# టిజిఐఐసి పరిశ్రమ భూముల్లో నుంచి ట్రాక్టర్లతో అక్రమంగా మట్టి రవాణా

## - టిజిఐఐసి అధికారుల నిర్లక్ష్యంతోనే అక్రమ మట్టి రవాణా



మనోహరాబాద్, డిసెంబర్ 07 ( ప్రజా జ్యోతి ) మండలంలోని కొండాపూర్ టి జి ఐ ఐ సి పరిశ్రమ భూముల నుంచి ట్రాక్టర్లతో ఆదివారం, అనుమతులు లేకుండా ఓ ప్రైవేటు పరిశ్రమలకు తరలిస్తున్నారు. టి జి ఐ ఐ సి అధికార నిర్లక్ష్యంతోనే అక్రమంగా మట్టి తరలిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. టి జి ఐ ఐ సి భూముల్లో నుంచి అక్రమార్కులు మట్టి తరలిస్తూ ఇష్టారాజ్యంగా సొమ్ము చేసుకుంటున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇలాగే వదిలేస్తే హిస్టారీతిలో అడ్డగోలుగా అక్రమంగా మట్టి రవాణా చేసే అవకాశాలు ఉంటాయని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా టిజిఐఐసి సంబంధిత అధికారులు ద ృష్టి సాధించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా ఆర్ద్రా మహోత్సవం

## పాల్గొన్న కలెక్టర్ హైమవతి

కొండపాక డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి):- మర్పడగ గ్రామంలోని శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో ఆదివారం నాడు ఆర్ద్రా మహోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ హైమావతి



పాల్గొని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వ హించారు. మార్గశిర మాసంలో వచ్చిన ఆర్ద్రా నక్షత్రం కావడం బ్రాహ్మీ ముహూర్తంలో ఉదయం 4 గంటలకే గణపతి పూజ నిర్వహించి సంతాన మల్లికార్జున స్వామికి విశేష పంచామ ృత ఫలరస అభిషేకం నిర్వ హించారు. అభఅ నంతరం విజయదుర్గా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉదయం పదిగంటలకు స్వస్తి వాచనం అనంతరం నవగ్రహ,దిక్పాలక,రుద్ర కలశ స్థాపన చేసి సంతాన పాశుపత అభిషేకం, సుబ్రహ్మణ్య స్వామికి విశేష పంచామ ృత ఫలరస అభిషేకం నిర్వహించారు అనంతరం సంతాన పాశుపత హవనం, పూరా హుతి జరిగాయి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు

# కాంగ్రెస్ పార్టీకి చెందిన చెస్మ్ముద్దీన్

## - ఎమ్మెల్యే మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిక





జహీరాబాద్, డిసెంబర్ 08( ప్రజా జ్యోతి న్యూస్ ) మండలం శేఖపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు చెస్మ్ముద్దీన్, యంఐయం పార్టీకి చెందిన పలువురు నాయకులు తమ అనుచరు లతో కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి గులాబీ కండువాలతో పార్టీలోకి ఆహ్వానించిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మాజి పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్, డిఆర్ యూ సీసీ మెంబర్ షేక్ ఫరీద్, పార్టీ ప్రెసిడెంట్ అజీమ్ ఉద్దీన్, మాజి సర్పంచ్ లు చిన్న రెడ్డి, జహెూరుద్దీన్, విజేందర్ రెడ్డి, మాజి ఉప సర్పంచ్ మహబూబ్ ఖాన్, మొయినుద్దీన్, కలీముద్దీన్, మక్సూద్, సాదిక్, అహ్మద్,సైఫ్, షాబుద్దీన్, షౌకత్, ఖలీద్ అలి, హాజీ పాషా, సుఫియాన్, చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం జరిగితే కానీ స్పందించరా.!

- విద్యుత్ శాఖ అధికారుల తీరుపై మండిపడ్డ రైతులు
- నిద్రమత్తులో తాండూరు పట్టణ విద్యుత్ శాఖ అధికారులు





**తాండూరు డిసెంబర్ 7 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండ్రు పట్టణం మల్ రెడ్డి పల్లి, అంతారం తాండ గ్రామాల మధ్యన గల వ్యవసాయ పొలాల నుంచి ఇతర ప్రాంతాలకు సరఫరా కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంబాలకు ఉన్న తీగలు వ్రేలాడుతూ కనిపించే దృశ్యాలు రైతులు దొడ్ల శ్రీనివాస్, మిట్టి మల్లప్ప పొలాల్లో ఉయ్యాలలూగినట్లు కనిపిస్తుంటాయి. దీంతో పొలంలో పనిచేసే రైతులకు రెండు అడుగుల ఎత్తులో మాత్రమే ఆ విద్యుత్ తీగలు వ్రేలాడుతూ (లూజు)గా మనుషులకు తాకే విధంగా ఉన్నాయని స్థానిక రైతులు చెప్పారు. అదేవిధంగా వరి పంట కోత కోసం ఉపయోగించే యంత్రాలు రావడానికి కూడా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఓవైపు కూలీలు దొరకపోగా చేతికి వచ్చిన పంటను తీద్దామనుకున్నా విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాండూర్ పట్టణానికి చెందిన విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా కూడ పట్టించుకోవడంలేదని ఆ రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి లూజుగా ఉన్న విద్యుత్తు తీగలను సరిచేయాలని కోరుతున్నారు.

# గ్రామీణ ప్రజలకు ఉచితంగా ఖరీదైన వైద్యం






- ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ ప్రాంగణంలో విజయవంతమైన వైద్య శిబిరం
- వైద్య శిభిరాన్ని ప్రారంభించిన ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ నిర్వాహకుడు వి.భాగయ్య

**తాండూరు డిసెంబర్ 7 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జిన్గుర్తి గ్రామ శివారులో కొనసాగుతున్న ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ ప్రాంగణంలో హైదరాబాద్‌కు చెందిన కేర్ హాస్పిటల్స్, విఎస్‌పి, పిసిఐ అకాడమీ, ఈజీవీఫ్ సంయుక్తంగా నిర్వహించిన సమగ్ర ఉచిత హృదయ ఆరోగ్య శిబిరాన్ని మునిందర్ రెడ్డి నేత్రుత్వం విజయవంతంగా పూర్తి చేశారు. ఇట్టి వైద్య ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ వ్యవస్థాపక నిర్వాహకులు బాలయ్య వైద్య బృందంతో కలిసి ప్రారంభించారు. ఇట్టి ఉచిత వైద్య శిబిరానికి వివిధ గ్రామాలకు చెందిన అనేక మంది ప్రజలు పాల్గొని ఉచిత వైద్య సేవలు పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రజకు ఖరీదైన వైద్య సేవలు అందుబాటులో లేని కారణంగా ఎంతోమంది ఇబ్బందులకు గురవుతున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రజలల్లోని పెద్దలు, పిల్లలకులకు మెరుగైన వైద్య సేవలు అందించడమె లక్ష్యంగా హృదయ ఆరోగ్య వైద్య బృందం ఉచిత వైద్య సేవలందిస్తుందన్నారు. ఇలాంటి వైద్య శిబిరాలు అనేక ప్రాంతాలలో విజయవంతంగా పూర్తి చేశామని చెప్పారు. గ్రామీణ ప్రజలకు అత్యవసరమైన హృదయ వైద్య బృందం అందించే వైద్య సేవలతో పాటు పలు వైద్య బృందాలు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఇట్టి వైద్య శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు బెంగాల్ మెడికల్ యూనివర్సిటీ, మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ భబతోష్ బిస్వాస్, డైరెక్టర్, హెడ్ ఆఫ్ క్లినికల్ కార్డియాలజీ, కేర్ హాస్పిటల్ గ్రూప్ ప్రముఖ వైద్యులు డాక్టర్ వి. సూర్య ప్రసాద్ రావు, అపోలో హాస్పిటల్స్ నిర్వాహకులు,చీఫ్ సీటీవీఎస్ సర్జన్,డాక్టర్ ఏ.జి.కే. గోఖలే, ప్రముఖ సీనియర్ కన్సల్టెంట్, పీడియాట్రిక్ కార్డియాలజీ డాక్టర్ ప్రశాంత్, ప్రకాశ్ రావు పాటిల్, పలువురు వైద్య బృందం,ఇతర సిబ్బంది వైద్య శిబిరంలో ఉచిత సేవలను అందించారని చెప్పారు. రోగులకు ఈసీజీ, 2డి ఎకో,జిఆర్‌బిఎస్, లిపిడ్ ప్రొఫైల్ టెస్ట్, రక్తపోటు పరీక్ష, కార్డియాలజీలచే ఉచితంగా వైద్య సేవలు అందించారని చెప్పారు. సాధారణంగా ఒక్కొక్కరికి సుమారు రూ 5 వేల రూపాయలు ఖర్చయ్యే ఈ సేవలను పూర్తిగా ఉచితంగా అందించడం జరిగిందని వైద్య శిబిరం నిర్వాహకుడు మునీందర్ రెడ్డి వివరించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలను కొనసాగించేందుకు సంస్థ ప్రతిజ్ఞ చేసిందని చెప్పారు. ఈ వైద్య శిబిరంలో పలువురు వైద్యం వైద్య బృందం, కేర్ ఆస్పత్రి హాస్పిటల్ కి చెందిన పలువురు వాలంటీర్లు పాల్గొన్నారు.

## సర్పంచ్‌గా గెలిపించండి

- గ్రామాన్ని అభివృద్ధి చేస్తా - సర్పంచ్ అభ్యర్థి సిర్ర రామప్ప



**తాండూరు డిసెంబర్ 7 ప్రజాజ్యోతి :** గ్రామ సర్పంచిగా తనను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పరుస్తానని తాండ్ర మండలం ఓగిపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి సిర్ర రామప్ప స్థానిక ఓటర్లను కోరారు. ఆదివారం రోజు గ్రామ పెద్దలతో పాటు పలువురు యువకులతో కలిసి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒకసారి తనకు అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో అల్లపురం జైపాల్, పసన్ గారి వెంకటప్ప, పెద్ద కురువ మల్లప్ప, పలువురు గ్రామ పెద్దలు మహిళలు యువకులు ఉన్నారు.

## ఓగిపూర్ సర్పంచ్‌గా గెలిపించండి

- గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా - సర్పంచ్ అభ్యర్థి ప్రసన్న గారి ఎల్లప్ప



**తాండూరు డిసెంబర్ 7 ప్రజాజ్యోతి :** ఓగిపూర్ గ్రామ ప్రజలందరూ ఏకమై తనను గ్రామ సర్పంచ్ గా ఎన్నుకుంటే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని సర్పంచ్ అభ్యర్థి ప్రసన్న గారి ఎల్లప్ప స్థానిక ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం రోజు పలువురు మహిళలు యువకులతో కలిసి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఎన్నికల అధికారులు కేటాయించిన ఉంగరం గుర్తుకు మీ అందరి అమూల్యమైన ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం తోపాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెడతానని చెప్పారు. గ్రామ ప్రజల జీవనశై లి తనకు తెలుసని దీనికి మీ అందరికి ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని అరులైన అందరికీ అందే విధంగా ఒక సేవకుడిగా పని చేస్తానని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధి కోసమే పని చేస్తానన్నారు. ఈనెల 11న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలలో ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు సుజాత, ఎం భాగ్యమ్మ, జెట్టి శివకుమార్, మాల దశరథ్, వెంకటేష్,మ్యాథరి శాంతప్ప పలువురు మహిళలు, యువకులు ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నారాయణ గెలుపు ఖాయం



**తాండూరు డిసెంబర్ 7 ప్రజాజ్యోతి :** తాండూరు మండలం ఓగిపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ

**బిఆర్ఎస్ పార్టీ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి**

బలపరిచిన మ్యాతరి నారాయణ ను గెలుపును ఎవరు ఆపలేరని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి గుర్తు చేశారు. ఆదివారం రోజు సర్పంచ్ అభ్యర్థి నారాయణను గెలిపించాలని గ్రామంలోని ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు. ఎన్నికల అధికారులు కేటాయించిన కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గ్రామ సర్పంచ్‌గా గెలిపించాలని కోరారు. గ్రామ ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామని చెప్పారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడ ప్రజలకు అందించే విధంగా అన్నివేళలా అందుబాటులో ఉంటామని గుర్తు చేశారు. గ్రామ ప్రజల మద్దతు మాకుంది అని నమ్మకం విశ్వాసం మాలో కలిగిం దని చెప్పారు. ఈనెల 11న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలలో మీ అందరూ కూడా ఓటు హక్కును వినియోగించుకోవడంతోపాటు కత్తెర గుర్తును మర్చిపోదని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు యువకులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.



## ఇంటింటి ప్రచారం నిర్వహించిన పట్లోళ్ల సునీత రంగారెడ్డి

- ప్రచారంలో దూసుకుపోతున్న బిఆర్ఎస్ అభ్యర్థి సునీత రంగారెడ్డి



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి) :** బషీరాబాద్ మండల్ గంగ్వార్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి పట్లోళ్ల సునీత రెడ్డి మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు వేయాలని ఆమె ప్రతి ఒక్కరిని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గంగ్వార్ గ్రామ ప్రజలకు నీటి కొరత చాలా ఉన్నది. మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే వారి సొంత డబ్బులతో వాటర్ ఫిల్టర్ నిర్వహిస్తానని గంగ్వార్ ప్రజలకు ఆమె హామీ ఇచ్చారు. గంగ్వార్ గ్రామము ఇప్పటివరకు క్యాద్గీరా గ్రామ పంచాయతీలు ఉండేది మొదటిసారిగా పంచాయతీ ఏర్పడింది. ఇప్పుడు గ్రామము అభివృద్ధి చేసుకోవడానికి మంచి అవకాశం ఉందని ఆమె అన్నారు. గంగ్వార్ గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చిన ముందుండి రాజకీయ నాయకులతో అధికారులతో చర్చించి సంస్కరిస్తామనీ ఆమె గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఆమె భర్త రంగారెడ్డి రాజకీయాలలో 30 సంవత్సరముల అనుభవము కలిగిన వ్యక్తి అధికారులతో రాజకీయ నాయకులతో సంబంధాలు చాలా ఉన్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# శ్రీ సరస్వతి శిశు మందిర్ పూర్వ విద్యార్థికి అరుదైన గౌరవం...

**పరిగి, డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి) :** కమ్మరి శివరామకృష్ణ చారి వ్యవసాయంలో పోస్ట్ గ్రాడ్యు యేషన్ పూర్తి చేసిన తరువాత ప్రకృతి వ్యవసాయ విధానాలపై పరిశోధన చేస్తూ దీర్ఘాఆయుష్ అనే సంస్థను ప్రారంభించారు. ప్రకృతి వ్యవసాయంలో వృక్షాయుర్వేదం, కృషి పరాశరము ఆధారిత వ్యవసాయపద్దతులపై సేంద్రీయ ద్రావ ణాలపై దీర్ఘాఆయుష్ పరిశోధన జరుపుతోంది. లవీటితో పాటుగా గో ఆధారిత ఉత్పతులు, కలకృతులపై పరిశోధన చేస్తూ, శిక్షణ కూడా ఇస్తుంది. దీర్ఘాఆయుష్ సేంద్రీయ వ్యవసాయ సేవలను గుర్తిస్తూ జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థలో శిక్షణ కేంద్రం కూడా లభించింది. దీర్ఘాఆయుష్ రైతులకు, యువతకు అలాగే గ్రామీణ మహిళలకు సేంద్రీయవ్యవసాయంతో పాటు పంచగవ్య ఉత్పతులపై శిక్షణ ఇస్తుంది. గ్రామీణ వనరులను ఉప యోగించి వ్యవసాయం మరియు ఉత్పతులు చేయడం పర్యావరణ హితమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం దీర్ఘాఆయుష్ లక్ష్యం. ఈ సేవలను గుర్తిస్తూ ఆసియన్ పిజిపిఆర్ సొసైటీ తోపాటు తెలంగాణ వ్యవసాయ ఉద్యోగుల సంఘం హైదరాబాద్ లోని కన శాంతి వనంలో నిర్వహించిన మహా కిసాన్ మేళ లో డిసెంబర్ - 3న శివరామకృష్ణ ప్రకృతి వ్యవసాయ పరిశోధ నకు గాను రైతు రత్న పురస్కారం తెలంగాణ వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతుల మీదుగా అందచేయడం జరిగింది. రైతు రత్న బిరుదు అందుకున్న శివ రామకృష్ణ చారిని పాఠశాల ప్రబంధ కారిని సభ్యులు అలాగే ప్రధాన ఆచార్యులు కె. మల్లేష్ అభినందించారు.









# ఓల్డ్ బోయిన్‌పల్లిలో దుప్పట్లు, బియ్యం పంపిణీ - సేవే ధర్మమని ముద్దం








- కింగ్ ఆఫ్ కింగ్ మినిస్ట్రీ సేవలు అభినందనీయం : కార్పొరేటర్ ముద్దం
- 15 ఏళ్లుగా పేదలకు అండగా కింగ్ ఆఫ్ కింగ్ మినిస్ట్రీ
- దుప్పట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా

**బోయిన్ పల్లి, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి) :** ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో ఆదివారం సేవా కార్యక్రమాలు నిర్వహించబడాయి. హస్మత్‌పేట మోడల్ మార్కెట్ సమీపంలో కింగ్ ఆఫ్ కింగ్ మినిస్ట్రీ అధ్యక్షుడు డాక్టర్ అందె సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుప్పట్లు, రగ్గులు, బియ్యం పంపిణీ కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని పేర్కొన్నారు. గత 15 ఏళ్లుగా కింగ్ ఆఫ్ కింగ్ మినిస్ట్రీ పేద, నిరుపేదలకు అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని తెలిపారు. లెప్రసీ రోగులు, వృద్ధులు, అంధులు, అనాథలకు ప్రతి సంవత్సరం దుప్పట్లు, బియ్యం పంపిణీ చేయడంతో పాటు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఏడాది పొడవునా ఉచిత వైద్య సేవలు అందించడం ఎంతో గొప్ప పని అని ప్రశంసించారు. ఇటువంటి సేవా కార్యక్రమాల్లో తాము కూడా పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. కింగ్ ఆఫ్ కింగ్ మినిస్ట్రీ అధ్యక్షుడు డాక్టర్ అందె సుధాకర్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అన్న మహత్తర భావంతో గత 15 ఏళ్లుగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మదర్ థెరిసా స్పూర్తితో 200 మంది పేద ప్రజలకు సహాయం అందించడానికి మినిస్ట్రీ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు నారాయణ గౌడ్, బాస్కర్, ఫస్టర్లు గొంగొళ్ల సునీల్, కనకం అశోక్, ప్రభు కుమార్, అలాగే కింగ్ ఆఫ్ కింగ్ మినిస్ట్రీ సభ్యులు సంజీష్, సురేష్, మనీష్, ప్రేమ్ కుమార్, మహేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్, ట్రాన్స్‌ఫార్మర్ భద్రత అంశాలపై అధికారులు స్పందించేలా సూచనలు అందించిన కార్పొరేటర్

- అపార్ట్మెంట్ కమిటీ సభ్యులతో సమావేశమైన కార్పొరేటర్ నరసింహ యాదవ్



**బోయిన్ పల్లి, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి) :** ఓల్డ్ బోయిన్ పల్లి 119వ డివిజన్‌లో ఆదివారం ఉదయం కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అపార్ట్మెంట్‌లను సందర్శించారు. ఐస్ ఫ్యాక్టరీ బిల్డింగ్ సమీపంలోని శాంతినికేతన్ కాలనీ శ్రీరామ్ చరణ్ టవర్స్‌కు వెళ్లి అక్కడి నివాసితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అపార్ట్మెంట్ అధ్యక్షులు, కమిటీ సభ్యులు కార్పొరేటర్‌కు శానిటేషన్, క్లీనింగ్ సమస్యలతో పాటు ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచ వేయాలనే అవసరాన్ని వివరించారు. కార్పొరేటర్ నరసింహ యాదవ్ వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ అధ్యక్షులు రామ్మోహన్రావు, సెక్రటరీ కృష్ణమూర్తి, సభ్యులు నరేష్, రాజమౌళి, తిరుపతిరెడ్డి, రజనీకాంత్, నవీన్, అనిల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ శ్రేణులు తీవ్రంగా మండిపడ్డాయి

అంబేద్కర్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం





**బోయిన్ పల్లి, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి) :** ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలోని హస్మత్‌పేట్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద బీజేపీ నేతలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కంటెస్టెడ్ ఎమ్మెల్యే, బీజేపీ జిల్లా ఓబీసీ కార్యదర్శి రుద్రపట్నం మోహన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం బీజేపీ శ్రేణులు పార్టీ జెండాలను చేతబట్టి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ దేశంలో హిందువులకు వ్యతిరేకంగా నడిచే పాలనను తాము సహించబోమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు వ్యతిరేకంగా గోషాలు చేశారు. నిరసన కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంతోష్ గౌడ్, రామకృష్ణ, రఘు, శివ, కపిల్, యశ్వంత్ యాదవ్, లక్ష్మీనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్ పల్లి ముదిరాజ్ సంఘం నూతన కమిటీ

# పరిచయ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్

**బోయిన్ పల్లి, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి) :** బోయిన్ పల్లి ముదిరాజ్ సంఘం నూతన కమిటీ పరిచయ కార్యక్రమం ఆదివారం చిన్న తోకట్టలోని ఎంఆర్ బాంకెట్ హాల్‌లో నిర్వహించారు. ఈ పరిచయ కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా హాజరై కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి భాస్కర్, జాయింట్ సెక్రటరీ సంజీవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బండారి గోవింద్,ట్రెజరర్ రవీందర్, సభ్యులందరికీ శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని, ముదిరాజ్ సంఘం వారు స్థలం సమకూర్చుకుంటే ముదిరాజ్ భవన్ నిర్మాణం చేయిస్తానని అన్నారు. నూతన కమిటీ ముదిరాజ్ సంఘ అభివృద్ధితో పాటు సమాజ సేవ చేస్తూ అందరి ఆదరాభిమానాలు పొందాలని చెప్పారు. ఈ పరిచయ కార్యక్రమంలో ముప్పిడి మధుకర్,పిట్ల నగేష్, ముదిరాజ్ సంఘం ఛైర్మన్ వేణుగోపాల్, సలహాదారులు సత్తయ్య,జగత్ రామ్, అశోక్ కుమార్, మారుతి గౌడ్, ఉత్తరయ్య తదితరులు పాల్గొన్నారు.





# కోరుట్ల సర్కిల్ పరిధిలో భారీ ఫ్లాగ్-మార్చ్

**శాంతియుతంగా గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు పోలీసులు సిద్ధం**
**కోరుట్ల సీఐ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్**
**ఎన్నికల నిర్వహణకు సిద్ధమైన పోలీసు యంత్రాంగం**

కోరుట్ల, డిసెంబర్ 7 ప్రజాజ్యోతి:
గ్రామపంచాయతి ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా శాంతియుత వాతావరణంలో సాగేందుకు కోరుట్ల సర్కిల్ పోలీస్ శాఖ భారీ ఎత్తున ఫ్లాగ్ మార్చ్ నిర్వహించరు. కోరుట్ల సీఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఈ ఫ్లాగ్ మార్చ్‌లో సర్కిల్‌కు చెందిన ఎస్సైలు, పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నాగులపేట, సాంగెం, మోహన్‌రావుపేట్, చిన్నమెట్‌పల్లి,





మధాపూర్ గ్రామాల ప్రధాన వీధులలో పోలీసులు శక్తివంతంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజల్లో భద్రతా నమ్మకం కల్పించారు. ఫ్లాగ్ మార్చ్ సందర్భంగా సీఐ సురేష్ బాబు మాట్లాడుతూ గ్రామ పంచాయతి ఎన్నికలు పూర్తిగా శాంతియుత, నిష్పక్షపాత వాతావరణంలో జరగాలని మా ప్రధాన లక్ష్యం. ఎవరు చట్టం చేతిలోకి తీసుకున్నా కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజలు, యువత, అభ్యర్థులు ప్రతిభావంతంగా, బాధ్యతతో వ్యవహరించాలని కోరుతున్నాంఅని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఎన్నికల నియమాలను ఖచ్చితంగా పాటించాలని, అనధికార ర్యాలీలు, వాహన ర్యాలీలు, మద్యం పంపిణీ, డబ్బు పంచడం వంటి అక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎస్సై చిరంజీవి, కథలాపూర్ ఎస్సై నవీన్ కుమార్ సర్కిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గత అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

**- తాండ్రియాల సర్పంచ్ అభ్యర్థి గడిల లక్ష్మీ గంగాప్రసాద్**

కథలాపూర్, డిసెంబర్ 7(ప్రజాజ్యోతి): తాండ్రియాల గ్రామంలో గతం లో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు బ్యాట్ గుర్తుపై ఓటు వేసి తమను గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి గడిల లక్ష్మీ గంగాప్రసాద్ కోరారు. గతంలో తాను చేసిన అభి వృద్ధి



పనులను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు. గ్రామంలో సీసీ రోడ్లు నిర్మించి అభివృద్ధికి అడుగులు వేశామన్నారు. కరోనా కష్టకాలంలో తాత్కాలిక క్వారంటైన్ సెంటర్లు, కరోనా బాధితులకు అండగా నిలిచామని, కరోనాతో మృతి చెందిన వారి దహన సంస్కరణలు, రోడ్డు వెడల్పుకు అభివృద్ధి, ప్రజల దాహార్తిని తీర్చేందుకు మిషన్ భగీరథ వాటర్ ట్యాంకును నిర్మాణం, వెంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధిని గుర్తించి ప్రజలు ఆశీర్వదించి ఓటు వేస్తే వెంకటేశ్వరస్వామి టెంపుల్ పనులు పూర్తి చేసి కళ్యాణ మహొూత్సవం నిర్వహిస్తామన్నారు. ప్రజలు ఆదరించి బ్యాట్ గుర్తుపై ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## ఆ గ్రామం ఏకగ్రీవం

కొడిమ్యాల,డిసెంబర్ 07,(ప్రజాజ్యోతి):
మండలంలో ఎన్నికల వేడి పెరుగుతున్న తరుణంలో ఒక గ్రామం మాత్రం ఏకగ్రీవానికి మొగ్గు చూపింది. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చింతల్లపల్లి గ్రామంలో జరిగే పంచాయతీ ఎన్నికలు ఈసారి పోటీ లేకుండానే సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు స్థానాలు ఏకగ్రీవమైనట్లు ఎంపీడీఓ స్వరూప తెలిపారు. గ్రామ సర్పంచ్‌గా ఎలుకపల్లి సుమలత,ఉపసర్పంచ్ గా సంగ రాధ,వార్డు సభ్యులందరు ఏకగ్రీవమైనట్లు తెలిపారు. అభ్యర్థుల మధ్య విభేదాలు లేకుండా గ్రామం మొత్తం ఒకే అభిప్రాయంతో నిర్ణయం తీసుకోవడం ప్రత్యేకంగా మారింది. ఎన్నికల హడావిడి మధ్య చింతల్లపల్లి గ్రామం ప్రశాంతంగా ఏకతాభావానికి నిదర్శనంగా నిలిచింది. గ్రామం అభివృద్ధి దిశగా ఐక్యతతో ముందుకు సాగుతుందనే సంకేతంగా చూస్తున్నారు ప్రజలు.




# ఆశీర్వదించండి.. నిస్వార్థంగా అభివృద్ధి చేసి చూపిస్తా

**ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించండి**
**దుంపేట సర్పంచ్ అభ్యర్థి కాయితీ నాగరాజు**

కథలాపూర్, డిసెంబర్7(ప్రజాజ్యోతి):
గ్రామాభివృద్దే లక్ష్యంగా నిస్వార్థంగా మీకు సేవ చేసే భాగ్యం కల్పిస్తే దుంపేట గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళి ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని దుంపేట సర్పంచ్ అభ్యర్థి కాయితీ నాగరాజు కోరారు. ఆదివారం గ్రామంలో



ఇంటింటా తిరుగు తూ ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం, ప్రగతి లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజి వ్యవస్థ పునరుద్దరణ, విద్యుత్ సరఫరాపై దృష్టి అన్ని కూడళ్లలో హైమస్ లైట్లు, వీది దీపాలు, ప్రసిద్ధ దేవాలయం లక్ష్మీనరసింహస్వామి స్వామి దేవాలయం వద్ద లైటింగ్ ఏర్పాటు, సిసి కెమరాల ఏర్పాటు, తాగునీరు, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి, ఉచిత ఆరోగ్య శిభిరాలు, ప్రభుత్వ విద్యపై ప్రత్యేక దృష్టి పాఠశాలను అభివృద్ధి చేయడం, గ్రం థాలయం ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నగదు. పారితోషికాలు, ఉచిత పుస్తకాలు, యువ తకు ఓపెన్ జిమ్. ఏర్పాటు, కుల సంఘా ల అభివృద్ధికి కృషి, అర్హులైన ప్రతి కుటుం బానికి ప్రభుత్వ పథ కాలు అందేలా కృషి, గ్రామ ప్రజల అవస రాలకు వైకుంఠ రథం ఏర్పాటు చేయడం, చొప్పదండి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో గ్రామానికి అవసరమైన నిధులు తీసుకు రావడానికి కృషి చేస్తా అన్నారు. దుంపేట ప్రజలందరు తమ బిడ్డగా, ఒక సేవకునిగా సేవ చేసే అవకాశం కల్పించాలని, అందరికి అందుబాటులో ఉంటు నిస్వార్థంగా పని చేస్తానన్నారు.

# రాగట్లపల్లి సర్పంచ్ ఏకగ్రీవం..

**కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నెత్తెట్లా లస్మయ్య సర్పంచ్ గా ఎన్నికయ్యారు**
**ఆరు వార్డులు ఏకగ్రీవం**

ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి )



ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నెత్తెట్లా లస్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. గ్రామ శాఖ అధ్యక్షులు సిరిపురం నరేందర్ ఆధ్వర్యంలో గ్రామస్తులందరూ కలిసి లస్మయ్య ను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఆరు వార్డులకు వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలిపి శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## సెవాలాల్ తండాలోని యెల్లమ్మ ఆలయంలో 4 సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎస్ఐ గణేష్

ముస్తాబాద్, డిసెంబర్ 7 ( ప్రజా జ్యోతి ):
ముస్తాబాద్ మండలంలోని సేవలాల్ తండాలో ఎల్లమ్మ



టెంపుల్ వద్ద తెలు మద్ది గౌడ సంఘం సహకారం చే నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు నేరాలను నివారించే చర్యల్లో భాగంగా ప్రజలు కూడా తమ ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## చిప్పలపల్లి బెల్ట్ షాప్‌పై దాడి మద్యం స్వాధీనం

ముస్తాబాద్, డిసెంబర్ 7 ( ప్రజా జ్యోతి )
ముస్తాబాద్ పోలీసు స్టేషన్ ఎస్ఐ గణేష్ సూచనల మేరకు



చిప్పలపల్లి గ్రామంలో ఉన్న బెల్ట్ షాప్‌పై పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో నారాయణపురం చంద్రం వ్యక్తి వద్ద నుండి 10.440 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. చంద్రంపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. బెల్ట్ షాప్‌లలో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు, కేసులు తప్పవని ఎస్ఐ గణేష్ హెచ్చరించారు.

## చెక్కపల్లిలో కాంగ్రెస్ బలపరిచిన అడ్డిక లక్ష్మీ శ్రీనివాస్ ప్రచారం

వేములవాడ,డిసెంబర్ 7: (ప్రజాజ్యోతి:)
వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల ప్రచారం హెూరాహెూరీగా సాగుతోంది. అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అడ్డిక లక్ష్మీ శ్రీనివాస్. తనదైన శైలిలో, దూకుడుగా ప్రచారాన్ని నిర్వహించడంతో గ్రామంలో ఆయనకు అపూర్వ స్పందన లభిస్తోంది. స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ, పరిష్కార మార్గాలను వివరిస్తూ ఆయన ముందుకు సాగుతుండగా, గ్రామస్తులు స్వచ్ఛందంగా తరలివచ్చి బ్రహ్మరథం పడుతున్నారు. తన ప్రచారంలో అడ్డిక లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి. చెక్కపల్లి గ్రామం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపైనే దృష్టి సారించారు. గ్రామ సమస్యలు





తీరాలంటే, గ్రామం అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీ అభ్యర్థికే ఓటు వేయాలని ఆయన గ్రామస్తులను అభ్యర్థిస్తున్నారు. అడ్డిక లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి .చేపట్టిన ప్రచార కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. వృద్ధులు, యువకులు, మహిళలు అని తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొని, కాంగ్రెస్ అభ్యర్థికి జై కొట్టారు. ఈ అనూహ్య స్పందన చూస్తుంటే, చెక్కపల్లి సర్పంచ్ ఎన్నిక ఏకపక్షంగా ఉంగరం గుర్తు వైపు మొగ్గు చూపుతున్నట్టుగా విశ్లేషకులు భావిస్తున్నారు. అడ్డిక లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి. ప్రచార దూకుడు, గ్రామస్తుల ఉధృత మద్దతుతో చెక్కపల్లి లో ఆయన విజయం నల్లేరుపై నడకే అని కాంగ్రెస్ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 7( ప్రజాజ్యోతి):
జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు ర్యాండమైజేషన్ విధానంలో ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఈ ప్రక్రియ నిర్వహించారు. అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై అడిషనల్



కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వారీగా రాండమైజేషన్లో పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు పేర్కొన్నారు. ర్యాండమైజేషన్ లో పోలింగ్ అధికారులు(పీవో- ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ) 1255, ఇతర పోలింగ్ అధికారులు (ఓపివో )1773లను కేటాయించినట్లు తెలిపారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పూర్తి నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లను జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ కలెక్టర్ కు వివరించారు.

# గెలుపు బాటలో రాధాకృష్ణ

కథలాపూర్, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి):
కథలాపూర్ మండలం కలికోట గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ సర్పంచ్ గా అంబటి రాధ కృష్ణ గెలుపు బాటగా ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆశీస్సులతో సర్పంచ్ బరిలో ఉన్నారు. ఆదివారం స్థానికులతో కలిసి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.



గ్రామస్తులతో కలిసి వాడ వాడలా తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపిస్తే ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో గ్రామానికి అత్యధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేసి ఉత్తమ గ్రామ పంచాయ తీగా తీర్చిదిద్దుతానని ఆయన తెలిపారు. అందుబాటులో ఉండి సేవ చేస్తానని ప్రజలకు భరోసా కల్పిస్తూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని కలిసిన ఏకగ్రీవ వార్డు సభ్యులు

జగిత్యాల అర్బన్, డిసెంబర్07, ప్రజజ్యోతి
జగిత్యాల అర్బన్ మండలం మోతే గ్రామానికి చెందిన పిట్ట పద్మ ,చందు ఒకటో వార్డ్ మెంబర్ గా మానుక లత రాములు నాలుగవ



వార్డు మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నిక కాగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవగా వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు ఎమ్మెల్యే .ఈ కార్యక్రమంలో నాయకులు నక్కల రవీందర్ రెడ్డి రాజేశ్వర్ రెడ్డి జుంబర్తి శంకర్ రాజశేఖర్ రెడ్డి మండల పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిక్షణం మీకోసం పనిచేస్తా..

**ప్రచారంలో దూసుకువెళ్తున్న భైర బ్రదర్స్**

కథలాపూర్, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి):
కథలాపూర్ మండలం చింతకుంట సర్పంచ్ అభ్యర్థిగా భైర మల్లేష్ యాదవ్ బరిలో ఉన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆశీర్వాదంతో గ్రామానికి అత్యధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి



పనులు చేసి ఉత్తమ గ్రామ పంచాయ తీగా తీర్చిదిద్దుతానని అన్నారు. ప్రతిక్షణం తమ సొంత ఇంటి బిడ్డగా అండగా ఉంటానని పేర్కొన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఫుట్ బాల్ కు ఓటు వేయాలని ఓట్లర్లను అభ్యర్థిస్తూ ఆయన ప్రచారంలో పాల్గొన్నారు. గతంలో ఆయన భార్య హేమలత మహిళా సర్పంచిగా నిరుపేద ప్రజలకు సేవలు అందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పించాలని, ప్రతిక్షణం ఊరికి అందుబాటులో ఉండి అభివృద్ధికి కృషిచేస్తానని పేర్కొన్నారు. ఊరిలో ఏసమస్య వచ్చినా సొంత ఇంటి బిడ్డగా సైనికుడిగా ముందుంటానని ఆయన ప్రతిజ్ఞ చేశారు. ఆయన వెంట కాటిపెల్లి భూమారెడ్డి, చెదలు సత్యనారాయణ, భైరదేవ్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీలో మహాత్మా జ్యోతిబాపూలే పూలే కళాశాల ఎల్లారెడ్డిపేట విద్యార్థులు

ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 7( ప్రజా జ్యోతి )
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే కళాశాల ఎల్లారెడ్డిపేట విద్యార్థులు కబడ్డీ స్టేట్ లెవెల్ కి సెలెక్ట్ అయ్యారు వారిని 6 ,7 ,8 తేదీలలో రాష్ట్రస్థాయిలో మహబూబ్నగర్ జిల్లాలోని జరిగే కబడ్డీ పోటీలను ఆడనున్నట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ హనుమంత రెడ్డి తెలిపారు .వారిని కళాశాల ప్రిన్సిపాల్ వీర ప్రభాకర్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## వెంకటాపురంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి తరపున, ప్రచారంలో పాల్గొన్న, ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ కమిటీ



**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి** మండలం పరిధిలో వెంకటాపురం గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన బొగ్గులు గోవర్ధన్ రెడ్డి తరపున ఆదివారం మండల కమిటీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఓట్లు అభ్యర్థించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మధిర ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ అయిలూరు వెంకటేష్ రెడ్డి వెంకటాపురం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణా రెడ్డి వెంకటాపురం మాజీ సర్పంచ్ బొగ్గు లక్ష్మీ మండల కాంగ్రెస్ నాయకులు క్రిమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ మండల అధ్యక్షులు, కర్నాటి సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ గ్రామ నాయకులు మండల కాంగ్రెస్ నాయకులు మేకల రమేష్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొగ్గుల సత్యనారాయణ రెడ్డి తెలుగుదేశం నాయకులు వేములు వెంకటేశ్వరరావు , కుంపటి రమేష్ కొరకుప్పల వెంకయ్య చెరుకు మేలు బాలస్వామి, తదితర గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ట్రస్మ అధ్యక్ష, కార్యదర్శులుగా కిరణ్ ప్రసన్నన్





**తల్లాడ డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి న్యూస్):** ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం(ట్రస్మ) సర్వసభ్య సమావేశం నాగులవంచ శ్రీ ఆదర్శ హై స్కూల్ లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్మ జిల్లా అధ్యక్షుడు గుర్రం కాంతారావు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రైవేటు పాఠశాలలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి అన్నారు. ప్రాథమిక పాఠశాలల రెన్యువల్ గుర్తింపు కూడా 10 సంవత్సరాలకు పెంచాలన్నారు. ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను జిల్లా కలెక్టర్ , విద్యా శాఖ అధికారి , జిల్లా రవాణా శాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశానికి చింతకాని, బోనకల్, వైరా , కొణిజర్ల, తల్లాడ ఏన్కూరు మండలాలకు చెందిన ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైరా డివిజన్ ట్రస్మ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ట్రస్మా డివిజన్ అధ్యక్షుడిగా నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయానికి చెందిన బోడేపూడి కిరణ్, ప్రధాన కార్యదర్శిగా తల్లాడ యూనివర్సల్ విద్యాలయానికి చెందిన టి కె. ప్రసన్నన్, ట్రెజరర్ గా జె.నరసింహారావు, జాయింట్ సెక్రటరీగా మారిమ్యాక్యురీలేట్ కరెస్పాండంట్ యమునా దాస్, గౌరవాధ్యక్షుడుగా పల్లిపాడు కు చెందిన ఎన్. మాధవరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఏన్కూర్ సాయి విద్యానికేతన్ కు చెందిన ఇంద్రారెడ్డి, ఈసీ మెంబర్గా వీరపనేని మల్లికార్జునులను ఎన్నుకున్నారు. ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని నూతన సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్మ జిల్లా బాధ్యులు సంక్రాంతి రవికుమార్, కొట్టగిరి ప్రవీణ్,పోతినేని భూమేష్, ఠాగూర్ విద్యాలయం కరెస్పాండంట్ రవి, ఉమాశంకర్ ఉమా , మల్లెంపాటి రంజిత్ తో పాటు ఆరు మండలాల ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు హాజరయ్యారు.

## రఘునాథపాలెం మండలం పంచాయతీలో విస్తృత పర్యటన చేపట్టాన: తుమ్మల యుగేందర్













**రఘునాథపాలెం ప్రజా జ్యోతి** రఘునాథపాలెం మండల పరిధిలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ రోజు రాష్ట్ర యువజన నాయకులు డాక్టర్ శ్రీ తుమ్మల యుగంధర్. విస్తృత పర్యటన చేపట్టారు.తుమ్మల యుగంధర్ కే.వి. బంజారా, రజబ్ అలీ నగర్, ఎన్.వి. బంజార, మూలగూడెం, పంగిడి, ఇర్లపూడి, బాధ్యతండ, పాపటపల్లి, జీ.కే. బంజార, వీ.ఆర్. బంజార, చిమ్మపూడి, కోటపాడు, కోయచెలక వంటి గ్రామాలను సందర్శిస్తూ, గ్రామస్థులతో మాట్లాడినారు. ఈ పర్యటనలో ఆయన అభ్యర్థులు, పార్టీ కార్యకర్తలతో పాటు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ తుమ్మల యుగంధర్ గారు రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా రైతుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రస్తావిస్తూ, రైతు బరోసా, తు బీమా, కల్యాణలక్ష్మి, శాదీముబారక్ ఆహార భద్రత కార్డులు/రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణి వంటి పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని తెలిపారు.అభ్యర్థులు ప్రజల మద్దతు పొందడానికి ఈ పథకాలను ఇంటింటికీ చేర్చి, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలంటూ సూచించారు. ప్రజలు తమ ఓటుతో అభివృద్ధికి మద్దతు ఇవ్వాలని, సత్యనిష్ఠతో పనిచేసే నాయకులను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఇంకా మాట్లాడుతూ రఘునాథపాలెం మండలాన్ని సస్యశ్యామలంగా మార్చే లక్ష్యంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గా కంకణం కట్టుకున్నారని చెప్పారు. ఆయన నాయకత్వంలో రఘునాథపాలెం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ప్రారంభమై, బీడు భూములను పచ్చని పొలాలుగా మారుస్తోందని వివరించారు. ఈ ప్రాజెక్టు రైతుల జీవితాల్లో ఆర్థిక స్థిరత్వం తీసుకొచ్చే ప్రగతిశీల అడుగు అని ఆయన పేర్కొన్నారు. తుమ్మల కుటుంబం ఖమ్మం ప్రజల అభివృద్ధి కోసం మూడు తరాలుగా అంకితభావంతో సేవలందిస్తోందని, ప్రజల ఆశీర్వాదాలతో ఈ సేవా యజ్ఞం మరింత బలంగా కొనసాగుతుందని అన్నారు.

## దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత గాన గాంధర్వుడు ఘంటసాల: కొత్వాల శ్రీనివాసరావు



**పాల్వంచ(టౌన్),డిసెంబర్07(ప్రజా జ్యోతి):** భారత కళా ప్రపంచంలో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత గాన గాంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాల్లో చాటి చెప్పిన అపర గాయకుడని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అభివరి ంచారు. ఘంటసాల 103వ జయంతి సందర్భంగా కాసిం మెగా ఈవెంట్స్, వెంకటేశ్వర కళానాట్యమండలి, పాల్వంచ కళాకారుల ఆధ్వర్యంలో ఆదివారం ఘంటసాల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడాయి. ఈ కార్యక్రమాన్ని కొత్వాల శ్రీనివాసరావు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరాణిక, సామాజిక, జానపద గీతాలకు ప్రాణం పోసిన ఘంటసాల గాత్రం తెలుగు సంగీతసాహిత్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసిందని,ఆయన వంటి గాయకులు తెలుగు సంస్కృతికి ఆభరణమని తెలిపారు.ఘంటసాల ప్రభావం, ఆయన సంగీత వారసత్వం తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్, రిటైర్డ్ ఏడీఈ వై. వెంకటేశ్వరరావు, షేక్ కాసిం, షేక్ బాషా, సైదులు, రసూల్, మౌలా తదితరులు పాల్గొన్నారు.

## చల్లగుళ్ల కుటుంబానికి డాక్టర్ మట్టా పరామర్శ



**సత్తుపల్లి డిసెంబర్07(ప్రజా జ్యోతి)** పట్టణంలోని కాకర్లపల్లి రోడ్డు కు చెందిన చల్లగుళ్ళ నారాయణరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినారు. ఆదివారం ఆయన దశదినకర్మ కావటంతో రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని,కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో చల్లగుళ్ల నరసింహారావు, గాదె చెన్నారావు,గ్రాండ్ మౌలాలి,పువాళ్ళ ఉమా,కంచర్ల రమేష్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# పారిశ్రామికవాడలో "హ్యాట్రిక్ దిశగా 'చందు' పయనం

– ప్రజా సేవే లక్ష్యంగా సర్పంచ్‌గా బరిలోకి – సర్పంచ్‌గా చేసిన అభివృద్ధి స్థానికతే అతని బలం.. బలగం – ఎన్నికల ప్రచారంలోనూ ముందంజ





**బూర్గంపహాడ్, డిసెంబర్ 7 ప్రజాజ్యోతి :** పంచాయతీ పోరులో పారిశ్రామిక వాడలో హ్యాట్రిక్ దిశగా చందు పయనం కొనసాగుతోంది. సారపాక ప్రాంతానికి సుపరిచితుడుగా ఉన్న దారావత్ చందునాయక్ ముచ్చటగా మూడోసారి పంచాయతీ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా సర్పంచ్ స్థానానికి పోటీ చేస్తున్నారు. 2006లో తొలిసారిగా సర్పంచ్ గా ఎన్నికై 2011, 2013 నుంచి 2018 వరకు పనిచేశారు. సుమారు ఏడేళ్ల తర్వాత పారిశ్రామిక వాడ సారపాకలో పంచాయతీ పోరు జరుగుతుండటంతో మూడోసారి ముచ్చటగా పోటీచేసేందుకు నామినేషన్ వేసి ఎన్నికల బరిలో తన సత్తా చాటేందుకు సన్నద్ధమయ్యారు.

**ప్రజాసేవే లక్ష్యంగా తండ్రిబాటలోనే..**

తండ్రికి తగ్గ తనయుడిగా చందు నాయక్ కు ఈ ప్రాంతంలో ఎంతో పేరుంది. చందు నాయక్ తండ్రి దరావత్ రాజు సారపాక పంచాయతీ సర్పంచ్ గా రెండు దశాబ్దాల పాటు పనిచేసి ఆ సమయంలో అన్ని వర్గాల ప్రజల ప్రేమాభిమానాలను సంపాదించుకున్నారు. తన తండ్రి చూపిన బాటలోనే చందు నాయక్ కూడా 2008లో తొలిసారి సర్పంచ్ గా ఎన్నికై ఆనాటి నుంచి రెండు పర్యాయాలు ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషిచేశారు. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యం ఒకవైపు తన తండ్రి చూపిన మార్గంలో నడుస్తూ ప్రజల బాగోగులు చూడాలన్న తపన మరోవైపు వెరసి సర్పంచ్ చేశాయని ఆయన ఎన్నోసార్లు తన మాటల్లో చెప్పారు.

**స్థానికత, చేసిన అభివృద్దే బలం..**

చందు నాయక్ సారపాక సర్పంచ్ గా పనిచేసిన కాలంలో చేసిన అభివృద్ధి, స్థానికంగా ఉండటంతో ప్రజలకు ఆయనపై ప్రేమాభిమానాలే మూడోసారి సర్పంచ్ గా గెలిపిస్తాయన్నది బహిరంగ సత్యం. ఇటీవల బంజారాల బహిరంగ సభలో నాలుగు వేల మందితో భారీ ప్రదర్శన చేయడమే కాకుండా స్థానికులు ముద్దు... బయటి వ్యక్తులు వద్దు.. అని చేసిన ఆయన నినాదం ఇప్పుడు ఈ ప్రాంత ప్రజల చెవుల్లో మారుమోగుతుండటంతో మూడోసారి సర్పంచ్ గా ఎన్నికల బరిలో ఉన్న చందు నాయక్ విజయాన్ని మరోసారి దక్కేలా చేస్తుంది. తనకు ఎంతమంది పోటీకి వచ్చినా... ఎవరెన్ని కుయుక్తులు, పన్నాగాలు పన్నినా,ఎవరెంత మంది కూటములుగా ఏర్పడినా ప్రజల ఆదరాభిమానాలు, వారి ఆశీర్వాదం ఉన్నంత వరకు చందు విజయాన్ని ఎవరూ ఆపలేరన్న ధీమా ఆయనలో వ్యక్తమవుతోంది.

**గెలుపు దిశగా 'చందు' ఎన్నికల ప్రచారం..**

తాజాగా ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో పాటు ఎన్నికల ప్రచారం ప్రారంభం కావడంతో పారిశ్రామిక వాడలో చందు నాయక్ అన్ని పార్టీల అభ్యర్థుల కన్నా గెలుపు దిశగా ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా చేపట్టారు. ప్రతిరోజూ చందు నాయక్ గెలుపే లక్ష్యంగా అయన అనుచరులు, కుటుంబం భారీ ఎత్తున(డప్పు వాయిద్యాలు, మేళ్ళతాళాలు) చేస్తున్న ప్రచారంతో ప్రజల్లో ఆయనకు మద్దతు మరింత పెరుగుతోంది.

**ప్రజాసేవ చేయడమే నా లక్ష్యం... దారావత్ చందునాయక్ (సర్పంచ్ అభ్యర్థి, సారపాక)**

పారిశ్రామిక వాడగా పిలవబడే సారపాక పంచాయతీ ప్రజలకు సేవ చేయడమే నా ఆశయం. ఇప్పటికే రెండు దఫాలు సర్పంచ్ గా పనిచేసి ఐటీసీ మెడలు వంచి సీఎస్ఆర్ నిధులు తీసుకువచ్చి సారపాకను ఆ రోజుల్లోనే అభివృద్ధి చేశాను. ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు ఐటీసీ నుంచి సీఎస్ఆర్ నిధులు పెద్ద మొత్తంలో తీసుకువచ్చి ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛగా ఉన్న వంద పడకల ఆసుపత్రిని నిర్మించడమే కాకుండా అష్ట సూత్ర పథకానికి శ్రీకారం చుడుతూ సారపాక అభివృద్ధికి కృషిచేస్తాను. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతాను. స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్ స్థానానికి పోటీచేస్తున్న తన ఎన్నికల గుర్తు బ్యాటు పై ఓటర్లు ఓటువేసి ఆఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుకుంటున్నా.

## గెలిపిస్తే అందరికీ అండగా ఉంటా

– కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గొడ్ల కిసింది





**తల్లాడ, డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి న్యూస్):** గెలిపిస్తే గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తల్లాడ మండల అన్నారుగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గొడ్ల కిసింది అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కృషితో గ్రామాన్ని అభివృద్ధి పదంలో నిలుపుతానన్నారు. గ్రామ నాయకుల సహకారంతో ముందుకు పోతానన్నారు.

## కేశవపురం గ్రామపంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా అజ్మీరా అంజలి పునం బాయి



**పాల్వంచ(టౌన్), డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి)** గ్రామపంచాయతీ ఎన్నికల హోరాహోరీ పోటీలో కేశవపురం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజ్మీరా అంజలి పునం బాయి రంగంలోకి దిగడంతో స్థానిక రాజకీయాలు మరింత వేడెక్కాయి. కేశవపురం గ్రామపంచాయతీ నుండి కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా అజ్మీరా అంజలి పునం బాయి బరిలో నిలవడం గ్రామస్థాయిలో విశేష చర్చనీయాంశమైంది.గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమె సామాజిక సేవా కార్యక్రమాలు,ప్రజలతో నిత్యం ఉండే అనుబంధం ఈ ఎన్నికల్లో ప్రధాన బలంగా మారాయి.గ్రామ ప్రజల్లో పునం బాయికు ఉన్న బలమైన ఆదరణ నేపథ్యంలో ఈసారి భారీ మెజార్టీతో గెలుపు ఖాయం అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. "గుర్తు తెలుసుకో, గుర్తు గుత్తుంచుకో ం అజ్మీరా అంజలి పునం బాయి గుర్తు ఉంగరం " అంటూ గ్రామస్థులు ప్రజలకు పిలుపునిస్తున్నారు. అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తు పై వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని కేశవపురం గ్రామ ప్రజలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## జాగృతి జనం బాట విజయవంతం చేద్దాం

– రెండు రోజులు జిల్లాలో కల్వకుంట్ల కవిత పర్యటన

– తెలంగాణ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లకావత్ రూప్ సింగ్



**కొత్తగూడెం డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ నెల 18, 19వ తేదీన తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జిల్లాలో జరిగే జనం బాట కార్యక్రమాన్ని సబ్బండ వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లకావత్ రూప్ సింగ్ కోరారు. ఆదివారం కొత్తగూడెం పట్టణంలో నిర్వహించిన తెలంగాణ జాగృతి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు జాగృతి ఆధ్వర్యంలో జనం బాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రెండు రోజులపాటు జిల్లా వ్యాప్తంగా కల్వకుంట్ల కవిత పర్యటిస్తారని అన్నారు. జనం బాట కార్యక్రమంలో ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా అధ్యక్షుడు డి.వీరన్న, రాష్ట్ర కార్యదర్శి పవన్ నాయక్, కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి జగదీష్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు లకావత్ సురేష్ , ఆటో విభాగం జిల్లా అధ్యక్షుడు రాంబాబు ఆదినారాయణ, రైతు విభాగం జిల్లా అధ్యక్షులు, కట్ట సాంబశివరావు, లాలు ఖలీల్, భాగ్యలక్ష్మి, విజయ, సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ బియ్యం స్వాధీనం..

**తల్లాడ, డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత మిట్టపల్లి గ్రామంలోని మీర్జా గిలానీ బేగ్ అనే వ్యక్తి ఇంట్లో పేదలకు సబ్సిడీ కింద ఇచ్చే (40) క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గుర్తించి నిందుతుడిని అదుపులోకి తీసుకున్నట్లు మరో వ్యక్తి మీర్జా ముషారఫ్ పరారీఉన్నట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ తెలిపారు. రేషన్ బియ్యం విలువ 1,36,000ఉంటుందని తెలిపారు. తదుపరి చర్యల నిమిత్తం తల్లాడ పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు.

# హైదరాబాద్‌లో రోడ్డుకు ట్రంప్ పేరు..

మొదటిపేజీ తరువాయి..

సీఎం రేవంత్ రెడ్డి మరో కీలక ప్రతిపాదనను సిద్ధం చేశారు. ప్రపంచంలోనే తొలిసారిగా, హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయం ముందు నుంచి వెళ్లే ప్రధాన రహదారికి అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరుతో "డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ" అని నామకరణం చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనపై కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖకు, అలాగే అమెరికా రాయబార కార్యాలయానికి తెలంగాణ ప్రభుత్వం త్వరలో లేఖ రాయనుంది. ఇటీవల ఢిల్లీలో జరిగిన యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరమ్వార్షిక సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనకు అనుగుణంగా, హైదరాబాద్‌లోని మరికొన్ని ముఖ్య రహదారులకు అంతర్జాతీయ దిగ్గజ కంపెనీల పేర్లు పెట్టాలని యోచిస్తున్నారు. ఈ జాబితాలో గ్లోబల్ టెక్ దిగ్గజం గూగుల్ సేవలను గుర్తిస్తూ ఒక ముఖ్య రహదారిని "గూగుల్ స్ట్రీట్" అని ప్రకటించేందుకు ప్రణాళికలు రూపొందించారు. అంతేకాక, మైక్రోసాఫ్ట్ రోడ్ మరియు విప్రో జంక్షన్ వంటి పేర్లను కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం. ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపిన ప్రముఖ వ్యక్తులు, ప్రముఖ కంపెనీల పేర్లను రహదారులకు పెట్టడం ద్వారా వారికి తగిన గౌరవం ఇవ్వడంతో పాటు, హైదరాబాద్‌కు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. అలాగే, ఆ రోడ్లపై ప్రయాణించే వారికి ఇది స్ఫూర్తిమంతంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో ఈ వినూత్న ప్రతిపాదనను ముఖ్యమంత్రి తీసుకొచ్చారు. రోడ్లకు అంతర్జాతీయ దిగ్గజాల పేర్లు పెట్టడం ద్వారా హైదరాబాద్‌ను గ్లోబల్ బిజినెస్ హబ్‌గా మరింత బలోపేతం చేయాలనేది ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది.

# రేపు 'విజయ్ దివస్'..

మొదటిపేజీ తరువాయి..

జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ మేరకు ఆదివారం పార్టీ నాయకులతో సమావేశమైన కేటీఆర్, ప్రతి నియోజకవర్గ,



మండల, మున్సిపాలిటీ స్థాయిలో సంబరాలు చేపట్టాలని ఆదేశించారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో డిసెంబర్ 9 ఒక మైలురాయి అని, ఆ రోజును ప్రజలందరూ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం కేసీఆర్ 2009 నవంబర్ 29న నిరాహార దీక్ష ప్రారంభించగా, తీవ్రమైన ఉద్యమ ఒత్తిడి నేపథ్యంలో 10 రోజుల తర్వాత డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ చారిత్రక నేపథ్యాన్ని స్మరించుకుంటూ వేడుకలు జరపాలని కేటీఆర్ తెలిపారు. "తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం చేసిన పోరాట ఫలితాలు మనకు గర్వకారణం. దీక్ష ద్వారా సాధించిన విజయాన్ని జరుపుకుందాం" అని ఆయన అన్నారు. ఈ వేడుకల నిర్వహణ కోసం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తోంది. పార్టీ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ వేడుకలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని పార్టీ నాయకులు భావిస్తున్నారు.



# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లక్ష్యం ఏమిటి?

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన 'తెలంగాణ రైజింగ్ సమ్మిట్' 2025 ద్వారా తన విజన్‌ను ప్రపంచానికి తెలియజెప్పే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. 2047 నాటికి మన దేశం స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాల్లోకి అడుగుపెట్టనుంది. ఈ సమ్మిట్ ద్వారా 2047 నాటికి ఆర్థిక లక్ష్యాలను ఎలా చేరుకోనుందో అన్న రోడ్‌మ్యాప్‌ను ప్రభుత్వం ప్రకటించనుంది. ఆర్థిక, పర్యావరణ రంగాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శప్రాయమైన రాష్ట్రంగా నిలబెట్టడం ఈ విజన్ యొక్క ప్రధాన లక్ష్యం. 2047 నాటికి రాష్ట్ర స్థూల ఉత్పత్తి విలువను %వి%3 ట్రిలియన్ డాలర్లకు చేర్చడం. ఇది భారతదేశం యొక్క అంచనా జీడీపీలో దాదాపు 10% వాటాకు సమానం. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి, ప్రభుత్వం 'టీఎస్ వృద్ధి దార్శనిక పత్రం' ను ఈ సమ్మిట్‌లో ఆవిష్కరించనుంది. అయితే, ఇప్పటికే ఆయా వేదికలపై సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు ఈ %వి%3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకోవాలంటే ఏం చేయాలన్న అంశాలను ప్రస్తావిస్తున్నారు. 2047 వరకు సంవత్సరానికి 13% నుండి 14% స్థిరమైన వృద్ధిని సాధించడానికి తీసుకోవాల్సిన చర్యలను ఈ దార్శనిక పత్రంలో వివరించనున్నారు. పారిశ్రామిక అభివృద్ధితో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి నికర సున్నా ఉద్గారాలు ( కలిగిన రాష్ట్రంగా మార్చడం ప్రధాన లక్ష్యం. ప్రభుత్వం తెలంగాణ గ్రీన్ ఫైనాన్స్ పాలసీ 2025 ను రూపొందిస్తోంది. అలాగే, పట్టణ ప్రాంతాలలో ఎలక్ట్రిక్ వాహనాల వాడకాన్ని పెంచడానికి ఏర్పాట్లు చేస్తోంది. పారిశ్రామిక ప్రాంతాలలో శుభ్రమైన ఇంధన ఉత్పత్తిని ప్రోత్సహించడానికి భారీ రాయితీలను ప్రకటిస్తోంది. దేశంలో పర్యావరణ సమతుల్యతలో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు మార్గదర్శిగా నిలబెట్టడం మరో లక్ష్యంగా చెప్పవచ్చు. మహిళా సాధికారతను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతా అంశంగా తీసుకుంది. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2047 నాటికి రాష్ట్రంలో మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలన్నది ప్రధాన లక్ష్యం. ఇందు కోసం, ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న స్వయం సహాయక బృందాల నెట్‌వర్క్‌ను ఆధునిక టెక్నాలజీ, మార్కెటింగ్, లిలిఫైనాన్షియల్ టెక్నాలజీ తో అనుసంధానించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇందు కోసం మెగా 'ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్ ఫెసిలిటేషన్ సెంటర్ ' ను ఏర్పాటు చేశారు. వీ హబ్ ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయనున్నారు. తెలంగాణ గ్లోబల్ రైజింగ్ సమ్మిట్ - 2025 లో ఇది కూడా ప్రధాన




లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం నిర్దేశించుకుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ సమ్మిట్ ద్వారా తాను పెట్టుకున్న ఈ మెగా-గోల్స్‌ను సాధించడానికి తన వృద్ధి వ్యూహాన్ని మూడు ముఖ్య స్తంభాలపై కేంద్రీకరించినట్లు అధికారులు చెబుతున్నారు. 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని తెలంగాణ రాష్ట్రం సాధించడానికి, రాష్ట్రంలో నైపుణ్యం కలిగిన మానవ వనరులు చాలా అవసరం. అంచనాల ప్రకారం, మానవ వనరుల వృద్ధి రేటును ప్రస్తుత స్థాయి కంటే దాదాపు 1.75 రెట్లు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అంతర్జాతీయ స్థాయిలో నైపుణ్యం కలిగిన మానవ వనరులను సృష్టించడం ఇందులో ముఖ్యమైన అంశం. క్వాంటమ్ టెక్నాలజీ, కృత్రిమ మేధస్సు (%ూ×%) వంటి భవిష్యత్ రంగాలకు అవసరమైన నిపుణుల తయారీ శిక్షణ కోసం అదనపు నిధులను కూడా ప్రభుత్వం కేటాయించింది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో డేటా ఆధారిత నిర్ణయాలు ఇందులో ప్రధానమైనవి. ప్రభుత్వ విధానాల రూపకల్పన, వాటి అమలు విధానంలో డేటా అనలిటిక్స్, కృత్రిమ మేధస్సు వినియోగాన్ని గణనీయంగా పెంచడం కూడా ఇందులో భాగమే. అన్ని ప్రభుత్వ విభాగాల నుండి వచ్చే డేటాను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, పారదర్శకతతో కూడిన, వేగవంతమైన నిర్ణయాలు తీసుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. దీని వల్ల భూ రికార్డులు, ఆరోగ్య సేవలు, ప్రభుత్వ రాయితీలు వంటి కీలక రంగాలలో వనరుల పంపిణీ, ఆయా సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు అందించేందుకు ఉపయోగపడుతుంది. అన్ని రంగాలలో సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారాను, పారిశ్రామిక యూనిట్లలో ఆటోమేషన్ - డిజిటలైజేషన్ ద్వారా ఉత్పాదకతను పెంచడం మరో కీలకాంశం. రాష్ట్రాన్ని %వి%3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే లక్ష్యానికి, పెట్టుబడులుమూడవ అత్యంత ముఖ్యమైన చోదక శక్తిగా ప్రభుత్వం గుర్తించింది. విజన్ డాక్యుమెంట్ ప్రకారం, ప్రస్తుత వృద్ధిరేటుతో రాష్ట్రం సాగితే 2047 నాటికి రాష్ట్రం కేవలం %వి%1.2 ట్రిలియన్ల జీఎస్‌డీపీని మాత్రమే చేరుకోగలదు. %వి%3 ట్రిలియన్ల వ్యవస్థగా మన ఆర్థిక వృద్ధి సాగాలంటే పెట్టుబడులను, పొదుపు రేటును భారీగా పెంచాల్సి ఉంది. ఈ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రూపకల్పన చేసింది. ఇప్పటికే తెలంగాణ సర్కార్ ఈ సమ్మిట్‌ను దిగ్విజయంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది.

# 25 మంది అగ్నికి ఆహుతి

మొదటిపేజీ తరువాయి..

మృతుల కుటుంబాలకు రూ. 2లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు రూ. 50వేల చొప్పున పరిహారం చొప్పున కేంద్రం ప్రకటించింది.



క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అయితే.. క్లబ్ లో ఈ ఘటనకు కొన్నినిముషాల ముందు ఒక మహిళ బెల్లీ డ్యాన్స్ చేస్తుంది. షోలే మూవీలోని పాటకు ఆమె అదిరిపోయే స్టెప్పులు వేస్తుంది. ఆమె డ్యాన్స్ కు టూరిస్టులు, అక్కడకు వచ్చిన వారు బాగా ఎంజాయ్ చేస్తున్నారు. ఆమె తన బెల్లీని తిప్పుతు అందరికి తనవైపుకు ఆకర్శించుకుంటుంది. ఇంతలో హెూటల్ రూఫ్ కు మంటలు అంటుకున్నాయి. వెంటనే పొగలు రావడంతో అక్కడి నుంచి అందరు బైటకు పారిపోయారు. కానీ కొంత మంది మంటల్లో చిక్కుకుని పోవడం వల్ల 25 మంది మంటల్లో కాలిపోయారు. చాలా మంది పొగ కారణంగా ఊపిరి ఆడక చనిపోయినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంపై ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అయితే.. యువతి బెల్లీ డ్యాన్స్ కు చెందిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారింది.

# రేవంత్ రెడ్డికి బండ కట్టి రంగనాయక సాగర్‌లో పడేస్తా

మొదటిపేజీ తరువాయి..

ఒకవేళ నువ్వు తేలితే కాళేశ్వరం కూలినట్టు" అంటూ హరీష్ రావు సంచలన సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి తప్పుడు మాటలు మానుకోవాలని, నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదని హరీష్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చిన్నకోడూరు మండల కేంద్రంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడారు. ముఖ్యంగా, మొక్కజొన్న రైతులకు చెల్లించాల్సిన బకాయిలు, రైతు సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టారు. హరీష్ రావు మాట్లాడుతూ, చిన్నకోడూరు ప్రాంతంలో 450 మంది రైతులకు దాదాపు 59 రోజులుగా రూ. 45 కోట్లు బకాయిలు చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'మాది రైతు ప్రభుత్వం' అని చెబుతున్నప్పటికీ, ఉత్తమ్ కుమార్ రెడ్డి రెండు రోజుల్లో డబ్బులు వేస్తామని హామీ ఇచ్చి 50 రోజులు గడిచినా చెల్లింపులు జరగలేదని విమర్శించారు. దీంతో యాసంగి



పంట పెట్టుబడి కోసం రైతులు మద్దతు ధర కంటే తక్కువ ధరకే తమ పంటను అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్రవ్యాప్తంగా మొక్కజొన్న రైతులకు బకాయిపడ్డ రూ. 450 కోట్లు విడుదల చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంక్షేమ పథకాల గురించి మాట్లాడుతూ, గతంలో కేసీఆర్ ప్రభుత్వం మహిళలకు చీరలు ఇచ్చిందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్కసారి మాత్రమే ఇచ్చి గొప్పలు చెప్పుకుంటున్నారని హరీష్ రావు విమర్శించారు. అంతేకాక, రేవంత్ రెడ్డి ఎన్నికలలో ఓటు అడగాలంటే, ముందుగా మహిళలకు బకాయిపడ్డ రూ. 60 వేల రూపాయలను చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు బోనస్ పడాలంటే కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. అలాగే, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, వచ్చే ఏడాది నుంచి పంట వేస్తేనే రైతుబంధు ఇస్తామని ఆయన అంటున్నారని, ఇప్పటికీ రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని హరీష్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రేవంత్ రెడ్డి చేసిన విమర్శలను హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. 'కాళేశ్వరం కూలిపోయింది... కేసీఆర్, హరీష్ రావులను బండకేసి కొట్టాలి' అని రేవంత్ రెడ్డి మాట్లాడారని గుర్తుచేస్తూ, ఆయనకు బహిరంగ సవాల్ విసిరారు. "రేవంత్ రెడ్డి సిద్దిపేటకు రా. రంగనాయక సాగర్‌లో బండ కట్టి నిన్ను ఎత్తేస్తా. నువ్వు మునుగుతావో తేలుతావో చూద్దాం. రంగనాయక సాగర్‌లో నీళ్లుండి నువ్వు మునిగితే కాళేశ్వరం ఉన్నట్టు. నువ్వు తేలితే కాళేశ్వరం కూలినట్టు," అని హరీష్ రావు సవాల్ చేశారు. రేవంత్ రెడ్డి మాటలన్నీ అబద్ధాలని, ఆయన చిల్లర మాటలు మానుకోవాలని హరీష్ రావు హెచ్చరించారు.

# కీలక మలుపు తిప్పిన పుతిన్ రాక

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రెండురోజుల భారత పర్యటన ముగిసింది. శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చిన విందుకు హాజరయ్యారు. విందు ముగిసిన తర్వాత అక్కడి నుంచి పుతిన్ నేరుగా విమానాశ్రయానికి చేరుకున్నారు. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ విమానాశ్రయానికి వెళ్లి వీడ్కోలు పలికారు. 'కలిసి సాగుదాం, కలిసి ఎదుగుదాం'.. అన్న నినాదంతో పుతిన్ తన భారత పర్యటనకు ముగింపు పలకడం విశేషం. గురువారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్న పుతిన్‌కు ప్రధాని మోడీ స్వయంగా ఎయిర్‌పోర్టుకు వెళ్లి స్వాగతం పలికిన విషయం తెలిసిందే. శుక్రవారం ఉదయం పుతిన్‌కు రాష్ట్రపతి ముర్ము అధికారికంగా స్వాగతం పలికారు. భారత్-రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా భారత్ - రష్యా మధ్య పలు ఒప్పందాలు ఖరారయ్యాయి. రక్షణ, ఇంధనంసహా అనేక రంగాల్లో ఇరు దేశాల సహకారాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక చర్చలు సాగాయి. ఈ పర్యటన సందర్భంగా పుతిన్‌కు ప్రధాని మోడీ వివిధ బహుమతులు అందించారు. ఇందులో రష్యన్ ఎడిషన్ భగవద్గీత, కాశ్మీరీ కుంకుమ పువ్వు, అసోం బ్లాక్ టీ, బెంగాల్ ముర్షీదాబాద్‌కు చెందిన వెండి టీ సెట్, మహారాష్ట్రలో చేతితో తయారు చేసిన వెండి గుర్రం, ఆగ్రా నుంచి తెచ్చిన మార్బుల్ చెస్ సెట్ వంటివి ఉన్నాయి. పుతిన్ పర్యటనలో భాగంగా భారత ప్రధాని నరేంద్రమోడీ మరో కీలక ప్రకటన చేశారు. రష్యన్లకు 30 రోజులపాటు ఉచిత ఇ టూరిస్టు, గ్రూప్ టూరిస్టు ఉచిత వీసాలను త్వరలో ప్రారంభిస్తామని మోడీ ప్రకటించారు. ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో పుతిన్‌తో కలిసి సంయుక్తంగా జరిగిన మీడియా సమావేశంలో ఈ విషయాన్ని మోడీ వెల్లడించారు. అందువల్ల రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలతోపాటు ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలూ బలపడతాయని ఆయన ఆకాంక్షించారు. భారత పర్యటనకు వచ్చిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో శుక్రవారం జరిపిన శిఖరాగ్ర సమావేశంలో ఇరు దేశాల మధ్య మొత్తం 11 కీలక ఒప్పందాలు కుదిరాయి. ఆరోగ్యం, ఆహార భద్రత, నౌకాయానం, ఎరువులు, విద్య, భారత్ నుంచి రష్యాకు నిపుణులైన కార్మికుల వలస తదితర రంగాల్లో పరస్పర సహకారం పెంపునకు ఇవి దోహదపడ నున్నాయి. మాస్కోతో వాణిజ్య లోటును పూడ్చుకోవడంలో దిల్లీకి సాయపడనున్నాయి. భౌగోళిక రాజకీయాలు ఎన్నెన్నో కుదుపులకు లోనైనప్పటికీ.. భారత్-రష్యా స్నేహం ధ్రువతారలా నిరంతరం వెలుగులీనుతూనే ఉందని పుతిన్‌తో భేటీలో మోదీ వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్ యుద్ధానికి శాంతియుత మార్గాల్లో ముగింపు పలకాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. భారత్-రష్యా బిజినెస్ ఫోరమ్‌లోనూ మోదీ, పుతిన్ పాల్గొన్నారు. గత 8 దశాబ్దాల్లో ప్రపంచం ఎన్నో ఎత్తుపల్లాలను చూసింది. మానవాళి అనేక సవాళ్లు, సంక్షోభాలను ఎదుర్కొంది. వాటన్నింటినీ తట్టుకుంటూ భారత్-రష్యా మైత్రి ధ్రువతారలా నిలిచి ఉంది. పరస్పర గౌరవం, బలమైన విశ్వాసం అనే పునాదులపై ఈ బంధం నిర్మితమైంది. ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై పుతిన్, నేను చర్చించారు. భారత్, రష్యా మధ్య మానవ వనరుల రాకపోకలను సులభతరం చేసేలా రెండు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967